RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:18 హైదరాబాద్, శుక్రవారం, 27 జూన్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం ప్రసంగించారు.



తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

"తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వంద సార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చా.

యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. సబ్జెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలి.

చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌లలో గంజాయి, డ్రగ్స్ కలిపి విక్రయిస్తున్నారు. గంజాయి అమ్మే వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి. విద్యాసంస్థల్లో డ్రగ్స్ కనిపిస్తే యాజమాన్యాలదే బాధ్యత. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది" అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు" అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ సర్కార్ మరో శుభవార్త.. ఆ శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీ

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. ఆరోగ్యశాఖలో ( మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ చేస్తున్నట్లు రేవంత్ ప్రభుత్వం ప్రకటించింది. ఒకేరోజు మూడు వేర్వేరు జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడానికి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది. ప్రభుత్వ ప్రకటనతో అసిస్టెంట్ ప్రొఫెసర్, డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్, స్పీచ్ ఫాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్లు వెలువడనున్నాయి.ప్రభుత్వ హాస్పిటల్స్‌లో గడిచిన 17 నెలల్లో 8 వేలకుపైగా పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 3212 నర్సింగ్ ఆఫీసర్లు, 732 ఫార్మసిస్ట్, 1284 ల్యాబ్ టెక్నీషియన్, 1950 మల్టీ పర్పస్ ఫీమెల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే ఆయా పోస్టుల ఫలితాలను విడుదల చేయడంతో మెరిట్ జాబితాలు సిద్ధమవుతున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో మెడికల్ కాలేజీల్లోని పోస్టుల భర్తీకి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది. ఈరోజు(గురువారం) సాయంత్రం లేదా రేపు(శుక్రవారం) ఉదయం మూడు నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి.

## 'హనీమూన్ మర్డర్ కేసులా మనం దొరక్కూడదు'.. సర్వేయర్ హత్య కేసులో కీలక విషయాలు

గద్వాల: వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్‌ను ఆయన భార్య ఐశ్వర్య హత్య చేయించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గద్వాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన కీలక విషయాలను ఆయన వెల్లడించారు. వివాహమైన నెలకే ప్రియుడు, బ్యాంక్ మేనేజర్ తిరుమల్‌రావుతో కలిసి ఐశ్వర్య కుట్ర చేసినట్లు తెలిపారు. సుపారీ గ్యాంగ్ సాయంతో భర్తను చంపించినట్లు వివరించారు.



"ఈనెల 17న తేజేశ్వర్ అదృశ్యమయ్యాడు. ఈనెల 21న గాలేరు- నగరి కాల్వలో ఆయన మృతదేహం లభ్యమైంది. గతేడాది డిసెంబర్‌లో ఐశ్వర్య-తేజేశ్వర్‌కు నిశ్చితార్థం జరిగింది. అప్పటి నుంచే తేజేశ్వర్‌ను హతమార్చేందుకు తిరుమల్‌రావు, ఐశ్వర్య కుట్ర చేశారు. ఈ హత్యకు తిరుమల్‌రావు సుపారీ ఇచ్చారు. బ్యాంకులో రుణం కోసం తన వద్దకు వచ్చిన నగేశ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. తేజేశ్వర్ కదలికలు తెలుసుకునేందుకు అతడి బైక్‌కు జీపీఎస్ అమర్చారు.

పొలం గురించి మాట్లాడదామని నిందితులు తేజేశ్వర్‌ను కారులో తీసుకెళ్లి వేటకొడవళ్లతో హతమార్చారు. మృతదేహాన్ని గాలేరు-నగరి కాలువలో పడేశారు. నిందితులు ఇటీవల మేఘాలయలో జరిగిన హనీమూన్ మర్డర్ కేసు గురించి చర్చించుకున్నారు. ఆ తరహాలో దొరక్కూడదని మాట్లాడుకున్నారు. ఐశ్వర్యను రెండో పెళ్లి చేసుకోవాలని తిరుమల్‌రావు ప్రణాళిక రచించాడు. హత్య తర్వాత తిరుమల్‌రావు, ఐశ్వర్య లద్దాఖ్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఐశ్వర్య తల్లితో తిరుమల్‌రావుకు వివాహేతర సంబంధం ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మంది నిందితులను అరెస్ట్ చేశాం" అని ఎస్పీ తెలిపారు.

## 'రాబందులు ఉంటాయి జాగ్రత్త'.. శశిథరూర్ 'పక్షి' పోస్ట్‌కు కాంగ్రెస్ చురక

కాంగ్రెస్‌పార్టీతో సీనియర్ ఎంపీ శశి థరూర్ బంధం రోజురోజుకీ మరింత బీటలు వారుతున్నట్లే కన్పిస్తోంది. కాంగ్రెస్ (నేతలకు, ఆయనకు మధ్య కౌంటర్లు, చురకలు నిరంతరం కొనసాగుతున్నాయి. పార్టీలో తనపై వస్తున్న విమర్శలను ఉద్దేశిస్తూ థరూర్ నిన్న 'పక్షిని స్వేచ్ఛగా ఎగరనివ్వాల'ని అర్థం వచ్చేలా పోస్ట్ పెట్టారు. దానికి నేడు మరో సీనియర్ ఎంపీ స్పందిస్తూ.. 'రాబందులు ఉంటాయి జాగ్రత్త' అని పరోక్షంగా హెచ్చరించారు. ఇంతకీ ఏం జరిగిందంటే..



ప్రధాని మోదీని ప్రశంసిస్తూ ఇటీవల శశిథరూర్ ఓ కాలమ్ రాశారు. దీనికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందిస్తూ.. కొందరికి మోదీనే ప్రాధాన్యం అంటూ విమర్శలు గుప్పించారు. దీనికి కౌంటర్‌గా థరూర్ బుధవారం సాయంత్రం ఓ పక్షి ఫొటో షేర్ చేశారు. "ఎగరడానికి ఎవరి అనుమతి అడగకు. రెక్కలు నీవి. ఆకాశం ఎవరి సొంతం కాదు" అనే సందేశాన్ని పంచుకున్నారు. ఖర్గే వ్యాఖ్యలు, పార్టీలో తనపై వస్తోన్న విమర్శలకు బదులుగానే ఈ పోస్ట్ చేశారని ప్రచారం మొదలైంది. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశమైంది.

ఈ క్రమంలోనే థరూర్ పోస్ట్‌ను పరోక్షంగా ఉద్దేశిస్తూ తాజాగా కాంగ్రెస్ సీనియర్ ఎంపీ మాణికం ఠాగూర్ తన 'ఎక్స్' ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. "ఎగరడానికి అనుమతి అడగొద్దు. పక్షులు రెక్కలు విరుచుకునేందుకు ఎవరి ఆమోదం అక్కర్లేదు. కానీ, ఈ రోజుల్లో స్వేచ్ఛగా ఎగిరే పక్షి కూడా ఆకాశాన్ని నిశితంగా గమనిస్తూ ఉండాల్సిందే. గద్దలు, రాబందులు ఎల్లప్పుడూ వేటాడుతూనే ఉంటాయి. స్వేచ్ఛ ఎప్పటికీ ఉచితంగా రాదు. " అని రాసుకొచ్చారు. థరూర్‌తో భాజపా నేతల సాన్నిహిత్యాన్ని ఉద్దేశించే ఆయన ఈ విధంగా చురకలు అంటించినట్లు తెలుస్తోంది.

## ఈసీ కీలక నిర్ణయం.. 345 రాజకీయ పార్టీలపై కొరడా

దిల్లీ: రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను (రిజిష్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీస్) గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6% ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.




## సైబర్ నేరాలపై సీబీఐ ఉక్కుపాదం.. 42 చోట్ల దాడులు

3 దిల్లీ: సైబర్ నేరాలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (కొరడా ఝుళిపించింది. దేశ వ్యాప్తంగా 42 ప్రదేశాల్లో గురువారం దాడులు నిర్వహించింది. ఆపరేషన్ చక్ర-V పేరుతో ఈ దాడులు చేపట్టింది. మొత్తం 5 రాష్ట్రాల్లోని 42 ప్రదేశాల్లో దాడులు జరిపి 9 మందిని అరెస్ట్ చేసింది. యూపీఐ ద్వారా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి ఈ ఆపరేషన్‌ను సీబీఐ చేపట్టింది. దాదాపు 700 బ్యాంకు శాఖల పరిధిలోని 8.5 లక్షల మ్యూల్ ఖాతాల ద్వారా ఈ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారన్న పక్కా నిఘా వర్గాల సమాచారంతో ఈ దాడులు చేపట్టినట్లు సీబీఐ తెలిపింది."నిర్దిష్ట సమాచారం ఆధారంగా పనిచేస్తూ ధ్రువీకరణ తర్వాత ఆపరేషన్ చక్ర-%ఎ%లో భాగంగా రాజస్థాన్, దిల్లీ, హరియాణా, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లోని 42 ప్రదేశాల్లో సమన్వయంతో సోదాలు ప్రారంభించాం. మ్యూల్ బ్యాంక్ ఖాతాలను ఉపయోగించి వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న సైబర్ ముఠా మోసాలను అడ్డుకోవడానికి ఈ ఆపరేషన్ చేపట్టాం" అని సీబీఐ ఓ అధికారిక ప్రకటనలో తెలిపింది. మోసపూరిత ప్రకటనలు, పెట్టుబడి మోసాలు, యూపీఐ ఆధారిత ఆర్థిక మోసాల ద్వారా బాధితుల ఖాతాల నుంచి వచ్చిన అక్రమ నిధులను బదిలీ చేయడానికి, ఉపసంహరించుకోవడానికి ఈ మ్యూల్ ఖాతాలను ఉపయోగిస్తున్నట్లు సీబీఐ గుర్తించింది. ఈ దాడుల్లో మొబైల్ ఫోన్లు, బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్ ఫారాలు, కేవైసీ రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో మధ్యవర్తులు, ఏజెంట్లు, అగ్రిగేటర్లు, ఖాతాదారులు, కొందరు బ్యాంక్ కరస్పాండెంట్లు ఉన్నారని సీబీఐ వెల్లడించింది. సైబర్ నేరాలతో కొందరు బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కూడా కుమ్మక్కైనట్లు సీబీఐ భావిస్తోంది.నేరాలు, కుంభకోణాలు, మోసాలు, ఇతర అక్రమ మార్గాల్లో సొత్తును దోచుకున్నవారు దర్యాప్తు సంస్థలకు తమ ఉనికి చిక్కకుండా అక్రమ లావాదేవీలు, మనీ లాండరింగ్ కార్యకలాపాలు చేయడానికి అనామకుల పేరిట బ్యాంకు ఖాతాలు తెరుస్తుంటారు.

## కేసీఆర్ దమ్మేంటో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలుస్తుంది..

హైదరాబాద్: కేసీఆర్ దమ్మేంటో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలుస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత( అన్నారు. కేసీఆర్ పోరాడి తెలంగాణ సాధించారు కాబట్టే ఈ రోజు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వడంతోపాటు పింఛన్ల పెంపు హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ బుధవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆబిడ్స్ జనరల్ పోస్టాఫీస్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం సోనియాగాంధీకి పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, ఏపీ సీఎం చంద్రబాబునాయుడును పిలిచి ప్రజాభవన్‌లో బిర్యానీ పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇచ్చిందే రేవంత్‌రెడ్డి అన్నారు.

2016లో పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు అనే ప్రస్తావనే లేదన్నారు. హామీల అమలు నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు మహేందర్, సంపత్‌గౌడ్, రూప్‌సింగ్, అర్చనా సేనాపతి, లలిత యాదవ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## ఇరాన్ కర్మ ఫలితం అనుభవిస్తోందా....

16 ఏళ్ల అత్యాచార బాధితురాలి శాపమే ఇరాన్ ని పట్టిపీడిస్తోందా? సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఎంతవరకూ కరెక్ట్? శాపాలు తగులుతాయా అసలు? భగవద్గీతలో శ్రీ కృష్ణుడు చెప్పిన కర్మ ఫలం అంటే ఇదేనా?16 ఏళ్ల అతేఫా సహాలేహ్ కి ఇరాన్ కోర్టు ఉరిశిక్ష విధించింది,అందరూ చూస్తుండగా బాలికను బహిరంగంగా ఉరితీశారు. ఆమె తప్పు చేయలేదు.. పైగా బాధితురాలు.అత్యంత పాశవికంగా అత్యాచారానికి గురైందిజఆమెకు న్యాయం చేయాల్సిందిపోయి ఉరితీశారుఈ ఘటనతో ఇరాన్ దేశం మొత్తం అట్టుడికింది..ఇంత దారుణమా అని ప్రపంచ దేశాలన్ని బాలికకు మద్దతుగా గొంతెత్తాయి...రెండు దశాబ్దాల క్రితం ఇరాన్ న్యాయస్థానం అమలు చేసిన ఉరిశిక్ష సంచలనం రేపిందిమళ్లీ ఇప్పుడు ఆ విషయాన్ని మరోసారి గుర్తుచేసుకుంటున్నారు నెటిజన్లు...నిండు సభలో ద్రౌపదిని అవమానించినందుకు ప్రతిగా కురుక్షేత్ర సంగ్రామం జరిగింది. మహిళను అవమానించిన వారుమాత్రమే కాదు చూస్తూ ఊరుకున్నవారు కూడా అంతమైపోయారుమాయావిగా వచ్చి సీతాదేవిని ఎత్తుకెళ్లిన రావణుడికి, లంకేయులకు ఎలాంటి గతి పట్టిందో రామాయణంలో ఉందిఇప్పుడు ఆ బాలికకు జరిగిన అన్యాయమే..ఇరాన్ ను శాపమై పట్టిపీడిస్తోందనే ప్రచారం జరుగుతోంది. ఆ బాలికకు చేసిన అన్యాయానికి ఇన్నేళ్ల తర్వాత తగిన మూల్యం చెల్లించుకుంటోంది. ఇజ్రాయెల్ దాడులతో వందలమంది ఇరానియన్ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారంటే ఆ 16 ఏళ్ల బాలిక శాపమేనా అని సోషల్ మీడియాలో డిస్కషన్ జరుగుతోంది. 2004లో జరిగిన ఈ సంఘటన తర్వాత నుంచి ఇరాన్ ప్రజలకు కష్టాలు మొదలయ్యాయంటున్నారు. ప్రస్తుత పరిస్థితి కూడా ఈ కోవకే చెందుతుందని ఆనాడు జరిగిన సంఘటనను మరోసారి గుర్తుచేసుకుంటున్నారు. ఇరాన్ లో నేకా నగరానికి చెందిన అతేఫా సహాలేహ్ కి పవిత్రతకు వ్యతిరేకంగా నేరం చేసిందంటూ మరణశిక్ష విధించారు. వాస్తవానికి ఇతర దేశాల్లో అత్యాచారానికి గురైతే బాధితురాలిగా పరిగణిస్తారు. కానీ ముస్లిం దేశం అయిన ఇరాన్ లో కన్యత్వాన్ని కోల్పోయినందుకు ఆమె దోషిగా నిలబడాల్సి వచ్చింది. కనీసం ఆమె ఆవేదన ఏంటో చెప్పుకునే అవకాశం కల్పించకుండానే నేరస్థురాలిగా తీర్మానించారు. అప్పటికీ ఆమె హిజాబ్ తొలగించి తన బాధను చెప్పుకునే ప్రయత్నం చేసింది కానీ దాన్ని కూడా తప్పుగా పరిగణించింది న్యాయస్థానం. ఉరిశిక్ష విధించడమే కాదు బహిరంగంగా అమలుపర్చారు.అతేఫా సహాలేహ్ చిన్నప్పుడే తల్లిదండ్రులను ఓ ప్రమాదంలో కోల్పోయింది. సోదరుడు నదిలో పడి చనిపోయాడు. అమ్మమ్మ తాతయ్య దగ్గర పెరిగింది అతేఫా. కుటుంబ సభ్యులంతా కూలికోసం ఇంటికి దూరంగా వెళ్లాల్సి వచ్చేది. ఇంట్లో ఒంటరిగా ఉండేది 15 ఏళ్ల అతేఫా. ఇది గమనించాడు పక్కింట్లో ఉన్న 51ఏళ్ల అలీ. ఒంటరిగా ఉన్న ఆమెను అత్యాచారం చేయడమే కాదు ఈ విషయం ఎవరితో అయినా చెబితే చంపేస్తానని బెదిరించి వందలసార్లు శారీరకంగా హింసించాడు. ఆ బాధను భరించలేకపోయిన అతేఫా పోలీసులను ఆశ్రయించింది. ఇదే ఆమెకు శాపమైంది. కన్యత్వాన్ని పోగొట్టుకున్న మహిళ..షరియా చట్టం ప్రకారం బాధితురాలు కాదు నేరస్తురాలు. ఈ నేరం కిందే ఆమెను జైల్లో పెట్టారు. అక్కడ కూడా లైంగిక వేధింపులకు గురైంది అతేఫా సహాలేహ్. ఈ విషయం న్యాయస్థానం వరకూ చేరింది కానీ ఆమెకు న్యాయం జరగలేదు సరికదా కన్యత్వాన్ని కోల్పోయిన నేరం కింద ఉరితీశారు. అతేఫా సహాలేహ్ ని ఉరితీసేనాటికి ఆమె వయసు 22 ఏళ్లని , వ్యభిచార నేరానికి పాల్పడిందని కోర్టు చెప్పింది. కానీ ఆమె వయసు 16 సంవత్సరాలు అని కొందరి వాదన. ఇరానియన్ చట్టాల ప్రకారం 18 సంవత్సరాల కన్నా తక్కువ వయసు ఉన్నవారిని ఉరితీయకూడదు. అతేఫా సహాలేహ్ విషాద గాథను ఓ వ్యక్తి ఎక్స్ లో పోస్ట్ చేశాడు. అతేఫాను ఉరితీసినప్పటి నుంచీ ఇరాన్ ప్రజలకు శాంతి లేదని పోస్ట్ లో పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇరాన్ లో పరిస్థితికి కూడా ఆ బాలిక శాపమే కారణం అనే చర్చ జరుగుతోంది. అతేఫా కథ విన్నవారంతా ఇదేం న్యాయం? ఇదెక్కడి చట్టం? ఇంత అన్యాయమా? ఆమె శాపం తగిలింది అనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదంటున్నారు. శాపాలు, పాపాలు తగలడంలో వాస్తవం ఎంత అంటే ప్రూవ్ చేసే సాక్ష్యాలు లేకపోవచ్చేమో..కానీ చేసిన కర్మకు తగిన ఫలితం అనుభవించక తప్పదని భగవద్గీతలో శ్రీ కృష్ణుడు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు. మరోవైపు శాంతి పరిస్థితులు ఏర్పడినందుకు ఇరాన్ మాత్రం అణ్వాయుధాల ప్రస్తావనే చేయొద్దని అమెరికా హెచ్చరించింది. ఇదే విషయాన్ని ట్రంప్ ప్రకటించారు. అయితే ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయలేదనే డోనాల్డ్ ట్రంప్ వాదనను ఇరాన్ అణుశక్తి సంస్థ తోసిపుచ్చింది. ఇరాన్ అణు కార్యక్రమం ఎటువంటి అడ్డంకులు లేకుండా తిరిగి ప్రారంభమవుతుందని, యురేనియం సుసంపన్నతను తిరిగి ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఈ యుద్ధ వాతావరణంతో ఇరు దేశాలు భారీగానే నష్టపోయాయి. 24 మంది ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోగా వెయ్యిమందికిపైగా గాయాలు పాలయ్యారు. ఆస్తినష్టం సరేసరి. 974 మంది ఇరానియన్లు మృతి చెందగా.. మూడు వేలకుపైగా ప్రజలు గాయపడ్డార. భారీగా ఆస్తులు ధ్వంసం అయ్యాయి. వీటికి తోడు వేల మంది విదేశీయులు అక్కడి నుంచి తరలిపోయారు. జ్రాయెల్- ఇరాన్ మధ్య పరిస్థితులు చక్కబడటంతో చాలా దేశాలు తమ గగన తలాలను తెరుస్తున్నాయి. గల్ఫ్ దేశాలన్నీ మంగళవారం ఉదయానికి సాధారణ విమాన సేవలు పునరుద్ధరించాయి. ఇరాన్‌తో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత, ఇజ్రాయెల్ రక్షణ దళం కీలక నిర్ణయం తీసుకుంది.

# రాజకీయంగా సైడ్ చేసినట్టేనా

రాజమండ్రి, జూన్ 26,

సీనియర్ తెలుగు దేశం పార్టీ నేత అయిన గోరంట్ల బుచ్చయ్య చౌదరికి ఇదే ఎమ్మెల్యేగా ఆఖరి అవకాశమని పార్టీ వర్గాల్లోనే చర్చ జరుగుతుంది. ఆయన వయసు ఇప్పటికే దాటి పోవడంతో పాటు తెలుగుదేశం పార్టీలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించడంతో వచ్చే ఎన్నికల్లో గోరంట్ల బుచ్చయ్య చౌదరికి టిక్కెట్ దక్కడం కూడా కష్టమేనంటున్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఏదైనాపెద్దల సభకు పంపవచ్చన్న సంకేతాలు వెలువడుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకు మాత్రమే కాకుండా 2029 ఎన్నికల్లో ప్రధానంగా యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఇప్పటికే పార్టీ నాయకత్వం నిర్ణయించింది. ఇప్పటికే యనమల రామకృష్ణుడి వంటి దిగ్గజ నేతలనే పక్కన పెట్టింది. దీంతో గోరంట్ల బుచ్చయ్య చౌదరిని రాజకీయంగా సైడ్ చేస్తారేమోనన్న టాక్ బలంగా వినిపిస్తుంది. రాజకీయాల్లో సీనియర్ నేతగా ఆయన అందరికీ సుపరిచితుడే. ప్రకాశం జిల్లా నుంచి తూర్పు గోదావరి జిల్లాకు వచ్చి స్థిరపడిన కుటుంబమయినప్పటికీ రాజకీయంగా బుచ్చయ్య చౌదరి నిలదొక్కుకున్నారు. కమ్మ సామాజికవర్గం నేతగా ఉన్నప్పటికీ కాపులు, బీసీలు బలంగా ఉన్న చోట ఆయన అన్నిసార్లు విజయం సాధించారంటే ఆయన పట్టుదలకు, రాజకీయ చాణక్యానికి నిదర్శనమని చెప్పాలి. ఆయన పోటీ చేసినప్పుడు గెలుపులు అత్యధికంగా ఉంటాయి. ఓటమి అనేది చాలా తక్కువ సార్లు ఉంది. రాజమండ్రి పట్టణ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు గెలిచిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి రాజమండ్రి రూరల్ కు వెళ్లి పోటీ చేసినా రెండు సార్లు విజయం సాధించారు. దాదాపు ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బుచ్చయ్య చౌదరి ఎన్టీఆర్ మంత్రి వర్గంలో పౌర సరఫరాల శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. నాడు టీడీపీ ఆగస్టు సంక్షోభంలో ఎన్టీఆర్ వెంట నిలిచిన బుచ్చన్న తర్వాత పరిణామాల మేరకు చంద్రబాబు పక్షాన చేరారుఅయితే తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా గోరంట్ల బుచ్చయ్య చౌదరికి మంత్రి యోగం దక్కలేదు. ఆయనకు సామాజికవర్గమే కారణమయింది. ప్రాంతమే శాపంగా మారింది. తూర్పు గోదావరి జిల్లా నుంచి ఎన్నికైన ఎమ్మెల్యల్లో కాపులు, బీసీలకు మాత్రమే కేబినెట్ లో అవకాశం కల్పిస్తుండటంతో గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేరు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన నాలుగు సార్లు ఎప్పుడూ ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. అయినా బుచ్చయ్య చౌదరి ఆశతో ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీ ప్రతి సారీ బుచ్చన్నకు నిరాశే ఎదురవుతుంది. మొన్నటి ఎన్నికల్లోనూ రాజమండ్రి అర్బన్ నియోజకవర్గం ఆదిరెడ్డి కుటుంబానికి ముందుగానే ఫిక్స్ కావడంతో రూరల్ పై చివర వరకూ టెన్షన్ నడిచింది. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా కందుల దుర్గేష్ పోటీ చేస్తారన్న ప్రచారం జరిగింది. అయితే పవన్ కల్యాణ్ కు, దుర్గేష్ కు సర్ది చెప్పి ఆయనను నిడదవోలుకు షిఫ్ట్ చేయడంతో గోరంట్లకు చివరకు టిక్కెట్ దక్కింది. ఎమ్మెల్యేగా గెలిచినా కానీ ఆయన అనుకున్నది జరగలేదు. పార్టీని నమ్మకమైన నేతగా పేరున్న గోరంట్ల బుచ్చయ్యచౌదరిని ఈసారి కూడా పక్కన పెట్టారు. అంటే ఆయన తనకు ఇదే చివరి ఎన్నిక అని పదే పదే ఎన్నికల ప్రచారంలో చెబుతూ వస్తున్నారు. అంటే గోరంట్ల బుచ్చయ్యచౌదరి కల నెరవేరదా? అన్న అనుమానం ఆయన అనుచరుల్లో బయలుదేరింది. గోరంట్ల కూడా గత ఎన్నికల ప్రచారంలో ఇదే తన చివరి ఎన్నిక అని ఇక పోటీ చేయబోనని చెప్పడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. ఆయనకు ఈ దఫా విస్తరణలోనైనా కేబినెట్ లో అవకాశం కల్పించాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వకపోవడం మాట అటుంచి ఆయన పోటీ చేయడానికి ఇష్టపడటంలేదని చెబుతున్నారు.

# ఇంటింటికి తొలి అడుగు

విజయవాడ, జూన్ 26,

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పుడూ అంతే. ఒకరు ప్రారంభించిన కార్యక్రమాన్ని మరొకరు మొదలు పెడతారు. ఆ కార్యక్రమం సక్సెస్ అయిందా? లేదా అన్నది చూడరు. 2019 ఎన్నికల్ల వైసీపీ గెలిచిన తర్వాత అనేకసంక్షేమ పథకాలను అమలు చేసింది. దాదాపు రెండున్నర లక్షల కోట్ల రూపాయల డబ్బులను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసింది. దీంతో వైసీపీ ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎమ్మెల్యేలను గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేసింది. గడప గడపకు ప్రభుత్వం అని పేరుపెట్టింది. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే డిజైన్ తో టీడీపీ కార్యక్రమాన్ని సిద్ధం చేసింది. ఇంటింటికి తొలి అడుగు విజయయాత్రగా నామకరణం చేసింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఎమ్మెల్యేలకు చంద్రబాబు ఆదేశించారు. అంటే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సి ఉంటుంది. సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే చాలా వరకూ అమలు చేశామని, పింఛను నాలుగు వేల రూపాయలు ఇవ్వడంతో పాటు దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇవ్వడం, తల్లికి వందనం పథకం కింద పదమూడు వేల రూపాయలను ఒక్కొక్కరికి ఇవ్వడంతో పాటు ఆగస్టు పదిహేనో తేదీ నుంచి మహిళల ఉచిత బస్సు అమలు చేస్తామని చెప్పడం వంటివి చేయాలని చంద్రబాబు ఎమ్మెల్యేలకు, ప్రజప్రతినిధులకు చెప్పారు. జులై ఒకటో తేదీ నుంచి అన్ని నియోజకవర్గాల నుంచి క్షేత్రస్థాయిలో నివేదికలను చంద్రబాబు తెప్పించుకుని ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తారట. ఉచిత ఇసుక, మద్యం వంటి విషయాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఆరోపణలు ఎదుర్కొనడంతో వారిని కూడా జనం వద్దకు పంపాలన్నది చంద్రబాబు ప్రయత్నం. గత ఏడాది నుంచి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వారికి వివరించి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా నియోజకవర్గం పరంగా ఏమి మంచి జరిగిందో జనాలకు వివరించి వారిలో ఏదైనా అసంతృప్తి ఉంటే దానిని తొలగించే ప్రయత్నం చేయాలని చంద్రబాబు ఆలోచన. అయితే జనం నుంచి ఎలాంటి స్పందన వస్తుందన్నది ఎమ్మెల్యేలకు అంతుచిక్కడం లేదు.. చంద్రబాబు చేయించిన సర్వేల్లో ప్రభుత్వంపై సానుకూలత ఉన్నప్పటికీ ఎమ్మెల్యేల్లో ఎక్కువగా అసంతృప్తి ఉందని తేలింది. అందులో కొత్తగా ఎన్నికైన దాదాపు ఎనభై మంది ఎమ్మెల్యేల్లో అధిక శాతం కూడా ఉండటంతో వారిని ప్రజలతో మమేకం చేయాలని చంద్రబాబు ఈ కార్యక్రమాన్నితలపెట్టినట్లు కనపడుతుంది. దీంతో పాటు క్యాడర్ ను కూడా కలుపుకుని ఈ కార్యక్రమంలో పాల్గొనగలిగితే ఎమ్మెల్యేలకు, క్యాడర్ కు మధ్య ఉన్న గ్యాప్ కూడా తొలగిపోతుందని భావిస్తున్నారు. ఎన్నికలకు ముందు హడావిడి కాకుండా నాలుగేళ్ల ముందు నుంచే చర్యలు తీసుకోవడంతో పాటు కార్యకర్తలను కూడా మోటివేట్ చేయడం ఈ కార్యక్రమం లక్ష్యంగా కనిపిస్తుంది. మరి ఈ కార్యక్రమం ఏ మేరకు సక్సెస్ అవుతుందన్నది చూడాల్సి ఉంది.

## మళ్లీ హుషారుగా థియేటర్లలోకి హుషారు! ? జూలై 5న రీ-రిలీజ్"

యువతను నవ్వించి, వివిధ భావోద్వేగాలతో మనసును హత్తుకున్న చిత్రం హుషారు మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమైంది. కాలేజీ రోజుల అనుభూతులను, స్నేహితుల మధ్య బంధాన్ని, యువత ఎదుర్కొనే సవాళ్ళను హాస్య, భావోద్వేగాలతో తీసిన ఈ చిత్రం జూలై 5న రీ-రిలీజ్ కానుంది.

లక్కీ మీడియా, యాఎఔ, ఊఐ ఫిలిమ్స్ సమర్పణలో, లక్కీ మీడియా బ్యానర్ పై బెక్కం వేణుగోపాల్ , రియాజ్ నిర్మించిన ఈ సినిమాకు శ్రీ హర్ష కొంగంటి దర్శకత్వం వహించారు. మొదటి విడుదల సమయంలోనే ఈ చిత్రం యూత్‌లో భారీ క్రేజ్ తెచ్చుకుంది. ఇప్పుడు మళ్లీ అదే క్రేజ్‌తో థియేటర్లకు తిరిగి వస్తోంది.

ఈ చిత్రంలో తేజస్ కంచెర్ల, తేజ్ కురపాటి, అభినవ్ మేడిశెట్టి, దినేష్ తేజ్ వంటి యువ నటులు పాత్రలు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసాయి. సంగీత దర్శకుడు రథన్ అందించిన పాటలు అప్పట్లో యువత ఫేవరెట్‌గా మారాయి.

యువత జీవితాన్ని ప్రతిబింబించిన ఈ చిత్రం మళ్లీ ఒక మంచి అనుభూతిని అందించనుంది.

## రోడ్డు ప్రమాదంలో ఎస్సై మృతి కానిస్టేబుల్ కుడా ..

కోదాడ

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు ఎస్సై ఎం. అశోక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గంజాయి కేసుకు సంబంధించి నిందితుల కోసం కానిస్టేబుల్స్ తో కలిసి కారులో హైదరాబాద్ వెళ్తుండగా నల్గొండ జిల్లా కోదాడ వద్ద గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.ఎస్ఐ అశోక్ తో పాటు కానిస్టేబుల్ జీవన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.ఈ ప్రమాదంలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. గాయపడినవారిలో హెడ్ కానిస్టేబుల్ దొంగ స్వామి, వాహన డ్రైవర్ రమేష్ ప్రస్తుతం కోదాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో వారు విధి నిర్వహణలో ప్రయాణిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# 5 వేల ఎకరాల్లో..ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టు.

విజయవాడ, జూన్ 26,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అమరావితి అంతర్జాతీయ స్థా?యి నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం.. అమరావతిలో మౌలిక వసతుల ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తోంది. అమరావతిని ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేసేందుకు అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అలాగే స్పోర్ట్స్ సిటీ, అమరావతిలోక్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టనుంది. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. అమరావతి కోసం అదనంగా భూమిని సమీకరించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి అదనపు భూసమీకరణకు ఏపీ కేబినెట్ కూడా

గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.లో ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక విషయాలు వెల్లడించారు. అమరావతిలో అదనపు భూ సమీకరణకు జులై నెలాఖరులో సీఆర్డీఏ నోటిఫికేషన్ ఇస్తుందని మంత్రి నారాయణ వెల్లడించారు. అలాగే అదనపు భూ సమీకరణకు 2015 నాటి నిబంధనలే అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనికి ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. అమరావతిలో 5000 ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించనున్నారు. అలాగే 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం 10 వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ వెల్లడించారు.మరోవైపు అమరావతి భవిష్యత్తు అవసరాల కోసం అదనంగా 45 వేల ఎకరాలు సమీకరించనున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాల్సి ఉంటుందన్న ఆయన.. ఈ నేపథ్యంలో ఎక్కువ భూమి అవసరమవుతోందన్నారు. మరోవైపు అమరావతిలో అనేక సంస్థలకు ప్రభుత్వం భూములు కేటాయిస్తోంది.రాజధాని అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దే క్రమంలో పలు కంపెనీలకు, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు అమరావతిలో భూములు కేటాయిస్తోంది. ఇప్పటి వరకూ సుమారుగా 74 సంస్థలకు అమరావతిలో భూములు కేటాయించారు. మూడేళ్లలోగా అమరావతి నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

## ఖమ్మం లో యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ

ఖమ్మంయువతను కాపాడుకోవాలి అనుకుంటే డ్రగ్స్ ను తరిమి కొట్టాల్సిందే అని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వరల్డ్ యాంటీ డ్రగ్స్ డే పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని మమత రోడ్డులో గల టాటా సర్వీస్ సెంటర్ నుండి లకారం ట్యాంక్ బండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.. ర్యాలీలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి సునీల్ దట్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అరికట్టాలి అంటే యువత ,విద్యార్థులు ప్రతీ ఒకరు బాధ్యత తీసుకోవాలి అని. ఈ డ్రగ్స్ వల్ల శరీరం మొత్తం నిర్వీర్యం అయ్యి సమాజంలో దుష్పరిణామాలకు అవకాశం ఉంది అని .అందువల్ల ఇది మన అందరి బాధ్యత అని. మీ చుట్టుపక్కల ,స్నేహితులకి ఇటువంటి డ్రగ్స్ సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలి అని కోరారు ఈ ర్యాలీలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శ్రీజా, ంఅఖ రమణమూర్తి ఇతర అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు..అనంతరం ర్యాలీలో పాల్గొన్న పోలీస్ డిపార్ట్మెంట్, విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై ప్రతిజ్ఞ చేపించారు.

# కనిపించని కోనసీమ లీడర్లు...

కాకినాడ, జూన్ 26,

అమలాపురం ఎమ్మెల్యేగా గెలిచి వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన విశ్వరూప్..అప్పుడు కీలకంగా వ్యవహరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మాత్రం ఆయన పార్టీ యాక్టివిటీకి దూరంగా ఉంటున్నారట. ప్రజా సమస్యల మాట అటు ఉంచితే క్యాడర్ కష్టసుఖాలను కూడా పట్టించుకోవడం లేదట. ఇదే జిల్లా నుంచి అప్పట్లో వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా చేసిన అప్పటి ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రస్తుతం సైలెంట్‌గా ఉంటూ ఎక్కడా కనిపించడం లేదు. పార్టీ కార్యక్రమాలను కూడా గాలికి వదిలేయడంతో ముమ్మిడివరం నియోజకవర్గంలో వైసీపీ యాక్టివిటీ లేకుండా పోయిందటఇక వైసీపీ రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్న రామచంద్రపురానికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్.. గత ఎన్నికల్లో తన తనయుడు పిల్లి సూర్య ప్రకాశ్‌కు టికెట్ ఇప్పించుకుని గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. కానీ కూటమి గాలికి ఓటమి తప్పలేదు. ఎంపీ బోస్ మాత్రం రామచంద్రపురం నియోజవర్గంలో పార్టీ కార్యక్రమంలో నేనున్నానని చెప్పుకునే విధంగా తన కొడుకుతో పాటు కనిపిస్తున్నారు. కేవలం నియోజకవర్గానికి మాత్రమే పరిమితమయ్యారు. ఇక ఇదే జిల్లా నుంచి ఎమ్మెల్సీగా అవకాశం దక్కించుకున్న మరొక నేత తోట త్రిమూర్తులు. మండపేట నియోజవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన ఆయన ఏడాదిగా తన నియోజకవర్గం వరకు అరకొరగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారట. అయితే తోట త్రిమూర్తులు పెద్దగా యాక్టీవ్‌గా కనిపించడం లేదని క్యాడర్ అసంతృప్తిగా ఉన్నారట.గత ప్రభుత్వంలో ప్రభుత్వ విప్‌గా చేసి ఇప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి. ఇటీవల కాలంలో జిల్లా అధ్యక్షుడిగా పదవి ఇచ్చినప్పటికీ అది హోదాగానే ఫీల్ అవుతున్నారట ఆయన. పార్టీ కార్యక్రమాలు కానీ..ప్రజా సమస్యలపై పోరులో దూకుడు చూపించడం లేదంటున్నారు క్యాడర్.ఇక పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గం వైసీపీ పరిస్థితి చెప్పనవసరమే లేదు. అసలు ఆ లీడర్లు ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు. నేతలు ఎవరికి వారు బిజీ అయిపోవడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైసీపీ క్యాడర్ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందట. కార్యకర్తలకు భరోసా ఇచ్చే నేత లేకపోవడంతో కార్యకర్తలు అయోమయంలో ఉన్నారట. ఇప్పటికైనా అంబేద్కర్ కోనసీమ జిల్లాపై పార్టీ అధినేత జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టాలని కోరుతున్నారట క్యాడర్. జిల్లాలో రాబోయే రోజుల్లో వైసీపీ యాక్టివిటీ స్పీడప్ అవుతుందో లేదో చూడాలి.

## కొత్తవలస కేజీబీవీ పాఠశాలలో అగ్ని ప్రమాదం

విజయనగరంవిజయనగరం జిల్లా కొత్తవలస మండలం తుమ్మికాపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఇంటర్ సెకండియర్ స్టోర్ రూమ్ లో ఈ ప్రమాదం సంభవించింది. ఎస్వో విజయకుమారి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో కొత్తవలస, ఎస్.కోట ఫైర్ సిబ్బంది మంటలపే ఆర్పి వేశారు. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదని కొత్తవలస స్టేషన్ ఫైర్ ఆఫీసర్ యస్వకుమార్ తెలిపారు. ప్రమాదంలో సుమారు 250 పరుపులు కాలిపోయినట్లు చెప్పారు.

## తెలంగాణలో డ్రగ్స్ ఉండరాదు నల్గొండలో 34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నాం: మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ

మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి ఎన్జీ కళాశాల వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. తరువాత క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు.తెలంగాణ కోసం 11 రోజులు ఇక్కడే నిరాహార దీక్ష చేశాను. కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం మరింత పెరిగింది. స్టూడెంట్స్ బానిసలుగా మారుతున్నారు. తెలంగాణలో డ్రగ్స్ ఉండరాదు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నాం.నల్గొండలో 34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నాం. త్వరలోనే సిఎం తో ప్రారంభిస్తాం. డ్రగ్స్ వాడే వారిని కొట్టండి..పోలీసులకు సమాచారం ఇవ్వండని అన్నారు.

విద్యార్థులకు ఇది లైఫ్ టర్నింగ్ టైం. 20 ఏండ్ల వరకు చదువు,స్పోర్ట్స్,యోగ పై దృష్టిపెట్టండి. హైద్రాబాద్ లో డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకొంటున్నాం.ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నాం. విద్యార్థులు,యువత సెల్ ఫోన్ కు వీలైనంత దూరంగా ఉండండి. అవసరమైతేనే వాడాలి. చదువుపైనే దృష్టి పెట్టండి. చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు పొందండి. ప్రకాశం బజార్ లో ప్రతీక్ ఫౌండేషన్ తో పాఠశాల నిర్మిస్తున్నాం. డిజిటల్ తరగతుల తో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. మీ భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉండండి. విద్యార్థులకు ఏం కావాలన్న ప్రతీక ఫౌండేషన్ ద్వారా ,మంత్రిగా సహకారం అందిస్తా. డ్రగ్స్ వ్యతిరేకంగా చురుకుగా ఉండండని అన్నారు.

జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అడిషనల్ కలెక్టర్ జె .శ్రీనివాస్, అందరూ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆదనపు ఎస్పీ రమేష్, డి డబ్ల్యుఓ కృష్ణవేణి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి.డీఈవో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

## రోబ్లెక్స్ గేమింగ్ పై చర్యలు తీసుకోవాలి జనసేన నేత కిరణ్ రాయల్

తిరుమల

తిరుమల యాత్రపై రోబ్లెక్స్ కంపెనీ గేమింగ్ యాప్ సృష్టించి భక్తులను మోసగిస్తుందని జనసేన నేత కిరణ్ రాయల్ ఆరోపించారు. భక్తుల సెంటిమెంట్ ను ఉపయోగించుకొని, సోషియల్ మీడియాలో నయా మోసాలు చేస్తోందని అన్నారు. సదరు కంపెనీపై అయన టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు కు పిర్యాదు చేసారు.తిరుమల మీద గేమ్ డిజిన్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ను కోరారు. దీనిపై స్పందించిని ఛైర్మన్ వెంటనే చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులను అదేశించారు.తిరుపతి నుండి తిరుమల ప్రయాణం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి శ్రీవారి ఆలయం, దైవదర్శనం చేసుకొనే దృశ్యాలతో రోబ్లెక్స్ కంపెనీ యాప్ రూపొందించింది.ఛైర్మన్ మాట్లాడుతూ దైవ భక్తిని .అదను గాచేసుకొని డాలర్స్ రూపంలో అన్ లైన్ లో వసూలు చేసినట్లు మాకు ఫిర్యాదు అందింది. స్వలాభం కోసం తిరుమల దృశ్యాలతో అక్రమాలను పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## నిరుద్యోగ భృతి సాధనకై ఉద్యమిద్దాం: ఏఐవైఎఫ్

### నిరుద్యోగాంధ్రప్రదేశ్ గా మారకముందే పాలకులారా మేల్కొండి. ఏఐవైఎఫ్ డిమాండ్

దేవనకొండ జూన్ 26 కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్య వైఖరి కనబరుస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. రవికుమార్, ఎమ్. రామాంజనేయులు లు ఆరోపించారు. గురువారం దేవనకొండలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేసి అనంతరం నిరుద్యోగులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి. రమేష్ మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నెలకి రూ. 3వేలు చొప్పన నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు నిరుద్యోగ యువతకి ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారం చేజిక్కించు కున్నారని తెలిపారు. తీరా అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నిరుద్యోగ భృతి ఊసే ఎత్తని పరిస్థితి వుందన్నారు. నిరుద్యోగ భృతి వస్తే పోటీ పరీక్షలకు శిక్షణ పొందు దామని నిరుద్యోగ భృతి ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న నిరుద్యోగులను నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరి నెలలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ద్వారా నిర్వహించిన 'స్కిల్ సెన్సెక్స్ సర్వే' ప్రకారం 26 జిల్లాల్లో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలను సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నర పైనే ఉందన్నారు. రాష్ట్రంలో 18 నుండి 50సం॥ల మధ్య వయస్సు వారిలో ఏ ఉపాధి లేనివారు ఒక కోటి 56 లక్షల మందిఉన్నారని ప్రభుత్వగణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు.వీరిలో 52.69 లక్షల మంది ఏదో ఒక పని చేస్తున్నట్లు తెలపగా 52.74 లక్షల మంది ఏ పనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలపడం గమనార్హం.నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగించేలా శిక్షణ ఇచ్చి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రకటనలే తప్ప సంవత్సర కాలంలో నిరుద్యోగ యువతకు ఒరిగిందేమి లేదు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో సుమారు 3.20 లక్షల ఖాళీలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్న ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదలచేసే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు.

# పవన్ 2.0 ఎలా ఉంటుంది



నెల్లూరు, జూన్ 26,

ఆంధ్రప్రదేశ్‌లో పొలిటికల్ హీట్ మళ్లీ పొగలు సెగలుగక్కుతోందా అంటే?.. పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయని అంటున్నారు పొలిటికల్ పండిట్స్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనకు తొలి అడుగు సభ జరిగింది. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగం చుట్టూ ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. తేడా చేస్తే? తొక్కి నార తీస్తామన్న డిప్యూటీ సీఎం మాటల్ని గుర్తు చేస్తూ?. పవన్ మళ్ళీ అఫెన్సివ్ మోడ్‌లోకి వచ్చారా అంటూ చర్చించుకుంటున్నాయి రాజకీయవర్గాలు. వైసీపీ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారాయన. పోలీసులపై ఒత్తిడి తెస్తోందని, ఇలాంటి పరిస్థితిని సహించే ప్రసక్తే లేదని క్లారిటీగా చెప్పేశారు పవన్. గొంతులు కోస్తాం? అన్న బెదిరింపులు పిచ్చి ధోరణి అంటూ తీవ్రంగా స్పందించారాయన. అలాంటి అసాంఘిక వ్యాఖ్యలకు భయపడేది లేదని, శాంతిభద్రతల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిందేనని అధికారులను ఆదేశించారు. ఇప్పుడీ వ్యాఖ్యల్ని ప్రస్తావిస్తున్న విశ్లేషకులు..ఏడాది తర్వాత పవన్ తీరు మారిందని చెప్పుకొస్తున్నారు. గడిచిన ఏడాది కాలంగా?. పాలన మీద, షూటింగ్స్‌పై దృష్టి పెట్టిన డిప్యూటీ సీఎం? ఇకనుంచి రాజకీయంగా విపక్షం మీద విరుచుకుపడేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని అంటున్నారు. సుపరిపాలనలో ఈ దిశగా సంకేతాలిచ్చినట్టు అంచనా వేస్తున్నారు పరిశీలకులు. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళడమేకాకుండా? వైసీపీ ఆరోపణలకు దీటైన కౌంటర్స్ ఇచ్చే దిశగా పవన్ వ్యూహం సిద్ధం చేసుకున్నట్టు కనిపిస్తోందని అంటున్నారు. సభలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగాన్ని గమనిస్తే? ఈ విషయం క్లియర్‌గా అర్థమవుతోందని అంటున్నారు.పవన్ వ్యాఖ్యల ప్రకారం? గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు, అవినీతి వ్యవహారాలను విస్తృతంగా ప్రస్తావించి ఇప్పుడు ప్రజలకు వివరించాల్సిన సమయం వచ్చింది. ఇక సైలెంట్‌గా ఉంటే లాభం లేదని, వైసీపీ తిమ్మిని బమ్మిని చేసే ప్రయత్నంలో ఉందని భావిస్తున్నారట పవన్. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడం, నిజాలను ప్రజల ముందుంచడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పవన్ అభిప్రాయపడుతున్నట్టు చెప్పుకుంటున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఓవైపు పరిపాలన విషయంలో వేగంగా ఆడుగులు వేస్తుంటే?.దానికి తోడుగా పవన్ కూడా రాజకీయంగా వ్యూహాత్మక దూకుడు పెంచాలని నిర్ణయించుకున్నట్లు అంచనా వేస్తున్నారు పొలిటికల్ పండిట్స్. ప్రజా వేదికలపై ప్రభుత్వ ప్రతినిధిగా మాట్లాడుతూ? ఆల్‌రౌండర్ పాత్ర పోషించేందుకు పవన్‌కళ్యాణ్ సిద్ధమైనట్టు చెప్పుకుంటున్నారు. ప్రజలకు మంచి చేయాలంటే? నిజాలను చెప్పాలి, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు బహిర్గతం చేయాలన్నది డిప్యూటీ సీఎం ప్లాన్ అట. వాస్తవాల మీద నిర్మితమైన పాలన జరిగితేనే ప్రజలకు నమ్మకం పెరుగుతుందని సభలో అన్నారు పవన్ కళ్యాణ్. ఈ మాటలు కేవలం ఆయన వైఖరిని తెలియజేయడమే కాకుండా, ప్రతిపక్షాలపై స్పందించే కొత్త దిశను సూచిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అటు వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన రకరకాల అవకతవకలపై దర్యాప్తు వేగం పెరుగుతోంది. వాటి సారాంశాన్ని రాజకీయ పరంగా ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యతను పవన్ స్వయంగా తీసుకుంటున్నట్లు కనిపిస్తోందని అంటున్నారు. ఇందులో భాగంగా? రాబోయే రోజుల్లో ప్రెస్‌మీట్లు, పబ్లిక్ మీటింగ్స్ పెట్టే అవకాశం ఉందని అంటున్నారు. ఈ దిశగా జనసేన కార్యకర్తలకు కూడా సందేశాలు వెళ్ళబోతున్నాయట. మొత్తంగా సుపరిపాలన సభలో? పవన్ తన కొత్త రోల్ గురించి క్లియర్‌గా చెప్పినట్టే కనిపిస్తోందని అంటున్నారు పొలిటికల్ పరిశీలకులు.

# ఇద్దరి కంటే తక్కువ పిల్లలు ఉంటే అనర్హత

## ఏపీలో జనాలు పెంచే కసరత్తు

తిరుపతి, జూన్ 26,

రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై పదేపదే హెచ్చరికలు జారీ చేస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో జనాభా ఆశించిన స్థాయిలో పెరగడం లేదని.. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ప్రమాదం తప్పదని ఆయన హెచ్చరిస్తున్నారు. తాజాగా తొలి వెలుగు సభలో సైతం దీనిపై గట్టిగానే హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్, బీహార్ మాదిరిగా ఏపీలో సైతం జనాభా పెరగాల్సిందేనని తేల్చి చెప్పారు. దీనికోసం గట్టిగానే కృషి చేస్తామని అన్నారు. అందులో భాగంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలు ఉంటేనే పోటీకి అర్హత విషయాన్ని ప్రస్తావించారు. జనాభా పెరుగుదలపై చంద్రబాబు మాట్లాడడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల పలు వేదికలపై చంద్రబాబు ఇదే అంశాన్ని ప్రస్తావించారు. దీంతో చంద్రబాబు దూరదృష్టితో ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని అర్థమవుతోంది.గతంలో ఇద్దరు హద్దు.. ఒకరు ముద్దు అన్న నినాదంతో జనాభా నియంత్రణ సాగింది. ఇద్దరికంటే ఎక్కువగా పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లోపోటీకి అనర్హులని తేల్చారు కూడా. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. జనాభా ఎక్కువగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా జనాభా నియంత్రణ కావడంతో పిల్లలు యువత సంఖ్య తగ్గుముఖం పట్టింది. నడివయస్కులతో పాటు వృద్ధుల సంఖ్య పెరిగింది. దీంతో ఉద్యోగ ఉపాధి మార్గాలు తగ్గుముఖం పట్టాయి. వాటి ప్రభావం అభివృద్ధి పై పడింది. అందుకే ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు పిల్లలను కనాలని పిలుపునివ్వడం కూడా ఆశ్చర్యం వేసింది. అయితే జనాభా పెరుగుదలతో అభివృద్ధి ముడిపడి ఉన్నందున సీఎం హోదాలో ఆయన ఈ వ్యాఖ్యలు తరచూ చేస్తున్నారు.ఉత్తరాది రాష్ట్రాలైన బీహార ఉత్తరప్రదేశ్లో జనాభా సంఖ్య అధిక సంఖ్యలో ఉంది. అక్కడ ఉద్యోగంతో పాటు ఉపాధి మార్గాలు కూడా పెరిగాయి. ప్రజల తలసరి ఆదాయం పెరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రాజ్యాంగబద్ధ నిధులు కూడా అధికంగా ఆ రాష్ట్రాలకు వస్తున్నాయి. ఒక కుటుంబ ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని తలసరి ఆదాయాన్ని లెక్కిస్తారు. అయితే ఈ విషయంలో ఆ రెండు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. అందుకే చంద్రబాబు పదేపదే ఆ రెండు రాష్ట్రాల ప్రస్తావన తీసుకొస్తున్నారు. వీలైనంతమందిని ఎక్కువగా కనాలని సూచిస్తుండడం విశేషం.మరోవైపు జనాభా పెరుగుదల కోసం ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా పరిగణించేవారు. అయితే ఇప్పుడు జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకుగాను ఏపీ ప్రభుత్వం ఆ నిబంధనను తొలగించింది. దీనికి సంబంధించిన చట్ట సవరణ బిల్లును కూడా ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఈ నిబంధనను తీసుకొచ్చారు. అయితే సంతానోత్పత్తి రేటు తగ్గడం, వృద్ధుల సంఖ్య పెరగడం వంటి కారణాలవల్ల ఏపీ ప్రభుత్వం ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. 2001లో ఏపీలో సంతాన ఉత్పత్తి సామర్థ్యం రేటు 2.6% గా ఉంది. ప్రస్తుతం అది 1.5 శాతానికి తగ్గిపోయింది. అందుకే చంద్రబాబు పదేపదే ఈ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఏపీలో జనాభా పెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు, ప్రోత్సాహకాలు పెడుతున్నారు.

## పోలవరం ఎత్తు తగ్గించి రాష్టానికి అన్యాయం చేసిన బీజేపీ గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాం: షర్మిలా రెడ్డి

నరసరావు పేటపల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గురువారం నాడు నరసరావుపేటలో జరిగింది. ముఖ్య అతిథిగా పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి పాల్గొన్నారు.

షర్మిలా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది. విస్తృత స్థాయి సమావేశాల్లో అన్ని సూచనలు పరిగణలోకి తీసుకుంటున్నాం. రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడటం రాజకీయంగా చాలా అవసరం. కాంగ్రెస్ అధికారంలో వస్తేనే విభజన హామీలు సాధ్యం అవుతాయి. బీజేపీ గడిచిన 10 ఏళ్లలో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత. కానీ బీజేపీ రాజధానికి అప్పులు ఇస్తుంది. పోలవరం ఎత్తు తగ్గించి రాష్ట్రానికి బీజేపీ అన్యాయం చేసింది. బీజేపీకి రాష్ట్ర ప్రయోజనాలను టీడీపీ, వైసీపీ,జనసేన పార్టీలు తాకట్టు పెట్టాయని అన్నారు.

రాష్ట్రంలో స్వార్థ రాజకీయాలు నడుస్తున్నాయి. బీజేపీ కి రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు. బీజేపీని వ్యతిరేకించేది ఒక్క కాంగ్రెస్ మాత్రమే. అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడుతుంది. బీజేపీని ఎదిరించే సత్తా ఉన్నది కాంగ్రెస్ కి మాత్రమే. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతానికి అన్ని వ్యూహాలు రచిస్తున్నాం. గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టామని అన్నారు.

## చేర్యాల మద్దూర్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

చేర్యాల

పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.పోలీస్ స్టేషన్ లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐ లకు సూచించారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు

ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి

ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.


పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు

పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

విపిఓ, విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు.

విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసెబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు

# ఇక ఉమా వంతేనా...



విజయవాడ, జూన్ 26,

టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా పార్టీ మారతారన్న ప్రచారం ఇప్పుడు ఉమ్మడి కృష్ణా జిల్లాలో హాట్ హాట్‌గా నడుస్తోంది. పార్టీ మారతారన్నది ఒక ఎత్తయితే?. ఏకంగా వైసీపీలో చేరబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఊదరగొట్టడం కలకలం రేపుతోంది. ఆ ప్రచారానికి ఉక్కిరి బిక్కిరయిన ఉమా? చివరికి స్పందించి ఖండించాల్సి వచ్చిందంటే? పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. టీడీపీకి అత్యంత లాయల్ అన్న పేరుంది దేవినేనికి. 2014-19 మధ్య చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా కూడా పనిచేశారాయన. 2019 ఎన్నికల్లో తొలిసారి ఓటమి చవిచూసిన ఉమా 2024లో టీడీపీ టికెట్ కూడా తెచ్చుకోలేకపోయారు. 2019లో వైసీపీ తరపున పోటీచేసి తనపై గెలిచిన వసంత కృష్ణ ప్రసాద్‌కే 24లో తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వడంతో దేవినేని ఉమా పరిస్థితి దారుణంగా మారిపోయిందని చెప్పుకుంటారు.ఎన్నికలకు ముందు కాస్త అసమ్మతి గళం వినిపించిన ఉమా? ఆ తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో బహిరంగంగా ఎక్కడా నోరు తెరిచే సాహసం చేయడం లేదు. ఎలాగూ అధికారంలో ఉన్నాం కాబట్టి ఏదోఒక నామినేటెడ్ పదవి దక్కుతుందని భావించారట ఆయన. కానీ? జిల్లాలో పలువురికి పదవులు దక్కుతున్నా? ఉమా ఊసే రావడం లేదు. ఒక దశలో ఎమ్మెల్సీ వస్తుందని గట్టిగా ప్రచారం జరిగినా? చివరికి అది కూడా దక్కలేదు. మరోవైపు మైలవరం టీడీపీ శాసనసభ్యుడిగా వసంత కృష్ణ ప్రసాద్ ఉన్నప్పటికీ?.ఉమా జోక్యం మాత్రం తగ్గడంలేదన్నది ఎమ్మెల్యే వర్గం మాట. నియోజక వర్గంలో అనేక విషయాల్లో ఉమా జోక్యం చేసుకోవడం ఎమ్మెల్యే వర్గాన్ని ఇరిటేట్ చేస్తోందట. ఇద్దరు నేతల మధ్య ఏ మాత్రం సఖ్యత లేదన్నది ఇక్కడ బహిరంగంగా చెప్పుకునే మాటే. ఈ పరిస్థితుల్లో ఉమా కూడా నియోజకవర్గంలో యాక్టివ్ అయ్యే ప్రయత్నాలు చేస్తున్నారట. గతంలో తనతో పాటు పనిచేసి ప్రస్తుతం వసంత దగ్గరకు వెళ్లిన వాళ్లు కాకుండా? మిగతా వాళ్ళతో కలిసి మైలవరం రాజకీయాలు చెక్కబెట్టే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. ఎమ్మెల్యే వసంత దగ్గరకు వెళ్లి కొన్ని కారణాలతో అసంతృప్తికి గురైన వారిని కూడా ఉమా దగ్గరకు తీసే ప్రయత్నాలు చేస్తున్నారనేది లోకల్ టాక్.

ఇవాళ కాకపోతే రేపైనా తనకు పార్టీలో గుర్తింపు దక్కుతుందని, పదవి వస్తుందన్న ఆశతో ఉమా పని చేస్తున్నారన్నది ఆయన అనుచరుల మాట.ఇలాంటి సమయంలో మాజీ మంత్రి టిడిపిని వీడి వైసీపీలో చేరతారన్న ప్రచారం మొదలవడంతో ఆయన వర్గానికి దిమ్మ తిరిగిపోయినట్టు సమాచారం.అటు ఉమా కూడా ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్నారట. అసలీ ప్రచారం ఎక్కడి నుంచి మొదలైందని ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నిర్ణయాలపై పెద్ద ఎత్తున విమర్శలు చేసి ఆందోళనలు నిర్వహించిన ఉమా? ఇప్పుడు ఆ పార్టీలోకి వెళ్తారన్న సోషల్ మీడియా ప్రచారం రాజకీయ వర్గాల్లో కూడా తీవ్ర చర్చనీయాంశం అయింది. పరిస్థితి చేయి దాటిపోతోందని గ్రహించిన ఉమా వెంటనే స్పందించి వైసీపీ దిగజారుడు రాజకీయాలతో ఇలాంటి ఫేక్ ప్రచారాలు చేస్తోందంటూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

తన పార్టీ మార్పు ప్రచారం వెనక వైసీపీ ఉన్నట్టు ఎక్స్ మెసేజ్‌లో పెట్టినా?దీని వెనక సొంత పార్టీ వాళ్ళ ప్రమేయం కూడా ఉందని అనుమానిస్తున్నారట ఎక్స్ మినిస్టర్. ఆయన అనుమానం ప్రధానంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వర్గం మీద ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో అసత్య ప్రచారంపై విచారణ జరపాలని పోలీసులకు ఫిర్యాదు చేసే వరకు వెళ్లారు దేవినేని. అటు ఎమ్మెల్యే వసంత వర్గం మాత్రం? తమకు ఆ అవసరం లేదని, అటెన్షన్ కోసమే ఉమా అలా ఆరోపిస్తున్నారేమోనని కామెంట్ చేస్తోందట. ఈ వ్యవహారం ఎంతదాకా వెళ్తుందోనని గమనిస్తున్నాయి రాజకీయవర్గాలు.

# జగన్ పర్యటనల్లో ఏం జరుగుతోంది...

గుంటూరు, జూన్ 26,

జగన్ పర్యటనలో ఇద్దరు కాదు ముగ్గురు చనిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి కొద్ది రోజుల కిందట పల్నాడు జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఓ వైసిపి నేత విగ్రహ ఆవిష్కరణకు గాను ఆయన పోలీస్ ఆంక్షలు నడుమ తాడేపల్లి నుంచి బయలుదేరారు. కానీ భారీ కాన్వాయ్ తో పాటు భారీ జన సమీకరణ నడుమ జగన్ పర్యటన సాగింది. ఈ క్రమంలో జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీకొని సింగయ్య అనే వృద్ధుడు చనిపోయాడు. మరో వ్యక్తి అపస్మారక స్థితికి చేరుకొని.. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తాజాగా మూడో మృతి వెలుగులోకి వచ్చింది. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన యువకుడిని ఆసుపత్రికి తరలించే క్రమంలో అంబులెన్స్ గంటసేపు జగన్ పర్యటనలో ఆగిపోవడంతో అతను చనిపోయాడు. తాజాగా ఆ యువకుడి తండ్రి విలపిస్తూ చెప్పిన మాటలు ఓ వీడియోలో వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ర్యాలీ సమయంలో అంబులెన్స్ కు దారి ఇచ్చి ఉంటే తమ కుమారుడి ప్రాణాలు దక్కేవని మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ముప్పాళ్ళకు చెందిన మధు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సత్తెనపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అతనికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారు. మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ లో గుంటూరు తరలిస్తున్న సమయంలో జగన్ పర్యటనలో చిక్కుకున్నారు. దీంతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. దాదాపు గంటసేపు అంబులెన్స్ ట్రాఫిక్ లో ఇరుక్కుంది. తరువాతే మధును గుంటూరుకు తరలించారు. ఈనెల 19న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధు మృతి చెందాడు. అయితే సకాలంలో ఆసుపత్రిలో చేర్పించకపోవడం వల్లే ఆయన మృతి చెందారని వైద్యులు చెబుతున్నారు. దీంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. జగన్ సత్తెనపల్లి ర్యాలీలో పాల్గొన్న జయవర్ధన్ రెడ్డి అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. మరోవైపు సింగయ్య సైతం జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు మధు సైతం జగన్ కాన్వాయ్ వల్లే చనిపోయాడని తెలియడం ఆందోళన కలిగిస్తోంది. కాగా బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు. ముగ్గురు ప్రాణాలను బలిగొన్నారని జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

వరుసవివాదాలు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌పీసీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఇటీవలి పల్నాడు పర్యటనపై వివాదం కొనసాగుతోంది. మొదట పర్యటనకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. తర్వాత ఆంక్షలతో కూడిన అనుమతి ఇచ్చారు. అయితే ఈ పర్యటనలో ఓ యువకుడు రప్ప.. రప్ప నరుకుతా అని ప్లకార్డు ప్రదర్శించాడు. దానిపై అధికార, విపక్ష పార్టీల మధ్య రచ్చ జరుగుతుండగానే ఓ వృద్ధుడు కాన్వాయ్ కారుకింద పడి మరణించడం.. తర్వాత వృద్ధుడు పడింది జగన్ కారే అని వీడియోలు బయటకు రావడం వివాదాస్పదమైంది. ఈ ఘటనకు సంబంధించి జగన్‌పై ఏపీ పోలీసులు ఏ2గా పేర్కొనడం రాజకీయ, న్యాయ చర్చలకు దారితీసింది. జగన్ కాన్వాయ్ కింద వృద్ధుడు పడి మరణించడం ద్వారా జగన్‌మోహన్ రెడ్డి కాన్వాయ్‌పై ఆరోపణలు రావడం జరిగింది. న్యాయపరంగా, ఒక నాయకుడు తన కాన్వాయ్‌లోని వాహనాల చర్యలకు ఎంతవరకు బాధ్యత వహించాలి? ఈ సంఘటనలో జగన్‌ను నిందితుడిగా పేర్కొనడం వెనుక ఉన్న కారణాలు ఏమిటి? ఈ ప్రశ్నలు నీతి, నిర్లక్ష్యం, మరియు బాధ్యతల సమస్యలను లేవనెత్తుతున్నాయి. న్యాయస్థానం ఈ కేసును ఎలా విచారిస్తుందనేది భవిష్యత్తులో రాజకీయ నాయకుల బాధ్యతను నిర్ణయించే కీలక అంశంగా మారవచ్చు. ఈ ప్రమాదంలో భిన్న కోణాలు ఉన్నాయి. కారు నడిపింది ప్రభుత్వ డ్రైవర్ కాబట్టి అతనిపై కేసు పెట్టాలి కానీ, జగన్‌పై కేసు ఎలా పెడతారనివైసీపీ ప్రశ్నిస్తోంది. అదే సమయంలో భద్రత విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, జగన్ టూర్‌కు ఆంక్షలు విధించడం కూడా ఇందుకు కారణమని పేర్కొంటున్నారు. అయితే ఆంక్షలు విధించినప్పుడు వాటిని పాటించకుండా.. అతిక్రమించడమే కాకుండా ప్రమాదానికి కారణం కావడం నేరమే కదా అని అధికార కూటమి నేతలు పేర్కొంటున్నారు. ఇక రోప్ పార్టీ విషయానికి వస్తే.. జగన్ ఎక్కడ పడితే అక్కడ ఆగడం, పర్యటన షెడ్యూల్‌లో లేకపోవడం కూడా రోప్ పార్టీ పోలీసులకు ఇబ్బందిగా మారింది. ఇక వైపీపీ నేతలు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన ఘటనలను కూడా ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు దెందులూరులో నిర్వహించిన సభలో తొక్కిసలాట జరిగి 8 మంది మరణించారు. కానీ, పోలీసులు నాడు టీడీపీ నేతలపై కేసు పెట్టారు. చంద్రబాబుపై కాదు. ఇదే అంశం ప్రస్తావిస్తున్నారు. అయితే ఘటన స్థలంలో



చంద్రబాబు ఉన్నా.. ప్రత్యక్షంగా ఆయన కారణం కాలేదు. కానీ, ఇక్కడ జగన్ కారులో ఉండడం, ఆంక్షలు పాటించకపోవడంతో పోలీసులు కేసు పెట్టారు.

రాజకీయ నాయకుల బాధ్యతలు..

రాజకీయ నాయకులు తమ పర్యటనల సమయంలో భద్రతా ఏర్పాట్లను ఎంతవరకు పర్యవేక్షించాలి? కాన్వాయ్‌లోని డ్రైవర్లు, భద్రతా సిబ్బంది చర్యలకు నాయకుడు బాధ్యత వహించాలా? ఈ ఘటన రాజకీయ కార్యకలాపాల సమయంలో భద్రతా ప్రమాణాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. గతంలో ఇలాంటి ఘటనలు జరిగిన సందర్భాలను పరిశీలిస్తే, నాయకులపై నేరపరమైన ఆరోపణలు చేయడం అరుదైనప్పటికీ, ఈ కేసు ఒక కొత్త దృష్టాంతాన్ని సృష్టించవచ్చు. ఈ ఘటన రాజకీయంగా వైఎస్సార్‌సీపీ, జగన్‌మోహన్ రెడ్డి ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుంది? ప్రతిపక్ష పార్టీలు ఈ ఘటనను రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశం ఉందా? ప్రజల దృష్టిలో ఈ ఘటన నాయకుల బాధ్యతాయుతమైన ప్రవర్తనపై కొత్త చర్చను రేకెత్తిస్తుంది. సోషల్ మీడియా వేదికలలో ఈ ఘటనపై వస్తున్న స్పందనలు రాజకీయ నాయకులు తమ కార్యకలాపాల్లో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి. ఈ ఘటన రాజకీయ నాయకులు తమ కాన్వాయ్‌లు, భద్రతా ఏర్పాట్లపై మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. న్యాయపరమైన దృక్కోణంలో ఈ కేసు నాయకుల జవాబుదారీతనం గురించి కొత్త ఆలోచనలను రేకెత్తిస్తుంది. అదే సమయంలో, రాజకీయంగా ఈ ఘటన వైసీపీ ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

## రైతులు ఆనందంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం)

రైతులందరూ ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని మైదుకూరు శాసనసభ్యులు టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మైదుకూరు మండలం శివపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. పచ్చి రొట్ట విత్తనాలను పంపిణీ చేయడంతో పాటు, డ్రోన్లను కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఎరువులను అధిక మోతాదులో వాడితే దిగుబడి తగ్గిపోవడంతోపాటు ,భూమి పనికిరాకుండా పోయే అవకాశం ఉందని శాసనసభ్యులు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన డ్రోన్ ఖరీదు 980000 కాగా ప్రభుత్వం 8 లక్ష లు సబ్సిడీ ఇస్తుందని మిగతాది రైతులు పెట్టి కొనుగోలు



చేసుకోవచ్చున్నారు కావాలంటే బ్యాంకు లోన్ తీసుకోవచ్చని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. ఎరకరా పొలానికి మందు పిచికారీ చేయాలంటే మనుషుల ద్వారా ఎక్కువ సమయం డ్రోన్ ద్వారా ఆరు నిముషాలు లో పిచికారీ చేయచ్చని వీటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

అయిదు మంది రైతులు డ్రోన్ ద్వారా ఉపాధి పొందవచ్చునని అధికారులు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఎరువులు భూమికి తగినంత వేయాలని ఎక్కువ వేస్తె భూమి దిగుబడి దెబ్బ తింటుందని కితాబిచ్చారు. రైతులు సంపద సృష్టించే ఆలోచన చేయాలని డ్రోన్ అందుకు మంచి అవకాశంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. రైతులకు ఏమీ అవసరం ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డ్లో రైతులు ధాన్యం నిల్వ ఉంచుకోవడం మంచిదని నెలకు బస్తాకు మూడు రూపాయలు ఖర్చు మాత్రమే వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల ద్వారా పిర్యాదు రాకుండా అధికారులు పని చేయాలని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ అధికారులకు చెప్పారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు తహసిల్దారు ఎంపీడీవో వ్యవసాయ విద్యుత్తు ఇతర అన్ని శాఖల అధికారులతో పాటు రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బీసీల ఆత్మగౌరవ సభతో రాజకీయ ముఖచిత్రం మారనుంది - కేసన శంకర్ రావు

### - జూలై 6న తిరుపతిలో జరిగే సభను విజయవంతం చేయండి

### - ఆల్ మెన్ రాజు, నాగరాజ్ గౌడ్ పిలుపు

తిరుపతి :తిరుపతి ఇందిరా మైదానంలో జూన్ 6న జరగనున్న బీసీ ఆత్మగౌరవ భరోసా సభ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చ నున్నదని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. జూలై 6వ తేదీ తిరుపతిలో జరగనున్న ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయడానికి గురువారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ కాలనీ పూలే విగ్రహం వద్ద పూల విగ్రహానికి ఘన నివాళులర్పించి చైతన్య ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ ఈ బీసీ ఆత్మగౌరవ భరోసాతో రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర జిల్లా లోని ఈ వర్గాలు చెందిన బీసీలు మంత్రులు రానున్నారని చెప్పారు. 75 సంవత్సరాల నుండి బీసీల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అన్న చందాన ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభతో రాష్ట్రంలో రాజకీయాల్లో పెను మార్పులు రానున్నాయని స్పష్టం చేశారు. అనంతరం ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ఇందిరా మైదానంలో జూన్ 6న జరిగే బీసీ ఆత్మ గౌరవ సభకు కేంద్ర రాష్ట్ర బీసీ మంత్రులు రానున్నారని అలాగే దాదాపు 20వేల మంది బీసీలు సభకు హాజరుకానున్నారని తెలియజేశారు. కనివిని ఎరుగని రీతిలో ఈ సభ జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి బీసీ ఎస్సీ ఎస్టీ లు కుల పెద్దలు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు చివరికి సామాజిక వర్గానికి చెందిన ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు టిడిపి నేత మబ్బు దేవనారాయణ రెడ్డి మాట్లాడుతూ బీసీల మెజారిటీ ఎక్కువగా ఉందని వారందరూ ఐకమత్యంతో వారి సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పారు. వారి సమస్యల పరిష్కారానికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. కన్వీనర్ ఆల్ మెన్ రాజు మాట్లాడుతూ బీసీ నాయకులు ఎస్సీ ఎస్టీ లు ప్రతి ఒక్కరు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దళిత సంఘ నేత పరసారత్నం మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సభకు అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి ఎస్సీ ఎస్టీ కుల సంఘాల నేతలు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నేతలు సభ్యులు బీసీలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దారికొస్తున్న దాయాది దేశం...

న్యూఢిల్లీ, జూన్ 26,

ఉగ్రవాదం, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్, వాణిజ్యం వంటి సమస్యలను భారతదేశంతో మాట్లాడటం ద్వారా పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ కోరుకుంటున్నారు. భారతదేశంతో మాట్లాడటానికి తాను సిద్ధంగా ఉన్నానని సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ అబ్దుల్ అజీజ్ అల్ సౌద్‌కు ఆయన చెప్పారు. పాకిస్తాన్ వార్తా ఛానల్ న్యూస్ ప్రకారం, షాబాజ్ షరీఫ్ మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సౌదీ అరేబియాతో మాట్లాడుతూ, పాకిస్తాన్ భారతదేశంతో పీవోకే, సింధు జల ఒప్పందం, వాణిజ్యం, ఉగ్రవాదంపై చర్చలు జరపడానికి పాకిస్తాన్ సిద్ధంగా ఉందని చెప్పారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, పాకిస్తాన్‌పై భారతదేశం కఠినమైన చర్యలు తీసుకుంది. పాకిస్తాన్ పౌరులను తిరిగి పంపించడం, అట్టారి వాఘా సరిహద్దును మూసివేయడం, పాకిస్తానీలకు సార్క్ వీసా మినహాయింపును నిలిపివేయడం, పాకిస్తాన్ హైకమిషన్‌లో సిబ్బంది సంఖ్యను తగ్గించడం, సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయడం వంటి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. అయితే పాకిస్తాన్ ఉగ్రవాదం, పీవోకే సమస్యను పరిష్కరించే వరకు, దానితో మరే ఇతర సమస్యను చర్చించబోమని భారతదేశం వైఖరి స్పష్టంగా ఉంది. పాకిస్తాన్ సింధూ జల ఒప్పందం అంశాన్ని ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ లోని 57 ముస్లిం దేశాల ముందు లేవనెత్తింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత వివిధ దేశాలకు పంపిన బిలావల్ భుట్టో జర్దారీ ప్రతినిధి బృందం భారతదేశంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. నీటి అంశాన్ని కూడా లేవనెత్తారు. అయితే, పాకిస్తాన్ చేసిన అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఏ దేశం కూడా పాకిస్తాన్‌కు అండగా నిలిచేందుకు ఆసక్తి చూపలేదు. ప్రపంచ దేశాల ముందు పరువు పోయినంత పనైంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మెల్ల మెల్లగా దిగివస్తోంది. 65 సంవత్సరాల క్రితం 1960లో, ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారతదేశం-పాకిస్తాన్ మధ్య సింధు నది జలాల పంపిణీకి సంబంధించి ఒక ఒప్పందం కుదిరింది. ఇది రెండు దేశాలకు చెల్లుతుంది. ఈ ఒప్పందం ప్రకారం, పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ జలాలపై పాకిస్తాన్‌కు హక్కు ఉంది. తూర్పు నదులైన రావి, బియాస్, సట్లెజ్ జలాలపై భారతదేశానికి హక్కు ఉంది. ఈ విధంగా, భారతదేశానికి 20 శాతం నీరు, పాకిస్తాన్‌కు 80 శాతం నీరు లభిస్తాయి. ఈ కోణంలో, నీటి కోసం పాకిస్తాన్ ఎక్కువ ఆధారపడటం ఉంటుంది. అయితే సింధూ నది జలాలను నిలిపివేయడంతో పాకిస్తాన్ తల్లడిల్లుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, మే 6-7 తేదీల మధ్య రాత్రి భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. పాకిస్తాన్‌లోని లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్, జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేసింది. దీనితో ఆగ్రహించిన పాకిస్తాన్, భారత సైనిక స్థావరాలపై దాడి చేయడానికి విఫల ప్రయత్నం చేసింది. దీనికి ప్రతిస్పందనగా భారతదేశం పాకిస్తాన్‌పై చర్యలు తీసుకుంది. నూర్ ఖాన్ వంటి పాకిస్తాన్‌లోని పెద్ద వైమానిక స్థావరం భారతదేశం దాడిలో తీవ్రంగా నష్టపోయింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు చాలా పెరిగాయి.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### డాక్టర్ అడ్డాల సత్యనారాయణ కాకినాడ.

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.

ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరిగింది. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్య భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆదిత్య డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు వ్యక్తిగత, కుటుంబ జీవనాన్ని అధోగతి పాలు చేస్తాయని అన్నారు. విద్యార్థి యువత ఆరోగ్య భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోస్టర్లు తయారు చేసిన విద్యార్థులను డాక్టర్ అడ్డాల అభినందించారు. అనంతరం కాకినాడ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. భానుగుడి కూడలి వద్ద జరిగిన మానవహారంలో పాల్గొని,మాదకద్రవ్యాల వ్యతిరేకతకు మద్దతుగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐ డి ఏ, ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు, సీనియర్ వాలంటీర్ శ్రీ కళ్యాణ్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఇక ఏడాదికి రెండుసార్లు సీబీఎస్ఈ ఎగ్జామ్స్

హైదరాబాద్, జూన్ 26

ఏడాదిలో రెండు సార్లు పదో తరగతి పరీక్షల నిర్వహణకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఆమోదం తెలిపింది. ఈ విధానం 2026 నుంచి అమలులోకి వస్తుందని పేర్కొంది. అంటే 2026 నుంచి ఏడాదికి రెండు సార్లు సీబీఎస్సీ పదో తరగతి బోర్డు పరీక్షలు నిర్వహిస్తారన్నమాట. ఈ మేరకు ఒక విద్యా సంవత్సరంలో రెండుసార్లు బోర్డు పరీక్షలకు హాజరు కావడానికి వీలు కల్పించే కొత్త వ్యవస్థను ప్రవేశపెడుతుందని అధికారులు తెలిపారు. కొత్త విధానం ప్రకారం తొలి విడత పదో తరగతి పరీక్షలను తప్పనిసరిగా విద్యార్థులు అందరూ రాయవల్సి ఉంటుంది. తొలి విడత పరీక్షలు ఫిబ్రవరి నెలలో జరుగుతాయి. రెండో విడత పదో తరగతి పరీక్షలను ఆప్షనల్‌గా పెట్టింది. రెండో విడత పరీక్షలు మే నెలలో జరుగుతాయి. మే లో జరిగే పరీక్షలు మాత్రం ఆప్షనల్. అంటే మార్కులు పెంచుకోవాలని భావించే విద్యార్థులు ఈ పరీక్షలు రాయవచ్చన్నమాట. రెండు విడతల్లో మంచి స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటామని బోర్డు తెలిపింది. ఈ విధానం జాతీయ విద్యా విధానం కి అనుగుణంగా ఉందని, ఇది విద్యార్థులకు ఒకే విద్యా సంవత్సరంలో రెండవ ప్రయత్నాన్ని అందించడం ద్వారా వారి పరీక్ష ఒత్తిడిని తగ్గించడానికి అవకాశం ఉంటుందని బోర్డు తెలిపింది. మొదటి దశ ఫిబ్రవరిలో, రెండవ దశ పరీక్షలు మేలో నిర్వహిస్తామని పరీక్ష కంట్రోలర్ సంయమ్ భరద్వాజ్ అన్నారు. రెండు దశల ఫలితాలు వరుసగా ఏప్రిల్, జూన్‌లలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులు మొదటి దశకు హాజరు కావడం తప్పనిసరి. రెండవ దశ ఆప్షనల్. విద్యార్థులు సైన్స్, గణితం, సాంఘిక శాస్త్రం, ల్యాంగ్వేజ్‌లలో ఏవైనా మూడు సబ్జెక్టులలో తమ స్కోర్‌ను మెరుగుపరచుకోవడానికి రెండో దశలో పరీక్షలు రాయడానికి అవకాశం కల్పిస్తామని ఆయన వివరించారు. శీతాకాలంలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు రెండు దశల్లో దేనిలోనైనా హాజరు కావడానికి అవకాశం కల్పించామని అన్నారు. విద్యా సెషన్‌లో అంతర్గత మూల్యాంకనం ఒక్కసారి మాత్రమే నిర్వహించబడుతుంది. ఫిబ్రవరిలో ముసాయిదా నిబంధనలను విడుదల చేసి బోర్డు.. పాఠశాలలు, ఉపాధ్యాయులు, ఇతర వాటాదారుల నుండి అభిప్రాయాన్ని ఆహ్వానించింది. బోర్డు పరీక్షలను తక్కువ ఒత్తిడితో నిర్వహించాలనే ప్రయత్నాలలో భాగంగా తుది ఆమోదం తాజాగా లభించడంతో 2026 నుంచి ఈ విధానం అమలులోకి రానుంది. గత నెలలో, కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా 2026 నుంచి 10వ తరగతి బోర్డు పరీక్షలను సంవత్సరానికి రెండుసార్లు నిర్వహిస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇది మరింత ఒత్తిడి లేని అభ్యాస వాతావరణాన్ని సృష్టిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## కోవర్ట్ రాజకీయాలు చేస్తున్నాడని వ్యక్తికి దేహశుద్ధి

బద్వేలుబద్వేల్ నియోజకవర్గం కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గత ఎన్నికల్లో వైయస్సార్సీపీకి మద్దతుగా కోవర్టు రాజకీయాలు చేస్తున్నాడని ప్రహల్లాద రెడ్డికి దేహశుద్ధి చేసారు తంబళ్లపల్లె పంచాయతీ నాయకులు. పార్టీ అధికారం రానప్పుడు ఒకరి మధ్య ఒకరు గొడవలు సృష్టించి పార్టీలో అలజడి సృష్టించాడు తర్వాత అధికారం వచ్చాక విచ్చలుడిగా మాట్లాడుతూ కోవర్టుగా మారి పార్టీకి నష్టం కలిగించి ఇబ్బంది పెడుతున్నారని నెపంతో ఆ పంచాయతీ కీ చెందిన తెలుగు తమ్ముళ్లు ప్రహల్లాద రెడ్డికి దేహశుద్ధి చేసినట్లు తెలుస్తుంది.

## మత్తు పదార్ధాలకు బానిసలు కావద్దు

సిద్దిపేట

మాదకద్రవ్యాల బారిన పడి ఎవరు కూడా వారి జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోకూడదని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని సిద్దిపేట ఓల్డ్ బస్ స్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ. మాదకద్రవ్యాలకు బానిసలుగా మారిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు అవగాహన కల్పించే దిశగా 1987 లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకొని, ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక నిరోధక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# డిఫెన్స్ అకాడమి పేరుతో మోసం..

నల్గొండ, జూన్ 26

: అది పేరుకే డిఫెన్స్ అకాడమీ.. ఆర్మీ, నేవీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలంటూ హంగూ అర్భాటాలతో ప్రచారం.. రంగురంగుల బ్రోచర్లు.. మాయ మాటలు.. శాంపిల్స్ టెస్టులు.. ఇలా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అరచేతిలో వైకుంఠం మాదిరి చూపించి.. రూ.లక్షలకు రూ.లక్షలు ఫీజుల దోపిడీకి దిగుతున్నారు. రెండు మూడేండ్లలో కొలువులంటూ నయా దందాకు తేరలేపారు.అదే నల్లగొండ జిల్లా కేంద్రానికి సమీపంలో రామయ్య డిఫెన్స్ అకాడమీ. నిజానికి కేంద్ర ప్రభుత్వం అగ్నివీర్ స్కీమ్ తీసుకొచ్చాక.. కేంద్ర భద్రత బలగాల కొలువులు ఆశించేవారి పరిస్థితి డొలాయమానంలో పడింది.కానీ రామయ్య డిఫెన్స్ అకాడమీ మాత్రం తన మాయ మాటలతో బురిడీ కొట్టించి అడ్మిషన్ల పేరుతో ఇంటిగ్రేటెడ్ కోర్సులంటూ ప్రతి ఏటా రూ.కోట్లు దండుకుంటున్నారు. ఏండ్ల తరబడిగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ తరహా దందా జరుగుతున్నా.. జిల్లా యంత్రాంగం కన్నెత్తి అటువైపు చూడకపోవడం కొసమెరుపు.ప్రస్తుతం చర్లపల్లిలో నిర్వహిస్తున్న రామయ్య డిఫెన్స్ అకాడమీని నిర్వాహకులు ఇష్టారాజ్యంగా నడిపేస్తున్నారు. వాస్తవంగా రామయ్య డిఫెన్స్ అకాడమీలో ఇంటిగ్రేటెడ్ కోర్సులంటూ విద్యార్థులకు ఎర వేస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు కేంద్ర భద్రత బలగాల కొలువులు సాధించేలా తీర్చిదిద్దుతామని నమ్మబలుకుతున్నారు. అందుకోసం ఒక్కో విద్యార్థి నుంచి రూ.1.50 లక్షలకు పైగా వసూలు చేస్తుండడం గమనార్హం.అసలు విషయం ఏమిటంటే.. రామయ్య డిఫెన్స్ అకాడమీకి ఇంటర్మీడియట్ అనుమతులు లేవు. కానీ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు కాలేజీలో విద్యార్థికి అడ్మిషన్ చేయించి.. చర్లపల్లిలోని రామయ్య డిఫెన్స్ అకాడమీలో క్లాసులు చెబుతుండడం కొసమెరుపు. ఒక్క మాటలో చెప్పాలంటే.. అసలు అనుమతి లేకుండానే ఇంటర్ కాలేజీని నిర్వహించడమనేది అతిపెద్ద క్రైమ్ అని చెప్పాలి.ప్రతి విద్యార్థి దశలో కీలకంగా భావించే ఇంటర్ దశలోనే విద్యార్థిని రామయ్య డిఫెన్స్ అకాడమీ మిస్ గైడ్ చేస్తోంది. సదరు ప్రైవేటు కాలేజీలో తరగతులకు హాజరుకావాల్సి ఉన్నా.. ఏనాడూ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు అడుగుపెట్టే పరిస్థితి ఉండదు.ఎందుకంటే.. అసలు రామయ్య డిఫెన్స్ అకాడమీ నుంచి తాము ఇంటర్ పూర్తి చేస్తున్నామని అనుకుంటున్నారే తప్ప.. ఇతర కాలేజీలో అడ్మిషన్ తీసుకుంటున్న సంగతి విద్యార్థులకు తెలియకుండా రామయ్య డిఫెన్స్ అకాడమీ జాగ్రత్త పడుతోంది.నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ భారీ స్థాయి దందా ఏండ్ల తరబడిగా సాగుతున్నా.. జిల్లా యంత్రాంగానికి కాసింతైనా పట్టింపులేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. అసలే ఓ వైపు ప్రైవేటు విద్యాసంస్థల నిలువు దోపిడీతో అప్రతిష్టను మూటగట్టుకుంటున్న విద్యాశాఖ.. రామయ్య డిఫెన్స్ అకాడమీ వ్యవహారాన్ని తేల్చకపోవడం వెనుక ఆంతర్యం ఏంటో తెలియడం లేదు.జిల్లా స్థాయి అధికారులు ఉండే నల్లగొండ జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉండడం.. అధికారులు పట్టించుకోకపోవడంపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఇలాంటి అనుమతులు లేని విద్యా సంస్థల్లో చదివి దారుణంగా మోసపోయిన ఘటనలను జిల్లాకు అనుకుని ఉన్న హైదరాబాద్లో ఇటీవల కాలంలో చూశాం.కానీ ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్నా.. పట్టింపులేకపోవడం దారుణమనే చెప్పాలి. ఏదైనా ఘటన జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ముందు జాగ్రత్తగా అలర్ట్ అయ్యి విద్యార్థులను భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రాంగంపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు

## మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు

రాయచోటి, జూన్ 26;

విద్యార్థులు యువకులు మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని మా అలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు బుగ్గిపాలు అవుతాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో విద్యార్థులతో కలసి అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో కలిసి పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మత్తు వల్ల నాశనం అయ్యే జీవితాలను కాపాడేందుకు రాయచోటి పట్టణంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో శివాలయం సెంటర్ నుండి నేతాజీ సెంటర్ వరకు మత్తుపదార్థాల నివారణకు అవగాహన కల్పిస్తూ యాంటీ డ్రగ్స్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రిరాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జిల్లా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రతిభజూనియర్ కలశాల విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమాజాన్ని మత్తు వలన దూరంగా ఉంచే లక్ష్యంతో నడిపిన ఈ ర్యాలీకి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.మండలంలోని బోరెడ్డిగారి పల్లెలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి స్వగ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి వందలాది మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను మంత్రి గారికి వినిపించారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా విన్న మంత్రి తగిన సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశయాలను సమర్థవంతంగా నెరవేర్చే దిశగా తన శ్రమను అంకితపెడతానని మంత్రి తెలిపారు.రాయచోటి పట్టణం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ నందు లక్కిరెడ్డిపల్లెకి వచ్చిన నూతన ఎమ్మార్వో క్రాంతి కుమార్ మరియు ఎక్సైజ్ సీ ఐ కిషోర్ కుమార్ రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛంతో సత్కరించారు.రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వందలాది మంది ప్రజలు హాజరై తమ సమస్యలు మంత్రి వివరించారు. ఉదయం నుంచే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఒక్కొక్కరి సమస్యను ఓపికగా విన్న మంత్రి, సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులను తక్షణమే ఆదేశించారు.ప్రతి ఒక్క సమస్యను పరిశీలిస్తూ, వాటికి తక్షణ పరిష్కారాలు సూచించిన మంత్రి చొరవ ప్రజల్లో విశ్వాసం నింపింది.

# దుమ్మురేపుతున్న ఇండియన్ స్పేస్ ట్రావెలర్స్

న్యూఢిల్లీ, జూన్ 26

భారత వ్యామోగామి శుభాన్షు శుక్లా.. అంతరిక్షంలోకి అడుగుపెట్టారు. భారత గగనయాన్ వ్యామోగాముల్లో ఒకరైన శుభాన్ష్ ఇప్పటికే భూ కక్ష్యలో ఉన్నారు. అంతకు ముందు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పైలట్ రాకేశ్ శర్మ, ఇండియన్ అమెరికన్స్ కల్పనాచావ్లా, సునీత విలియమ్స్ కూడా స్పేస్‌లోకి వెళ్లారు. అయితే భారతీయ పౌరుడిగా నాసాకు సంబంధించిన స్పేస్ మిషన్‌లో అంతరిక్షానికి వెళ్లిన రెండో భారతీయుడు శుభాన్ష్. మన భారతీయుడు అంతరిక్షంలో అడుగుపెట్టిన అరుదైన సందర్భంలో వినువీధిలో మన వాళ్లు సత్తా గురించి మాట్లాడుకుందాంఅనేక రంగాల్లో సత్తా చాటే మనవాళ్లు.. అంతరిక్షంలోనూ అడుగుపెట్టారు. రోదసీయాత్రలు.. ఆకాశయానంలో భారత్ ఇంకా అంత ముందడుగు వేయలేదు కానీ.. నాసా ద్వారా మన భారతీయులు అంతరిక్షయానం చేశారు. అయితే?స్పేస్ ఎక్కువగా జరిగే అమెరికాలో అనేక రూపాల్లో అంతరిక్షానికి వెళ్లొచ్చు. అలా ఇప్పటికే ఇద్దరు తెలుగు వ్యక్తులు భూమిని అ?ంతరిక్షం నుంచి చుట్టేశారు. ఇప్పుడు మరొకరు దానికి సిద్ధమవుతున్నారు. ప్రైవేట్ స్పేస్ మిషన్ల ద్వారా రెండు యాత్రలు పూర్తయ్యాయి. పాలకొల్లుకు చెందిన జాహ్నవి దంగేటి 2029లో ఆస్ట్రోనాట్‌గా వెళ్లేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకూ ఎవరెవరు వెళ్లారంటే..

భూమిని చుట్టేసిన బండ్ల శిరీష

బండ్ల శిరీష.. గుంటూరమ్మాయి.. తెనాలికి చెందిన బండ్ల అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయ మహిళ. సునీత విలియమ్స్, కల్పనా చావ్లా వెళ్లినప్పటికీ సునీత అమెరికన్ ఇండియన్. కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షానికి వెళ్లింది బండ్ల శిరీషనే.. చిన్నప్పుడు హైదరాబాద్‌లో ఉన్న శిరీష తర్వాత తన తల్లిదండ్రులతో కలిసి యుఎస్‌లోని హ్యూస్టన్‌కు వెళ్లిపోయారు. అక్కడే ఏరానాటికల్ ఇంజనీరింగ్, ఆ తర్వాత మాస్టర్స్ చేసిన శిరీష..వెర్జిన్ అనే స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ సంస్థలో చేరారు. ప్రస్తుతం ఆ సంస్థలో వైస్ ప్రెసిడెంట్ గా ఉన్నారు. 22 స్పేస్ మిషన్‌లో స్పేస్ టూరిస్ట్‌గా వెళ్లారు. యూనిటీ 22 , 2021లో భూమి సబ్ ఆర్బిటల్ స్పేస్‌కు వెళ్లింది. జీరో గ్రావిటీని ఫేస్ చేసిన రెండో భారతీయ మహిళగా.. తొలి తెలుగు వ్యక్తిగా శిరీష బండ్ల రికార్డు సృష్టించారు.

గగనయానం చేసిన తోటకూర గోపీచంద్..

మన వాళ్ల అంతరిక్ష యానం శిరీషతోనే ఆగలేదు. బెజవాడకు చెందిన గోపీచంద్.. కూడా స్పేస్ యాత్రను చేశాడు. అమెజాన్ అధిపతి కు చెందిన బ్లూ ఆరిజన్ న్యూషెపర్డ్ 25 వ్యామనౌకలో అంతరిక్ష యానం చేశారు. కమర్షియల్ పైలట్ అయిన గోపీచంద్.. యుఎస్‌లో ఓ వెల్‌నెస్ కంపెనీని నిర్వహిస్తున్నారు. 2024 ఆయన న్యూషెపర్డ్ క్రూతో కలిపి ఈ యాత్ర చేశారు.

జాహ్నవి దంగేటి కొత్త చరిత్ర ?

స్పేస్‌లోకి వెళ్లనున్న తొలితెలుగు ఆస్ట్రోనాట్

పాలకొల్లుకు చెందిన జాహ్నవి దంగేటి అనే 23 ఏళ్ల అమ్మాయి. 23ఏళ్ల జాహ్నవి 2029లో అంతరిక్షంలోకి వెళ్లనుంది. అమెరికాకు కు చెందిన ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ టైటాన్ స్పేస్ ఇండస్ట్రీస్ 2029లో చేపట్టే స్పేస్ మిషన్‌లో జాహ్నవి అస్ట్రోనట్ క్యాండిట్ గా ఎంపికైంది. అంతకంటే ముందే ఆమె ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన తొలి భారతీయురాలిగా నిలిచింది. ఇప్పటివరకూ స్పేస్‌కు వెళ్లిన మన వాళ్లు అంతరిక్ష యాత్రికులు స్పేస్ టూరిస్ట్ లకుమాత్రమే. కానీ జాహ్నవి ఓ అస్ట్రోనట్ గా వేళ్లనుంది. మూడేళ్ల పాటు ఆమె వ్యామోగామి శిక్షణ తీసుకోనుంది.తెలుగు విద్యార్థులకు సైన్స్ సబ్జెక్టుల్లో మొదటి నుంచి ఆసక్తి ఎక్కువ. మిగతా రాష్ట్రాల విద్యార్థులతో పోలిస్తే.. సౌత్‌లో అందునా.. ఏపీ, తెలంగాణలో సైన్స్ పట్ల ఎక్కువ ఆసక్తి ఉంటుంది. ఎమెల్లో చేరిన అమెరికాకు మాస్టర్స్‌కు వెళ్లేవాళ్లలోనూ.. తెలుగు వాళ్లు ఎక్కువగానే ఉంటారు. ఆ ఆసక్తే మనవాళ్లు స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ చేయడానికి దోహదం చేస్తోంది. ఆకాశం అంచులను అందుకోవాలన్న తపనతో వీరంతా చేస్తున్నారు

# పల్లెల్లో ఎన్నికల వేడి

వరంగల్, జూన్ 26,

: స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల నిర్వహిస్తామని అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక బీసీలకు రిజర్వేషన్లు కూడా కేటాయిస్తామని వెల్లడించింది. బీసీల రిజర్వేషన్ల విషయంలో అనేక న్యాయపరమైన సమస్యలో ఉన్న నేపథ్యంలో.. ప్రభుత్వం కాస్త వెనుకడుగు వేసినట్టు తెలుస్తోంది. ఇటీవల బీసీల రిజర్వేషన్లకు సంబంధించి శాసనసభలో ప్రభుత్వం ఒక తీర్మానాన్ని రూపొందించి కేంద్రానికి పంపించింది. అయితే ఆ తీర్మానాన్ని కేంద్రం ఇంకా ఆమోదించలేదని తెలుస్తోంది. కేంద్రం ఆమోదించిన తర్వాత అది రాష్ట్రపతి పరిధిలోకి వెళ్తుంది. రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తే ఆ బిల్లుకు మోక్షం లభిస్తుంది. అయితే బీసీలు కేవలం తెలంగాణలో మాత్రమే లేరు కాబట్టి.. పైగా రిజర్వేషన్ల అంశం అనేది కేంద్ర పరిధిలోది కాబట్టి.. దీనిపై స్పష్టత రావాల్సిన అవసరం ఉంది.స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వం ఆశించినత స్థాయిలో ఆసక్తి చూపించకపోవడంతో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం రంగంలోకి దిగింది. ఇప్పటికే స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల వ్యవహారంలో సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి అనేక పిటిషన్లు వెళ్లాయి. ఆ పిటిషన్లను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం బుధవారం కీలక తీర్పు వెల్లడించింది. సెప్టెంబర్ 30 లోపు ఎన్నికల నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. వార్డుల విభజన ప్రక్రియను నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది స్పందించారు. ప్రభుత్వం తరఫున ఎన్నికల నిర్వహణకు 30 రోజుల సమయం కావాలని కోరారు. మరోవైపు ఎన్నికల నిర్వహణకు 60 రోజుల గడువు కావాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం కోరింది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసిన సర్వోన్నత న్యాయస్థానం సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను సెప్టెంబర్ లోపు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది.వార్డుల విభజన, ఓటర్ జాబితాలో మార్పులు , చేర్పులు.. కొత్త ఓటర్ల నమోదు.. రిజర్వేషన్లు.. ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఎన్నికలు జరుగుతాయని తెలుస్తోంది.. ఇక తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. పార్లమెంటు ఎన్నికల్లో 8 స్థానాలు సాధించినప్పటికీ.. అధికార పార్టీకి ఆ ఫలితాలు అంతగా ఆనందాన్ని ఇవ్వలేదు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు ఏడాదిన్నర పరిపాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో జడ్పీ చైర్మన్, ఇతర స్థానాలను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ కూడా అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తామని చెబుతున్నాయి

# భారతం... బంగారు కొండ... దేశంలో 25 వేల టన్నుల యెల్లో మెటల్

ముంబై, జూన్ 26, (

బంగారం.. ప్రస్తుతం నిత్యం వార్తల్లో నిలుస్తున్న విలువైన లోహం ఇదే. ఎందుకంటే.. నిత్యం బంగారం ధర పెరుగుతోంది. ఇప్పటికే పది గ్రాముల బంగారం రూ.లక్ష దాటేసింది. భవిష్యత్ అంతా బంగారందే అని ఎకనమిస్టులు అంచనా వేస్తున్నారు. దీంతో చాలా మంది బంగారంపైనే పెట్టుబడులు పెడుతున్నారు. దీంతో ధర పెరుగుతోంది.భారతదేశం బంగారంతో గాఢమైన సాంస్కృతిక, ఆర్థిక సంబంధాన్ని కలిగి ఉంది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, భారతీయుల వద్ద సుమారు 25 వేల టన్నుల బంగారం ఉంది. దీని విలువ ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం సుమారు 2.4 ట్రిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది. ఈ సంపద పాకిస్థాన్ జీడీపీ కంటే ఆరు రెట్లు ఎక్కువ, కెనడా, ఇటలీ వంటి అభివృద్ధి చెందిన దేశాల జీడీపీతో సమానంగా ఉంది. మరోవైపు ప్రపంచ యుద్ధారు, ఆర్థిక సంక్షోభాల కారణంగా కూడా బంగారం విలువ పెరుగుతోంది.వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, భారతీయ గృహాల వద్ద ఉన్న 25 వేల టన్నుల బంగారం ప్రపంచ బంగార భాండాగారంలో సుమారు 11% ని సూచిస్తుంది. ఈ సంపద, 2.4 ట్రిలియన్ డాలర్ల విలువతో, భారతదేశ జీడీపీలో 40% కంటే ఎక్కువ భాగాన్ని కవర్ చేస్తుంది. ఈ బంగారం ప్రధానంగా ఆభరణాల రూపంలో ఉంటుంది, ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, తమిళనాడు ఒక్కటే దేశ బంగారంలో 28% భాగాన్ని కలిగి ఉంది.భారతదేశంలో బంగారం కేవలం ఆర్థిక ఆస్తి మాత్రమే కాదు, సాంస్కృతిక, సామాజిక గుర్తింపు. వివాహాలు, పండుగల వంటి సందర్భాలలో బంగారం కీలక పాత్ర పోషిస్తుంది. మహిళలు, ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, ఆర్థిక భద్రత కోసం బంగారాన్ని నమ్ముకుంటారు. భారతీయ మహిళలు కలిగి ఉన్న 24 వేల టన్నుల బంగారం ప్రపంచంలోని ఐదు అగ్ర దేశాల (అమెరికా, జర్మనీ, ఇటలీ, (ఫ్రాన్స్, రష్యా) బంగార భాండాగారాల కంటే ఎక్కువ. ఈ సంపద గ్రామీణ ప్రాంతాల్లో రుణాలకు హామీగా, ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా రక్షణగా పనిచేస్తుంది.

2.4 ట్రిలియన్ డాలర్ల విలువైన బంగార సంపద పాకిస్థాన్ జీడీపీ (సుమారు 400 బిలియన్ డాలర్లు) కంటే ఆరు రెట్లు ఎక్కువ. కెనడా (2.4 ట్రిలియన్ డాలర్లు), ఇటలీ (2.3 ట్రిలియన్ డాలర్లు) వంటి అభివృద్ధి చెందిన దేశాల జీడీపీతో సమానంగా ఉంది. ఈ పోలిక భారతీయ గృహాల బంగార సంపద భారీ ఆర్థిక ప్రభావాన్ని తెలియజేస్తుంది. అయితే, ఈ సంపద ఎక్కువగా గృహాలలో ఆభరణాల రూపంలో ఉండటం వలన, దీనిని ఆర్థిక వ్యవస్థలో నేరుగా ఉపయోగించడం సవాలుతో కూడుకున్నది.భారతీయ గృహాల బంగార సంపదతోపాటు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కూడా గణనీయమైన బంగార భాండాగారాన్ని కలిగి ఉంది. 2025 జనవరి నాటికి, ఆర్‌బీఐ బంగారం భాండాగారం 879.60 టన్నులకు చేరుకుంది, ఇది 2024 నాల్గవ త్రైమాసికంలో 876.20 టన్నుల నుంచి పెరిగింది. ఈ బంగారం దేశ ఆర్థిక స్థిరత్వాన్ని, ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొనే సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుంది. 2024లో ఆర్‌బీఐ 72.6 టన్నుల బంగారాన్ని జోడించింది, ఇది గత సంవత్సరాల కంటే గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది.

భారతీయ గృహాల బంగార సంపద దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో, బంగారం రుణాలకు హామీగా ఉపయోగపడుతుంది, ఇది ఆర్థిక సంక్షోభ సమయంలో ఆర్థిక భద్రతను అందిస్తుంది. అదనంగా, గోల్డ్ ఈటీఎఫ్‌లు, సావరిన్ గోల్డ్ బాండ్‌ల ద్వారా బంగారంలో పెట్టుబడులు పెరుగుతున్నాయి, ఇవి ఆధునిక పెట్టుబడిదారులకు బంగారాన్ని సులభతరం చేస్తున్నాయి. అయితే, బంగార దిగుమతులు దేశ వాణిజ్య లోటును పెంచుతాయి, ఇది ఆర్థిక నిర్వహణలో సవాలుగా ఉంది.

## వర్షాల పట్ల.అప్రమత్తంగా ఉండండి కమిషనర్ ఎన్.మౌర్య

వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని 15వ వార్డు లోని పద్మావతి పార్క్ , పరిసర ప్రాంతాల్లో అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతి రోజూ చెత్త బండి వస్తోందా, త్రాగునీరు సకాలంలో వస్తున్నాయా అనే విషయాలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా మురుగునీటి కాలువల్లో చెత్తను తొలగించాలని అన్నారు. దోమలు ప్రబలకుండా మందులు పిచికారీ చేయించాలని అన్నారు. పద్మావతి పార్కులోనీ వాకింగ్ ట్రాక్ లో గుంతలను సరి చేసి, శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే అన్నా క్యాంటీన్ ను పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్ , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఏసిపి బాలాజి , డి.ఈ.లు మహేష్, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# మూడు పార్టీల్లోనూ... సమరోత్సాహం

హైదరాబాద్, జూన్ 25, (న్యూస్ పల్స్)

తెలంగాణలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి ఏడాది దాటింది. అయినా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదు. దీంతో కొందరు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోగా ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. కానీ నిర్వహించలేదు. మళ్లీ కోర్టుకు వెళ్లడంతో కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇప్పుడు రిజర్వేషన్లపై పార్టీల్లో, ఆశవహుల్లో ఉత్కంఠ నెలకొంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరుగుతాయి. దీంతో స్థానికంగా నమ్మకమైన, బలమైన నేతలకు పార్టీలు మద్దతు ఇస్తాయి. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అధికార కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ సమరానికి సై అంటున్నాయి. అధికార పార్టీ హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత నెలకొంది. దీంతో ఎన్నిల్లో పైచేయి సాధించేందుకు మూడు పార్టీలు యతినస్తున్నాయి. పార్టీల గుర్తుపై జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సమాయత్తం అవుతున్నాయి. మెజారిటీ మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు దక్కించుకోవాలని ప్రణాళిక రూపొందిస్తున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. కానీ ఇప్పటికీ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన చాలా హామీలు నెరవేర్చలేదు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ మినహా ఏదీ పూర్తిస్థాయిలో అమలు కాలేదు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయి. మహిళలకు రూ.2,500 అందడం లేదు. పింఛన్లు పెరగలేదు. ఇక రైతుభరోసా గత యాసంగి, వానాకాలం కొద్దిమందికే అందింది. ఈ ఖరీఫ్‌లో దాదాపు అందరికీ పెట్టుబడి అందించారు. ఇక రైతు కూలీలకు కూడా ఏటా రూ.12 వేల సాయం కొద్ది మందికే అందుతోంది. దీంతో పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఇవి ప్రభావం చూసే అవకాశం ఉంది.ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు పదేళ్ల పాలన అనుభవం, గత పాలనలో అందించిన సంక్షేమ పథకాలు ప్లస్ పాయింట్. ఇదే సమయంలో బీఆర్ఎస్‌కు ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బలమైన క్యాడర్ ఉంది. దీంతో స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించి అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని గులాబీ నేతలు భావిస్తున్నారు. అయితే ఆ పార్టీలో ఇటీవలి పరిణామాలు, నేతల మధ్య ఐక్యత లేకపోవడం పార్టీకి ఇబ్బందిగా మారే అవకాశం ఉంది.ఇక మరో ప్రతిపక్ష పార్టీ అయిన బీజేపీకి గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా పట్టు లేదు. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో మాత్రంమే కాస్త పట్టు ఉంది. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో బీజేపీకి పెద్దగా బలం, క్యాడర్ లేవు. అయితే ఇదే సమయంలో పట్టణాల్లో బీజేపీకి యూత్ ఫాలోయింగ్ ఎక్కువ. యువ ఓటర్లు, హిందువులు బీజేపీ వెంటే ఉంటున్నారు. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో ఈసారి మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంది. పంచాయతీ ఎన్నికల్లోనూ గతంకన్నా మెరుగైన ఫలితాలు సాధించాలని కమలనాథులు భావిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ గణన చేపట్టింది. దీని ఆధారంగా వార్డుల విభజన చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ప్రణాళిక రూపొందిస్తోంది. అయితే ఈ అంశం కేంద్రం పరిధిలో ఉంటుంది. మరోవైపు రిజర్వేషన్లపై కోర్టులో కేసు ఉంది. ఈ తరుణంలో వార్డుల విభజనకు ఆటంకం కలుగనుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు ఇవ్వాలని భావిస్తోంది. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు నిర్దేశిత రిజర్వేషన్లు సరైన రీతిలో అమలు కావడం ద్వారా సమాజంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం లభించనుంది.తెలంగాణ హైకోర్టు తీర్పు స్థానిక సంస్థల ఎన్నికలను వేగవంతం చేయడమే కాక, ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడంలో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఈ ఆదేశాలను సకాలంలో అమలు చేయడం ద్వారా స్థానిక పాలనా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత ఉంది. ఈ ప్రక్రియ సమర్థవంతంగా, పారదర్శకంగా జరిగితే, తెలంగాణలో స్థానిక సంస్థలు మరింత శక్తివంతంగా పనిచేసే అవకాశం ఉంది.

## భూపాలపల్లిలో డ్రగ్స్ అవగాహనా ర్యాలీ

జయశంకర్ భూపాలపల్లి

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. భూపాలపల్లి లోని అంబేద్కర్ స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులతో ర్యాలీ గా అధికారులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, కోర్టు న్యాయమూర్తులు, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## జైనథ్ లో ఇళ్లలోకి వర్షపునీరు.. బాధితుల ఆందోళన

ఆదిలాబాద్

జైనథ్ మండల కేంద్రంలో బుధవారం రాత్రి నుంచి ఏకధాటిగా వర్షం కురుస్తోంది. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఎత్తు పెంచడంతో వర్షపునీరు ఇళ్లలోకి చేరింది. దీంతో బాధితులు గురువారం ఉదయం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వర్షపు నీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

## ప్రైవేటు బస్సు బోల్తా 30 మందికి గాయాలు

నాగర్ కర్నూల్

అమ్రాబాద్ మండలం దోమలపెంట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రవేట్ ఆర్టీసీ బస్సు బోల్తా పడ్డది.... అందులో ప్రైస్ ని ఇస్తున్న ముగ్గు 30 మందికి గాయాల పాలయ్యారు... గాయపడ్డ అందరిని కర్నూలు జిల్లా సున్నిపెంట ప్రభుత్వాసుపత్రికి తరలించారు... జనగామ నుంచి శ్రీశైలం వెళ్తున్న ప్రైవేట్ టూరిస్ట్ బస్సు టూ08జం2329 నంబర్ గల టూరిస్ట్ బస్సు అదుపుతప్పి బ్రేకులు ఫెయిల్ అయి కొండను ఢీ కొట్టడంతో బోల్తా పడి ప్రమాదం జరిగింది...

## రైలు పట్టాలపై కారు నడిపిన యువతి పలు రైళ్లకు అంతరాయం

శంకర్ పల్లి

నాగుల పల్లి నుండి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నడుపుతూ యువతీ హల్ చల్ చేసింది. నాగులపల్లిలో స్థానికులు గమనించి కారు ను అడ్డుకున్నప్పటికీ పట్టాలపై వేగంగా కారు నడుపుతూ హల్చల్ చేసింది. గమనించిన రైలు పైలెట్ ట్రైన్ ను నిలిపివేశాడు. ఈ నేపథ్యంలో పట్టాలపై మార్గమధ్యంలో పలు రైళ్లు ఆగిపోయాయి. గంటల తరబడి రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న శంకరపల్లి పోలీసులు యువతి ని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

## ఆ యువతికి మతిస్థిమితం లేదు

చేవెళ్ల

శంకర్ పల్లి రైల్వే ట్రాక్ పై కారుతో హల్ చల్ చేసిన యువతి లక్నో కు చెందిన రబిక సోనీ గా గుర్తించారు. మతిస్థిమితం లేనిది నిర్ధారించారు. రబిక ను 108 వాహనంలో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి శంకర్ పల్లి పోలీసులు తీసుకువచ్చారు. యువతి పోలీసు నుండి తప్పించుకోవడానికి ట్రై చేసింది.

## బల్కంపేట అమ్మావారి కళ్యాణం ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానం

హైదరాబాద్

బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణానికి రావాలంటూ మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఆహ్వానాన్ని అందజేశారు. ఈ మేరకు గురువారం వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఆలయ అధికారులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, ఆలయ ట్రస్టీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఇూ మహేందర్ గౌడ్, సూపరింటెండెంట్ హైమావతి, అమీర్ పేట డివిజన్ ఃఖీూ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, బలరాం, వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా? పదిహేనుమంది కార్మికులకు గాయాలు

నెల్లూరుసైదాపురం మండలం కలిచేడు వద్ద కూలీల తో వెళుతున్న ఆటో బోల్తా పడింది. ఘటనలో పదిహేనుమంది మైనింగ్ కార్మికులకు గాయాలు అయ్యాయి. సైదాపురం మండలం అనంతమడుగు నుండి పొదలకూరు మండలం కొనగలూరుకు కూలీలు వెళుతున్నారు. ఆటో కలిచేడు మసీదు వద్ద అదుపుతప్పి తూము లోకి వెళ్ళి బోల్తా పడింది. క్షతగాత్రుల్లో ఇద్దరు మగవారికి ఓ మహిళ కు తీవ్ర గాయాలు అయ్యాయి.

# ఇంద్రకీలాద్రిలో ఘనంగా అమ్మవారికి సారె సమర్పణ

విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారికి తొలి సారె ను ఈవో శినానాయక్ దంపతులు సమర్పించారు. మేలతాళలతో మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి సారే సమర్పణ జరిగింది. పసుపు కుంకుమ పువ్వులు, గాజులు, చలిమిడి గోరింటాకు అమ్మవారికి శేష వస్త్రాలను ఈవో సమర్పించారు. ఈవో మాట్లాడుతూ తమ చేతులు మీదగా సారె సమర్పించడం సంతోషంగా ఉందని అన్నారు. ఆషాడ మాసంలో అమ్మవారిని తమ పుట్టింటికి రమ్మని వేడుకుంటూ సారె సమర్పణ చేసాం. ఆషాడ మాసం నెల రోజులపాటు అంగరంగ వైభవంగా సారే సమర్పణ కార్యక్రమాలు జరుగుతాయి. తెలంగాణ నుండి అమ్మవారికి 29వ తేదీన బంగారు బొనాం సమర్పణ వుంటుంది. ఈ ఆషాడ మాసంలోనే అమ్మవారికి శాఖాంబరి ఉత్సవాలు జరుగుతాయని అన్నారు.

# సిటీలో రాకాసీ చేపలే

హైదరాబాద్, జూన్ 26,

హైదరాబాద్ వాసులు ఇప్పుడు చేపల గురించే ఆలోచిస్తూ భయపడుతున్నారు. తినడానికి కాదు.. చూస్తేనే వెన్నులో జలదరింపు రాకుండా ఉండటం లేదు. చెరువుల మధ్యే జీవితం గడిపే మత్స్యకారులే ఇప్పుడు వల వేసేటపుడు వెనుకడుగు వేస్తున్నారు. ఎందుకంటే వలలో పడేది మనకు ఉపయోగపడే చేపలు కాదు.. ఏకంగా 'రాకాసి' చేపలే! ఎక్కడ చూసినా ఇవే.. వాటి పేరు చెబితేనే మిగతా చేపలు దూరంగా పారిపోతాయంట. శరీరానికి కంచు కవచంలా ఉన్న ఆకారంతో, పిల్లలు కాదు పెద్దవాళ్లకూ భయం వేసేలా ఉన్న ఆ చేపలు ఇప్పుడు హైదరాబాద్ చెరువుల్లో వేట మొదలుపెట్టాయి. అసలు ఈ చేపలను చూసి మత్స్యకారులే తట్టుకోలేక కాల్చేసే దాకా వెళ్లారంటే.. అసలు వ్యవహారం ఎంత తీవ్రమో మీరు ఊహించగలరు. అసలు విషయంలోకి వెళితే.. తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది జీవనోపాధిగా చేపల వేటను ఆధారంగా చేసుకుంటున్నారు. చెరువులు, నదులు, వాగులు ఇవన్నీ మన మత్స్యకారుల కడుపు నింపే జల వనరులు. కానీ తాజాగా హైదరాబాద్‌లోని చర్లపల్లి చెరువు వద్ద భయానక మాంసాహారి చేపల కలకలం నెలకొంది. మత్స్యకారులు వలలు వేసినప్పుడు టన్నుల కొద్దీ ఆర్మర్డ్ సెల్ఫిన్ క్యాట్ ఫిష్ అనే ఓ విచిత్రమైన చేపలే చిక్కుతున్నాయి. ఇవి సాధారణ చేపలు కావు. వీటిని డెవిల్ ఫిష్, లేక రాకాసి చేపలు అంటారు. ఇప్పుడు ఇవి ఇతర చేపలను నాశనం చేస్తూ తీవ్రంగా విస్తరిస్తున్నాయి. చర్లపల్లి చెరువు వంటి నీటి వనరుల్లో ఈ డెవిల్ ఫిష్ అనూహ్యంగా పెరిగిపోతుండడం, ఇతర జీవజాతుల కోసం ముప్పు సంకేతం. మత్స్యశాఖ అధికారులు దీన్ని ప్రాణాంతకంగా పేర్కొంటున్నారు. ఈ చేపలు లారీ కారిడ్ కుటుంబానికి చెందినవి. ఇవి ఇతర చేపల గుడ్లను, పిల్లలను తినేస్తూ పరిసరజలాల్లో ఏకంగా దేనినైనా తినే శక్తిని కలిగి ఉన్నాయి. ఒకసారి ఈ చేపలు చేరిన నీటిలో, మరెంత మంచి విత్తన చేపలు వేసినా అవి బతకలేవు. ఈ డెవిల్ ఫిష్ వాటిని తినేసి స్వయంగా పెరిగిపోతాయి. దీనివల్ల మిగిలిన సంప్రదాయ చేపల జాతులు అంతరించి పోతున్నాయని మత్స్యకారులు అంటున్నారు. వీటి అత్యాధునికమైన లక్షణం.. ఇవి తక్కువ ఆక్సిజన్ ఉన్న నీటిలో కూడా జీవించగలవు. అంతే కాదు, నీటికి బయటకు వచ్చినా, కొంత సమయం పాటు గాలిని నేరుగా పీల్చుకుంటూ బతికే శక్తి వీటిలో ఉంది. ఇది ఒక విధంగా చెరువుల టెర్మినేటర్ లా పనిచేస్తోంది. ఈ ప్రత్యేకతలే వీటిని మరింత ప్రమాదకరంగా మార్చాయి. చాలా మంది మత్స్యకారులు వలలు వేసిన ప్రతిసారీ ఈ చేపలే ఎక్కువగా పడుతుండటంతో, వారి ఆదాయ మార్గాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ చేపలు అసలు మన చెరువుల్లోకి ఎలా వచ్చాయి? అనేది మరో ఆసక్తికర ప్రశ్న. సమాచారం ప్రకారం, మొదట ఇవి అక్వేరియమ్ చేపలుగా బయట దేశాల నుంచి దిగుమతి అయ్యాయి. అప్పుడు పెద్దవవుతున్న కొద్దీ కొంతమంది వాటిని కాలువల్లోకి వదిలేశారు. అక్కడి నుంచి చిన్నకాలువల ద్వారా చెరువుల్లోకి ప్రవేశించాయి. ఇప్పుడు పరిస్థితి అదుపు తప్పే దిశగా సాగుతోంది. వీటిని ప్రభుత్వ వైపు నుంచి సరఫరా చేసిన మంచి విత్తన చేపలు తినేస్తుండటంతో ప్రభుత్వ పెట్టుబడులే నష్టమవుతున్నాయి. ఇదే విషయంపై మత్స్యకారులు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ వలల్లో మనకు అవసరమైన రొయ్యలు, బంగరు తీల, కొరమెన, తిలపియా వంటి చేపల బదులు ఇప్పుడు ఈ ఆక్రమణ చేపలే పడుతున్నాయని వాపోతున్నారు. బజార్లో ఇవి విలువ ఉండకపోవడంతో అమ్ముడుపోయే అవకాశాలు తక్కువ. పైగా ఇంట్లో తినే అలవాటు కూడా లేదు. దీంతో ఆ చేపలను రోడ్లపైకి తీసి కాల్చేస్తున్నారు, చంపేస్తున్నారు. ఇది చూస్తుంటే గుండెను కలిచివేసే దృశ్యం. కానీ మిగిలిన చేపల రక్షణకై ఇది తప్పనిసరి చర్యగా మారిందని వారి మాట. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ డెవిల్ ఫిష్ నాశనం చేసే విధానాన్ని పటిష్టంగా అర్థం చేసుకొని, వాటిని పూర్తిగా తొలగించే వ్యూహం రూపొందించాలి. అవసరమైతే శాస్త్రీయంగా తగిన మందులు, వ్యర్థజల నియంత్రణ చర్యలు చేపట్టాలి. మత్స్యకారులకు మార్గనిర్దేశం చేయాలి. ఒక వేళ ఇది నిర్లక్ష్యం చేస్తే, తెలంగాణ రాష్ట్రంలోని చాలా చెరువులు భవిష్యత్తులో చేపలేని నీటి బావులుగా మారే ప్రమాదం ఉందని కొందరి అభిప్రాయం. పర్యావరణం, జీవవైవిధ్యం, గ్రామీణ జీవనోపాధి.. ఇవన్నీ ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయి. ఒకటిపై ముప్పు వస్తే అన్నిటిపై ప్రభావం పడుతుంది. చర్లపల్లి చెరువు ఘటన ఇప్పటికైనా సైరన్ లా ప్రభుత్వానికి, పర్యావరణ నిపుణులకు హెచ్చరికలా ఉండాలి. మత్స్యకారులు లాంటివారు రోజూ జీవనోపాధికోసం చెరువులోకి వెళ్లి ఈ రాకాసి చేపల ముప్పుతో ఎదురైతే, వారి జీవితం నరకంగా మారిపోతుంది. మొత్తానికి, చెరువుల్లోకే చొచ్చుకుపోయిన ఈ డెవిల్ ఫిష్ అన్నిటికంటే ముందుగా మన తెలివిని పరీక్షిస్తున్నాయి. మనం శాస్త్రీయంగా స్పందిస్తే తప్ప, భవిష్యత్తులో మన పిల్లలు చేపలంటే ఫోటోలే చూస్తారు తప్ప చెరువుల్లో కాదు. అందుకే ఈ రాకాసి చేపలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు. మొత్తం మీద హైదరాబాద్ నగరాన్ని రాకాసి చేపలు భయపెడుతున్నాయని ఒక్క మాటలో చెప్పవచ్చని మత్స్యకారుల మాట

# పార్టీలకు జూబ్లీ పరీక్ష

హైదరాబాద్, జూన్ 26,

తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో తరచూ ఉప ఎన్నికలు వచ్చేవి. బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉద్యమ సమయంలో రాజీనామా చేసేవారు. అయితే ప్రస్తుతం ఉప ఎన్నికలు సిట్టింగ్ ప్రతినిధులు మరణించడంతో వస్తున్నాయి. గతేడాది కంటోన్మెంట్ స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి. ఇది బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. కానీ కాంగ్రెస్ గెలిచింది. ఇక త్వరలో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇది కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానమే. ఈ స్థానంలో ఎవరు గెలుస్తారనేది ఉత్కంఠగా మారింది. తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్రవ్యాప్త దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఈ ఉప ఎన్నిక, ప్రధాన పార్టీల మధ్య ప్రతిష్టాత్మక పోరుగా మారింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలను సిద్ధం చేస్తుండగా, తాజా సర్వే ఫలితాలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఎంఐఎం పాత్ర, అభ్యర్థుల ఎంపిక, సామాజిక సమీకరణాలు ఈ ఎన్నిక ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశాలుగా మారాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రధాన పార్టీలకు కీలక పరీక్షగా మారింది. కాంగ్రెస్ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సీటును గెలుచుకోవాలని గట్టి పట్టుదలతో ఉంది. 2023 ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక్క సీటు కూడా గెలవలేని కాంగ్రెస్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం సాధించి ఊపు మీద ఉంది. ఈ ఊపును జూబ్లీహిల్స్‌లో కొనసాగించాలని భావిస్తోంది. రేవంత్ రెడ్డి, అభ్యర్థి ఎంపికను హైకమాండ్‌కు వదిలేస్తూ, నాయకులు స్వయంగా ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేశారు. అయితే, కాంగ్రెస్ నుంచి మాజీ క్రికెటర్ మహ్మద్ అజహరుద్దీన్ తానే పోటీ చేస్తానని ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది.

? మరోవైపు, బీఆర్ఎస్‌కు ఈ సీటు సిట్టింగ్ స్థానం కావడంతో దాన్ని నిలబెట్టుకోవడం ప్రతిష్మాత్మకంగా మారింది. పార్టీ నుంచి రెండుసార్లు విజయం సాధించిన మాగంటి గోపీనాథ్ కుటుంబానికి టికెట్ ఇవ్వాలని భావిస్తోంది. గోపీనాథ్ సతీమణి సునీతను బరిలోకి దింపే ఆలోచనలో ఉన్నప్పటికీ, ఆమె సమ్మతం కోసం వేచి చూస్తోంది. ప్రత్యామ్నాయంగా, విష్ణువర్ధన్‌రెడ్డి పేరు కూడా పరిశీలనలో ఉంది. సర్వేల ద్వారా నియోజకవర్గ ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది.

? బీజేపీ కూడా ఈ ఎన్నికను తేలిగ్గా తీసుకోవడం లేదు. టీడీపీ, జనసేనతో కలిసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపాలని భావిస్తోంది. ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త పేరు అభ్యర్థిగా వినిపిస్తుండడం గమనార్హం. ఈ మూడు పార్టీలు సర్వేలు నిర్వహిస్తూ, నియోజకవర్గంలో తమ అవకాశాలను అంచనా వేస్తున్నాయి. తాజా సర్వే ఫలితాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఏ పార్టీకి ఏకపక్ష ఆధిపత్యం లేదని స్పష్టం చేస్తున్నాయి. బీఆర్ఎస్‌కు మాగంటి గోపీనాథ్ కుటుంబంపై సానుభూతి ఉన్నప్పటికీ, గెలుపు హామీ కాదని సర్వేలు సూచిస్తున్నాయి. సునీత బరిలోకి దిగితే బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, ఆమె నిర్ణయం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, అధికార పార్టీకి విజయావకాశాలు గణనీయంగా పెరుగుతాయని సర్వేలు తెలిపాయి. ఎంఐఎం స్వతంత్రంగా పోటీ చేస్తే, ఓట్ల చీలిక బీఆర్ఎస్‌కు కలిసిరావచ్చని కొన్ని నివేదికలు అంచనా వేస్తున్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సామాజిక సమీకరణాలు, ముఖ్యంగా మైనారిటీ ఓట్లు, ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశంగా మారాయి. ఎంఐఎం పోటీ చేస్తుందా లేదా ఏ పార్టీకి మద్దతు ఇస్తుందనేది ఇంకా అస్పష్టంగా ఉంది. కాంగ్రెస్, ఎంఐఎం నాయకత్వంతో చర్చలు జరుపుతూ, వారి మద్దతును రాబట్టే ప్రయత్నంలో ఉంది. ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, నియోజకవర్గంలోని మైనారిటీ ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మళ్లే అవకాశం ఉంది. అదే సమయంలో, ఎంఐఎం స్వతంత్ర అభ్యర్థిని నిలబెడితే, ఓట్ల చీలిక బీఆర్ఎస్‌కు ప్రయోజనం చేకూర్చవచ్చు. అభ్యర్థుల ఎంపిక ఈ ఎన్నికలో నిర్ణాయక పాత్ర పోషిస్తుంది. బీఆర్ఎస్ మాగంటి కుటుంబంపై ఆధారపడుతుండగా, కాంగ్రెస్‌లో అజహరుద్దీన్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ, హైకమాండ్ నిర్ణయం కోసం నాయకులు ఎదురుచూస్తున్నారు. బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా ఒక పారిశ్రామికవేత్తను బరిలోకి దింపే అవకాశం ఉంది, ఇది నియోజకవర్గంలో కొత్త డైనమిక్స్‌ను తీసుకురావచ్చు. సర్వేల ప్రకారం, స్థానిక సమస్యలపై పట్టు, అభ్యర్థి బలం, పార్టీ వ్యూహం ఫలితాన్ని నిర్ణయిస్తాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక ఘట్టంగా మారింది. బీఆర్ఎస్‌కు సిట్టింగ్ సీటును కాపాడుకోవడం, కాంగ్రెస్‌కు అధికార బలంతో సీటును గెలుచుకోవడం, బీజేపీకి మిత్రపక్షాలతో కొత్త ఒరవడి సృష్టించడం ప్రతిష్మాత్మకంగా మారాయి. ఎంఐఎం పాత్ర, సామాజిక సమీకరణాలు, అభ్యర్థుల ఎంపిక ఫలితాన్ని శాసిస్తాయి. అక్టోబర్‌లో ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి సబ్బులకోసం ఎగబడ్డ జనాలు

మంచిర్యాల:

ఇల్లు కాలి ఒక్కడు ఏడిస్తే... ఇంట్లో ఉన్నది దోచుకెళ్ళడానికి ఏం లేకపాయే అని ఏడ్చినట్టు ఉంది కొందరి తీరు... మంచిర్యాల జిల్లాలో కొందరి వ్యవహారం ఇలాంటి సామెత లాగే నే అనిపిస్తుంది... మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మున్సిపాలిటి పరిధిలోని ఇటిక్యాల సమీపంలో జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. మరికొందరికి గాయాలు అయ్యాయి. ఎదురెదురుగా ఢీకొన్న లారీలు నుజ్జు నుజ్జు అయ్యాయి. అయితే ఇందులో ఒక లారీ సంతూరు సబ్బుల లోడ్ తో వెళ్తున్న లారీ ప్రమాదానికి గురయ్యింది. దీంతో సబ్బులు బయట పడ్డాయి, ఇదే అదునుగా భావించిన జనం ఎగబడి దొరికిన సబ్బులను దొరికినట్టు సంచుల్లో నింపుకుని వెళ్లారు, ప్రమాదం జరిగిందనే మానవత్వాన్ని మరిచి దొంగతనానికి పాల్పడిన తీరుపై పలువురు ముక్కున వేలేసుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని, మృతి చెందిన డ్రైవర్ మృత దేహాన్ని లక్షెట్టి పేట ప్రభుత్వాసుపత్రీ కి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు..

## ఏలూరు సబ్ జైలు ముదు మహిళ ఆత్మహత్యాయత్నం

ఏలూరు

ఏలూరు సబ్ జైలు వద్ద పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్యాయత్నం చేసింది. గత కొన్ని రోజుల క్రితం భర్త సోమేశ్వరరావు (32) వేధిస్తున్నాడని భార్య లావేటి మోహిని, ఏలూరు మహిళ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టింది. భర్తను అరెస్టు చేయడం లేదని మనస్థాపానికి గురై గురువారం ఉదయం ఏలూరు సబ్ జైల్ వద్ద మోహిని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. ఘటనలో తీవ్రంగా గాయపడిన బాధిత మహిళను 108 వాహనంలో ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్థల నేపథ్యంలో మోహిని ఓల్డ్ ఏజ్ హోం లో ఉంటోంది.

## టూరిజంకు అత్యంత ప్రధాన్యత ఇస్తోన్న కూటమి ప్రభుత్వం

### మంత్రి నిమ్మల రామానాయుడు

రాజమండ్రి

రాజమండ్రి లో జరిగిన అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

మంత్రి మాట్లాడుతూ తూర్పు పర్యాటకానికి సింహ ద్వారం గా ఉన్న రాజమహేంద్రవరం చారిత్రాత్మక వైభవాన్ని, ప్రపంచ వ్యాప్తం చేసేలా అఖండ గోదావరి ప్రాజెక్ట్ తీసుకురావడం శుభపరిణామమని అన్నారు.

2014 లో రాష్ట్ర విభజన కంటే, 2019-24 మధ్య 5 ఏళ్ళ పాలన వల్లే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగింది. రాష్ట్రాన్ని విధ్వంసం నుండి నిర్మాణం వైపు నడిపించే దిశ లో కూటమి ప్రభుత్వం టూరిజానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఉత్తరాంధ్ర విశాఖ అందాల తీరం నుండి, రాయలసీమ లోని గండికోట, ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పర్యాటక అందాలను, టెంపుల్ టూరిజాన్ని కలుపుతూ పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నాం. టూరిజాన్ని అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి పదం లోకి తీసుకెళ్లేలా, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కష్టానికి, ప్రధాని నరేంద్ర మోదీ సహకారానికి కృతజ్ఞతలని అన్నారు.

## గోదావరి జిల్లాల పర్యాటక కేంద్ర ప్రాజెక్టు ఈ అఖండ గోదావరి

### పర్యాటక కేంద్రంగా హేవలాక్ వంతెన మంత్రి కందుల దుర్గేష్

రాజమండ్రి

రూ.94.44 కోట్ల అంచనా వ్యయంతో అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగడం శుభ సందర్భంగా భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ బ్రిడ్జి, బ్రిడ్జిలంక, పుష్కర్ ఘాట్, కడియం నర్సరీలు, నిడదవోలు కోట సత్తెమ్మ దేవాలయం, గోదావరి కాలువను సర్క్యూట్ గా ఏర్పాటు చేయనున్నాం. అఖండ గోదావరి ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారు చేసుకొని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను న్యూఢిల్లీలో కలిశాం.. తొలి నుండిసంపూర్ణ సహకారం అందించి ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చారని అన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టుకు సహకరించినందుకు కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు. సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనల మేరకు ఈ ప్రాజెక్టును మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరవ చూపించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీలకు ధన్యవాదాలని అన్నారు. 127 ఏళ్ల క్రితం బ్రిటీష్ వారు నిర్మించిన హేవలాక్ వంతెనను సుందర పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. హేవలాక్ వంతెనను కొత్త రూపు తేవాలన్న ఆలోచనకు చాలా కాలంగా ప్రయత్నం జరుగుతున్నా కార్యరూపం దాల్చలేదు. ఈ ప్రయత్నాలను కార్యరూపంలోకి తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం వేస్తున్న తొలి మెట్టు అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమమని అన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి : టి యు సి ఐ రాష్ట్ర నాయకులు రమేష్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 26: గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నటువంటి గ్రామ పంచాయతీ వర్కర్ల జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట , టి యు సి ఐ రాష్ట్ర నాయకులు రమేష్ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ఆర్ రమేష్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ వర్కర్ల జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు పెంచి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల జీతాలు ఇవ్వాలని జీవో నెంబర్ 51 రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నరు. కాని ప్రభుత్వం దగ్గర నమోదైనది 5400 మంది నమోదు కాని సుమారు 13 వేల మంది ఉన్నారు, వారి సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు ఆందోళనలకు దారి తీయకుండా ఉండాలి అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600, 19500, 2250 చొప్పున మూడు కేటగిరీలుగా జీతాలు పెంచాలని 51వ జీవోలు రద్దు చేయాలని రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లో జీతాలు వేయాలని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు




పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ గ్రాటివిటీ డ్యూటీ చట్టాలు అమలు చేయాలని కార్మికుల సంఖ్యను పెంచాలని మురికి పనులు చేస్తున్న వర్కర్లకు ప్రతినెల శానిటేషన్ వస్తువులు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని జిల్లా పంచాయతీరాజ్ శాఖ వారిని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జయ ప్రకాష్ ,గ్రామపంచాయతీ వర్కర్లు కే. రాజు, కే. రమేష్, ఆర్.నరసింహులు,సిహెచ్. గంగరాజు,పి. రాజు, శ్యామల ,ఓ. రాజు,లింగం తదితరులు పాల్గొన్నారు.

# సేవాస్ఫూర్తితో జన్మదిన వేడుకలు

## - మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు,కార్మికులకు చీరలు పంపిణీ




గుమ్మడిదల, భారత శక్తి ప్రతినిధి, జూన్ 26 :సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోనీ ప్రాథమిక పాఠశాలలో మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతోన్న విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసి, గ్రామ పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. "మైత్రి ఫౌండేషన్ ద్వారా గతంలో గుమ్మడిదల మండల పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు, ప్రజలకు కార్మికులకు అవసరమైన విధంగా పలు కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు మా ఫౌండేషన్ కట్టుబడి ఉందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు ఎవరు బానిస కావొద్దు: మంత్రి సీతక్క



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 26 (భారత శక్తి) : యువతి యువకులు మత్తు పదార్థాలను వాడకుండా అన్నిచోట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలని, మత్తు పదార్థాలకు ఎవరు బానిస కావద్దని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి సమాజాన్ని డ్రగ్స్ భూతంలా పట్టి పీడిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో కొందరు అక్రమార్కులు వ్యాపారాత్మక ధోరణిలో పసి పిల్లలకు చాకోలెట్స్ రూపంలో డ్రగ్స్ ను అలవాటు చేయించి ఆ మత్తులోకి లాగేస్తుండటం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. దీన్ని సవాల్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహి%శీ%చడం జరుగుతుందని అన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటు కావడం వలన వారి నిండు భవిష్యత్తు చీకటిలోకి నెట్టివేయబడుతుందని అన్నారు. రాష్ట్రం లో కానీ, దేశంలో కానీ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధుల పై కూడా అత్యంత క్రూరంగా జరుగుతున్న లైంగిక దాడుల్లో డ్రగ్స్ తీసుకున్నవారే అధికంగా ఉంటున్నారని అన్నారు. ఈ పరిస్థితి నుండి బయట పడాలంటే చాలా కష్టమైన విషయం కాబట్టి, మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం తెలంగాణ ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తుందని, దీనిని విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువతి యువకులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాలు వాడకంలో దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వాడకం వలన జరిగే అనారోగ్య సమస్యలపై యువత అవగాహన సదస్సు నిర్వహించాలని సూచించారు. మత్తు పదార్థాల వలన జరిగే నష్టాలపై సంబంధిత శాఖల అధికారులు పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలలో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని మంత్రి అన్నారు.

: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు అనే ఆలోచనతో యువత ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ పరిస్థితులను అవగాహన చేసుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మంచి జీవితాన్ని కొనసాగించడానికి చెడు వ్యసనాలకు బానిస కావద్దని సూచించారు. యువతే దేశ భవిష్యత్తు అని, మీ తల్లి తండ్రులు మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని, ఉన్నత చదువులు చదివి ఉ న్నతబుద్యోగాలు సాధించి కుటుంబానికి, ఈ దేశానికి గొప్ప ఆస్తిగా ఎదగాలని సూచించారు

: జిల్లా ఎస్ పి శబరీష్ మాట్లాడుతూ

అందరం కలిసి డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాడాలని సందేశం ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. డ్రగ్స్ అంటే గంజాయి మాత్రమే కాదని సిగరెట్, గుట్కా, జర్దా అది ఏ రూపంలో ఉన్నా డ్రగ్స్ గానే భావించాలని తెలిపారు. కంట్రోల్ గా డ్రగ్స్ తీసుకుంటున్నాం అనుకునే వాళ్ళు కూడా వాటికి అలవాటైతే వారే డ్రగ్స్ కంట్రోల్ లోకి వెళ్తారని అన్నారు. ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వాటిని కొనుక్కోనే కోసం దొంగతనాలకు అలవాటు అయ్యే పరిస్థితి వస్తుందని అన్నారు. చదువుల్లో టాపర్ గా ఉండి ఎంతో గొప్ప స్థానానికి వెళ్తార అని అనుకున్న వాళ్ళు కూడా ఊహించని స్థాయికి దిగజారి పోవడం జరుగుతుందని తెలిపారు. టీచర్లు, తల్లి తండ్రులు తమ పిల్లల చదువులపై దృష్టి పెట్టాలని, వారి క్రమశిక్షణ, ప్రవర్తన లో ఏవిధమైన మార్పులు గమనించినా తగిన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ నిర్మూలనలో పోలీస్ శాఖ చేస్తున్న యజ్ఞం లో భాగస్వామ్యం కావాలని ప్రజలను కోరారు.అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందించారు.

అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్, ఎస్ పి ల తో కలిసి జెండా ఊపి ఈ డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీని ప్రారంభించగా జిల్లాలోని వివిధ ప్రాంతలనుండి దాదాపు 15 వందల మంది యువత, విద్యార్థినీ, విద్యార్థులు తంగేడు నుండి డి ఎల్ ఆర్ ఫంకన్ హాల్ వరకు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు ఎస్ పి సదానందం, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, సంబంధిత అధికారులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాచారెడ్డి లో శ్రీ వీర హనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 26: మాచారెడ్డిలో శ్రీ వీర హనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఏఐసీసీ సెక్రెటరీ విష్ణు నాథన్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మాచారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ వీర హనుమాన్ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్ అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు.శ్రీ వీరహనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా శెణిశెట్టి రాజమౌళి, డైరెక్టర్లుగా ఎ.రాజేశం,భూక్య శాంతి, సత్యనారాయణ,టి. దేవయ్య గార్లతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ,వీరహనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయం చాలా పురాతన మైనది, మహిమలు గలదని అన్నారు.నాకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన స్వామివారు,ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని స్వామి వారి కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కోరికలు కోరుకున్న వారికి కోరికలు నెరవేరుతాయని, ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు.ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి : బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ మందమరి,





జూన్ 26 (భారత శక్తి): మందమర్రిలో మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప లక్ష్యంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని బెల్లంపల్లి ఏసీపీ శ్రీ రవి కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, మందమర్రి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలో మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీని గురువారం ఘనంగా నిర్వహించారు.

ఈ ర్యాలీని ఏసీపీ రవి కుమార్ ప్రారంభించారు.మందమర్రి సింగరేణి గ్రౌండ్ నుండి మార్కెట్ మీదుగా సాగిన ఈ భారీ ర్యాలీలో సింగరేణి మందమర్రి జీఎం దేవేందర్, ఇతర సింగరేణి అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, యువత, రాజకీయ నాయకులు, మహిళలు, పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మత్తుకు బానిసలై బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకండి వంటి నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలలో చైతన్యం నింపారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ప్రతిజ్ఞ చేసి, "యాంటీ డ్రగ్ సోల్జర్స్"గా సంతకాలు చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ శ్రీ రవి కుమార్ మాట్లాడుతూ, "దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది.

అలాంటి యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై పురోగతికి, ఉజ్వల భవిష్యత్తుకు స్వయంగా అవరోధాలు సృష్టించుకోవద్దు. సమాజం నుండి మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి. పోలీస్ శాఖ గంజాయి వంటి మత్తుపదార్థాల అమ్మకం వాడకంపై కఠినంగా వ్యవహరిస్తుంది, అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఎస్ఐలు, సింగరేణి పర్సనల్ మేనేజర్, ఎస్ఓ టూ జీఎం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కామారెడ్డి వైద్య కళాశాల సౌకర్యాలను పర్యవేక్షించిన మెడికల్ కాలేజ్ మానిటరింగ్ కమిటీ బృందం

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 26: కామారెడ్డి వైద్య కళాశాలలో మెడికల్ కాలేజ్ మానిటరింగ్ కమిటీ బృందం (ఎమ్ సి ఎమ్ సి) పర్యావేక్షణ చేసి ప్రస్తుతం ఉంటున్న కళాశాల సౌకర్యాలను పర్యవేక్షించి అలగే నిర్మాణంలో ఉన్నా కాలేజీ బిల్డింగ్, హాస్టల్స్ బిల్డింగ్లను త్వరగా పూర్తి చేసి అప్పగించాల్సిన మానిటర్ కమిటీ సూచించడం జరిగింది. తరువాత ప్రభుత్వ ఆసుపత్రిని తనికీ చేసి లోట్పాట్లను పభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని సూచించారు. ఈ ప్రక్రియలో డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ %ద% ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ, జిల్లా కలెక్టర్ కామారెడ్డి, అడిషనల్ కలెక్టర్ కామారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంధి పాల్గొన్నారు.



# రైతుపై కిరాయి గుండాల దాడి.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 26:నిర్మల్ జిల్లా కుబీర్ లో రైతుపై కిరాయి గుండాల దాడి కి పాల్పడిన ఘటన రంజని తాండలో చోటుచేసుకుంది. రైతు వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం రజిని గ్రామానికి చెందిన దేవేందర్ మహారాష్ట్ర నుండి కిరాయి గుండాలను తీసుకువచ్చి చేను విషయంలో చేనులో చదును చేస్తుంటే ఎందుకు ఇలా చేస్తున్నారు అని ప్రశ్నించగా కిరాయి గుండాలు మరణ ఆయుధాలతో దాడికి దిగారన్నారు. వెంకటేష్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించామన్నారు. వెంకటేష్ మాట్లాడుతూ దేవేందర్ పై మరియు దాడికి దిగిన కిరాయి గుండాలపై చట్టపరంగా చర్య తీసుకోవాలని అధికారులను వెంకటేష్ కోరారు.



# పద్మశ్రీ అవార్డు అందుకున్న మంద కృష్ణ మాదిగ



పటాన్చెరు, జూన్ 26 (భారత శక్తి: మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్బంగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ తో %ాఎతీజూం% రాష్ట్ర నాయకులు సుదర్శన్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్, మరియు సంగారెడ్డి జిల్లా %వీ=ూ% నాయకులు పి.వెంకటేష్,కృష్ణ, గీత, అబ్రహం మాదిగ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారిని వారీ నివాసంలో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో -కుర్మ మహేందర్, ఉదయ్ కుమార్. ఎం లింగం. శంషాబాద్ రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి లక్ష 50 వేల రూపాయల విరాళం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్



రామచంద్రాపురం, జూన్ 26(భారత శక్తి): దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతోపాటు పురాతన ఆలయాలను జీర్ణోధారణ చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నిర్మాణానికి పటాన్చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ కమిటీ ప్రతినిధులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఒక లక్ష 50 వేల రూపాయల సొంత నిధులను విరాళంగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్ పరిధిలో సొంత నిధులతో ఆలయాలు నిర్మించడంతోపాటు ప్రతి ఒక్కరిలో పరమత సహనం పెంపొందించేలా మసీదులు, ఆశిరా?నాలు, చర్చీలు నిర్మించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, ఆలయ కమిటీ ప్రతినిధి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

## -మత్తు పదార్థాలు నిరోధక ర్యాలీ ని ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ





సంగారెడ్డి, జూన్ 26 (భారత శక్తి ):విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ లో పోలీసు, శాఖల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ లు జెండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా కలెక్టర్ ర్యాలీని నిర్దేశించి మాట్లాడారు . మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఎన్నో రకాల సమస్యలు మాదకద్రవ్యాల వాడకం , అమ్మకాల వ్యాప్తిని నిరోధిం చేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వాడకం, అమ్మకం పూర్తిగా లేకుండా చేయడం కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. చెడు వ్యసనాల బారిన పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఈ సందర్భంగా విద్యార్థులకు యువతకు సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ,కీలక ప్రాంతాలలో చెక్ పోస్టులను పటిష్టం చేస్తున్నట్లు నిఘా విభాగాన్ని అప్రమత్తం చేసి మాదకద్రవ్యాల రవాణా అమ్మకాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ కలెక్టరేట్ నుండి సంగారెడ్డి ఐ బి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో లో అదుపు కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఎస్పీ సంజీవ్ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు లలిత కుమారి, డి ఇ ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ,వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల కార్యాచరణలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం ప్రారంభం



అమీన్ పూర్, జూన్ 26 (భారత శక్తి): పర్యావరణ పరిరక్షణ దిశగా ఓ కీలక అడుగుగా, తెలంగాణ రాష్ట్ర కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ చేపట్టిన 100 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా అమీన్పూర్ పురపాలక సంఘం ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది.

పురపాలక అధికారుల సూచనలతో, ఈ కార్యక్రమం అమీన్పూర్ పట్టణ పరిమితుల్లో నిర్వహించబడుతోంది. ఇందులో ఒకసారి వాడేసే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం మరియు పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడంపై దృష్టి కేంద్రీకరించారు. మాంసం మరియు చేపల దుకాణాలపై ప్రత్యేక డ్రైవ్

ఈ ప్రచారంలో భాగంగా చికెన్, మటన్, చేపల విక్రేతలు టార్గెట్ చేయబడ్డారు. వారికి ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించవద్దని స్పష్టంగా తెలియజేయడమేగాక, గ్రాహకులు తమ స్వంత టిఫిన్ బాక్సులు, గుడ్డ సంచులు లేదా ఆర్గానిక్ కవర్లు తీసుకురావాలని సూచించాలి అని చెప్పారు.ప్లాస్టిక్ కాలుష్యం మన ఆరోగ్యం, పర్యావరణానికి పెద్ద ప్రమాదం. ఒకసారి వాడే ప్లాస్టిక్‌ను తొలగించడం కోసం కఠిన చర్యలు తీసుకుంటాం” అని ఒక పురపాలక అధికారి తెలిపారు. చట్టపరమైన చర్యలు %డ% వర్తించు సెక్షన్లు ప్లాస్టిక్ నిషేధం ఉల్లంఘించే వారిపై తెలంగాణ మునిసిపాలిటీ చట్టం, 2019 ప్రకారం చర్యలు తీసుకుంటారు. వాటిలో: పెనాల్టీలు మరియు నోటీసులు

సెక్షన్ 162: కాలుష్య నియంత్రణ

సెక్షన్ 246: సాధారణ శిక్షణ ప్రక్రియలు

వ్యాపార లైసెన్స్ రద్దు లేదా నిలిపివేత %-

%సెక్షన్ 264 ప్రకారం లైసెన్సు నిబంధనలు ఉల్లంఘించినట్లయితే,అవాంఛిత ప్లాస్టిక్ వస్తువుల స్వాధీనం.పునఃరావృతంగా నిబంధనలు ఉల్లంఘించినవారిపై ప్లాస్టిక్ వస్తువుల స్వాధీనం, అధిక జరిమానాలు, మరియు లైసెన్స్ రద్దు వంటి కఠిన చర్యలు తీసుకుంటారు.

గట్టి తనిఖీలు మరియు నిబంధనల అమలు:

పట్టణ పరిధిలోని మార్కెట్లపై పురపాలక తనిఖీ బృందాలు నిరంతరంగా పర్యవేక్షణ కొనసాగిస్తాయి. నిబంధనలు పాటించని దుకాణదారులకు నోటీసులు, జరిమానాలు విధించబడతాయి. పునరావృతంగా తప్పులు చేస్తే లైసెన్స్ రద్దు సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.ఈ ప్రచారం తెలంగాణ రాష్ట్ర కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ చేపట్టిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా సాగుతోంది. దీని ప్రధాన లక్ష్యం శుభ్రత, నిలకడైన మిగులు నిర్వహణ విధానం, పౌరులలో బాధ్యతాబోధ కల్పించడమే.నివాసితులు మరియు వ్యాపారులు తమ తమ విధులు నిర్వర్తిస్తూ, పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవాలని, అమీన్పూర్‌ను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పురపాలక అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కామారెడ్డి నియోజకవర్గంలోని మాచారెడ్డి మండల కేంద్రం లో కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 26: కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మాచారెడ్డి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,ఏఐసీసీ సెక్రటరీ విష్ణు నాథన్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్, అబ్జర్వేర్ లు కత్తి వెంకటస్వామి, సత్యనారాయణ గౌడ్, వేణుగోపాల్ యాదవ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు.9 రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా అందించి రికార్డు సాధించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం,ఇల్లు లేని నిరుపేదలకు నియోజకవర్గానికి 3500 ఇంద్రమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం,పెద్దలు తినే సన్న బియ్యం పేదలకు అందించి వారికి కడుపు నింపుతున్న ప్రభుత్వం, బిజెపి వాళ్లు కేంద్ర ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు.బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారో చెప్పాలన్నారు.ఈరోజు బీజేపీ రాష్టానికి చేసిందేమీ లేదు, ప్రజలను రెచ్చగొట్టి అధికారం లోకి రావాలని చూస్తుంది తప్ప ప్రజలకోసం పనిచేయడం లేదు,చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టి రాబోయే స్థానిక ఎన్నికల్లో కొత్త పాత నాయకులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్ళాలి,ఇన్ని రోజులు కార్యకర్తలు మన గెలుపు కోసం కష్టపడ్డారు. ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది వారికోసం పనిచేసి వారిని గెలిపించి నాయకులుగా తీర్చిదిద్దుతాం అన్నారు.అందరూ పార్టీ సమావేశాలు తప్పకుండా రావాలి.ఏఐసీసీ ఆదేశాలు మేరకు గ్రామ,మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలి,కార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే మా లక్ష్యం,భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నాము.కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారని అన్నారు. ఏఐసీసీ సెక్రెటరీ విష్ణు నాథన్ మాట్లాడుతూ,ఈరోజు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు.మోడీ గుజరాత్ రాష్ట్రం దేశము లోనే రోల్ మోడల్ గా చేస్తా అన్నారు,చేయలేదు.అదే రేవంత్ రెడ్డి దేశంలోనే తెలంగాణా ను రోల్ మోడల్ గా చేసి చూపించారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నో సంస్కరణలు చేశారు. సోనియా గాంధీ





నాయకత్వంలో ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చారు.ఆహార భద్రత కార్డు తీసుకువచ్చి పేదలను ఆదుకున్నారు. గిరిజనులకు దళితులకు భూములు అందించారు. దేశవ్యాప్తంగా 71 వేల కోట్ల రుణమాఫీ అందించారు. రైతులకు చేనేత కార్మికులకు కూడా దేశవ్యాప్తంగా 5000 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారు. బిజెపి ప్రభుత్వంలో రైతులపై నల్ల చట్టాలు తీసుకొచ్చి 700 మంది ప్రాణాలు తీసుకున్నారు.కుల మతాల మధ్య చిచ్చులు పెట్టి రెచ్చగొట్టి అధికారం రావడం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు,ప్రజలు అన్ని గమనించారు, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పుంజుకొని అధికారంలోకి వస్తుంది అన్నారు.జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమము గ్రామ గ్రామాన తీసుకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంకా గట్టిగా ప్రజల్లోకి తీసుకుపోవాలి అన్నారు. ఎం పి సురేష్ షెట్కర్ మాట్లాడుతూ,ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలి.యంత్రాంగంలో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.చిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాము,కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాం,మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయి,పార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచ్చేది ఎవరు,రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉండాలి.కావున మనలో మనం కలిసి ఉండాలి,పాత కొత్త అనే తేడా ఉండకూడదు, పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉంది,ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి పనిచేశారో వారిని గుర్తించి వారికి పదవులు ఇస్తాం,క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు,మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాలలకు భూమి కేటాయింపులు చేయండి :జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్‌చెరు, జూన్ 26 (భారత శక్తి) :పటాన్‌చెరు నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సాయంత్రం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇటీవల 200 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. స్కూల్ ఏర్పాటు కోసం పటాన్చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 69లో 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తోపాటు పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత భవనం కోసం ఇదే సర్వే నంబర్ లో భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పాలిటెక్నిక్ కళాశాల తరగతుల కోసం తాత్కాలిక ప్రాతిపదికన పటాన్చెరు పట్టణంలోని



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడంతో భూమి కేటాయించిన వెంటనే పనులు ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవంలో బాగంగా డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి : జిల్లా కలెక్టర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 26: అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ జేండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, కామారెడ్డి జిల్లా ఉన్నత అధికారులు అందరూ, వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు ర్యాలీ లో పాల్గొన్నారు.డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హితవు పలికారు.గురువారం జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్, మద్య నిషేధ మరియు ఆబ్కారీ శాఖ సమన్వయంతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్,జిల్లా జడ్జి వరప్రసాద్, సివిల్ జడ్జి శ్రీమతి నాగరాని , అదనపు ఎస్పీ నరసింహా రెడ్డి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి , జిల్లా మద్య నిషేద, ఆబ్కారీ అధికారి బి.హనుమంతరావు, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, కామారెడ్డి ఆర్ డి ఓ వీణ, కామారెడ్డి డిఇఓ రాజు, కామారెడ్డి తాసిల్దార్ జనార్దన్ జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో కలిసి సిఎస్ఐ చర్చి నుండి కళాభారతి ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, పోలిస్ సిబ్బంది ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా సిఎస్ఐ చర్చి నుండి కళాభారతి ఆడిటోరియం వరకు డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఉత్సాహభరితంగా కొనసాగింది.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మత్తు పదార్థాలు సేవించడం వల్ల మనుషులు విచక్షణ కోల్పోయి అనేక నేరాలు చేస్తున్నారని , అనేక కేసులు మత్తు పదార్థాల వలన నమోదు అవుతున్నాయని తెలిపారు.నేటి యువతరం డ్రగ్స్ వాడం, ఇతరులను వాడనీయం, అనే నానుడితో ముందుకు పోతూ మత్తు పదార్థాలు సేవించిన వారి వివరాలు తెలిస్తే 1908 సమాచారం అందించాలని , సైబర్ నేరాలు అరికట్టేందుకు (1930) సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా యువతకు పలు సూచనలు సలహాలు అందించారు.ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి వరప్రసాద్ మాట్లాడుతూ, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తే మా దృష్టికి తీసుకునిరావలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్,1908, 1933,1446, లకు కాల్ చేసి సమాచారం ఇవ్వమని పేర్కొన్నారు.తదనంతరం గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు,జిల్లా సంక్షేమ శాఖ అధికారులు విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జాబ్ మేళా నిర్వహణ : జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

## అపోలో ఫార్మసీ లో 100, భారత్ హ్యుందాయ్ లో 10 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూన్ 26:జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అపోలో ఫార్మసీ, భారత్ హ్యుందాయ్ లో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (జూన్ 27) శుక్రవారం న ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్, ఖమ్మంలో పని చేసే విధంగా అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్, ట్రైనీ ఫార్మాసిస్ట్ గా పని చేయుటకు డి ఫార్మసీ / బి ఫార్మసీ / ఎం ఫార్మసీ (పి.సి.ఐ.) అర్హత గలవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ పోస్టులకు పదవ తరగతి అర్హత గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 11 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు.భారత్ హ్యుందాయ్ ఖమ్మంలో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ అండ్ ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్ ఉద్యోగాల ఖాళీలకు ఏదైనా డిగ్రీ అర్హత గల యువతీ, యువకులు అర్హులని ఎంపికైన వారికి వేతనం 10 వేల నుండి 18 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం దాదాపు 110 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, 18-35 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజా పాలన, మీ సేవా కేంద్రాల ద్వారా అందిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలి: పి. ప్రావీణ్య,జిల్లా కలెక్టర్



సంగారెడ్డి, జూన్ 26 (భారత శక్తి):కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ధాన్య సేకరణ, సిఎంఆర్ డెలివరీ, రేషన్ పంపిణీ, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , జిల్లా సివిల్ సప్లై శాఖ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... 2023%-%24 రబీ సీజన్ కింద సిఎంఆర్ (%జవీ=%) కింద బియ్యం పెట్టడం 94 శాతం లక్ష్యం పూర్తయ్యిందని, మిగిలిన 6 శాతం సిఎంఆర్ పూర్తి చేయాలని సివిల్ సప్లై అధికారులు తెలిపారు. తొమ్మిది మిల్లుల నుండి సరఫరా కా వలసిన సిఎంఆర్ తక్షణ మే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.. 2024-25 ఖరీఫ్ %డ% రబీ సీజన్లలో సిఎంఆర్ డెలివరీ లక్ష్యాలపై ప్రణాళికలు ముందుగానే వ్యూహాత్మక గా రూపొందించుకోవాలని, కలెక్టర్ అధికారులకు సూచించారు.ఇప్పటివరకు రైతుల నుండి మొత్తం 1,47,290 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని ఈ సందర్భంగా సివిల్ సప్లై శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలోనే డబ్బులు వారి వారి బ్యాంకు కలలో జమాయినట్లు అధికారులు వివరించారు అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ విధానం ఎలా సాగుతున్నదీ అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి నాణ్యమైన బియ్యం అందించాలని అన్నారు. ప్రజా పాలన, మీ సేవా కేంద్రాల ద్వారా అందిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులపై విచారణ తక్షణమే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అసలైన లబ్ధిదారులకు ఆలస్యం లేకుండా కార్డులు జారీ చేయడం అత్యవసరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీటీ సివిల్ సప్లై అధికారులు, రేషన్ షాపులను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలనీ, నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న షాపులపై తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు సమయానికి అందేలా పర్యవేక్షణ మరింత మెరుగుపర్చాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు, విద్యాశాఖతో సమన్వయంతో గ్యాస్ కనెక్షన్ల కోసం అవసరమైన డాక్యుమెంటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పిల్లలకు భద్రమైన వంటగదులు, అవసరమైన వంట గ్యాస్ కనెక్షన్లతో విద్యాసంస్థలు సమకూర్చుకోవడం కోసం, సివిల్ సప్లై శాఖ తనవంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ జిల్లా సివిల్ సప్లై అధికారిని, బాల సరోజ, సివిల్ సప్లై మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపాలిటీలతో సమగ్ర అభివృద్ధి: పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్‌చెరు, జూన్ 26(భారత శక్తి):శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా ఏర్పరచడం ద్వారా.. సమగ్ర అభివృద్ధితోపాటు భవిష్యత్తు తరాలకు మెరుగైన పరిపాలన అందించడం సాధ్యమవుతుందని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.పటాన్‌చెరు మండల పరిధిలోని ఇంద్రేశం కేంద్రంగా నూతన మున్సిపాలిటీగా ఏర్పరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా.. ఇంద్రేశం గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద ఎత్తున కాలనీలు ఏర్పడుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్ తో పాటు నూతనంగా ఇంద్రేశం, జిన్నారం కేంద్రాలుగా మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీల ద్వారా పరిపాలన వికేంద్రీకరణ జరగడంతో పాటు.. అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతాయని తెలిపారు. ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలు ఏర్పాటయితే పన్నుల భారం పెరుగుతుందని ప్రజలు అపోహలకు గురికావద్దని కోరారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంద్రేశం గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి, శివారెడ్డి, హరినారాయణ గౌడ్, నరసింహ రెడ్డి, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# తప్పుడు వ్యక్తులతో స్నేహం చేశా: 'కెరీర్'పై పృథ్వీషా కీలక వ్యాఖ్యలు




: కెరీర్ ఆరంభంలో అద్భుతమైన ఆటతీరుతో భవిష్యత్ సూపర్‌స్టార్ అనిపించుకున్న పృథ్వీ షా ) ఆ తర్వాత క్రమంగా పట్టుతప్పాడు. పేలవ ప్రదర్శన, ఫిట్‌నెస్ లేమితో గత కొంతకాలంగా విమర్శలు ఎదుర్కోవడంతో ఇప్పుడు అతడి క్రికెట్ కెరీర్ ప్రశ్నార్థకంగా మారింది. ఈ పరిణామాల వేళ తాజాగా ఓ క్రీడా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతడు కీలక వ్యాఖ్యలు చేశాడు. తప్పుడు వ్యక్తులతో తాను స్నేహం చేశానని అన్నాడు. ఈ సందర్భంగా కెరీర్‌లో తాను ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆటపై దృష్టిపెట్టకపోవడానికి గల కారణాలను పంచుకున్నాడు.

"జీవితంలో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా. నేను క్రికెట్‌కు తక్కువ సమయం కేటాయిస్తున్నానని అర్థమైంది. 2023 వరకు నేను రోజులో సగం సమయం గ్రౌండ్‌లోనే గడిపేవాడిని. కానీ, ఆ తర్వాత నుంచి కొన్ని చెత్త విషయాలకు ప్రాముఖ్యత ఇవ్వడం మొదలుపెట్టా. కొంతమంది తప్పుడు వ్యక్తులతో స్నేహం చేశా. మనం టాప్‌లో ఉన్న సమయంలో చాలామంది స్నేహితులు మన దగ్గరకు చేరుతారు. నాదీ అదే పరిస్థితి. దీంతో నేను ట్రాక్ తప్పా. మైదానానికి వెళ్లే సమయాన్ని 8 గంటల నుంచి 4 గంటలకు తగ్గించా" అని పృథ్వీ షా తన ఆవేదనను పంచుకున్నాడు.

తన తాతయ్య మరణం తర్వాత జీవితంలో చాలా సంఘటనలు చోటుచేసుకున్నాయని ఈ యువ ఆటగాడు తెలిపాడు. "నాకు కుటుంబ సమస్యలు ఉన్నాయి. మా తాతయ్య చనిపోయారు. ఆయనంటే నాకు చాలా ఇష్టం. ఆయన మరణంతో కుంగిపోయా. ఆ తర్వాత చాలా జరిగాయి. అవన్నీ నేను చెప్పలేను. నా తప్పులను అంగీకరించాను కూడా. ఆ సమయంలో మా నాన్న నాకు అండగా నిలిచారు. క్లిష్ట సమయాల్లో నాకు ధైర్యాన్ని ఇచ్చారు" అని పృథ్వీ షా వివరించాడు.

గత కొంతకాలంగా పృథ్వీ షా ఫామ్ లేమితో ఇబ్బందిపడుతున్నాడు. ఫిట్‌నెస్ కోల్పోయి లావయ్యాడు. దీంతో గతేడాది జరిగిన ఐపీఎల్ మెగా వేలంలోనూ అతడిని తీసుకునేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు.



# మనోళ్లు క్యాచ్‌ల్నే కాదు.. మ్యాచ్‌నూ వదిలేశారు

లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్‌మ్యాచ్‌లో టీమ్‌ఇండియా (%ముఎ ×అఎఖు%) అయిదు వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. భారత జట్టు ఆటగాళ్లు ఇంగ్లాండ్ బ్యాటర్లు ఇచ్చిన పలు క్యాచ్‌లను వదిలేశారు. ఇది కూడా టీమ్‌ఇండియా ఓటమికి కారణమని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొదటి టెస్టులో మొత్తంగా టీమ్‌ఇండియా 8 క్యాచ్‌లను నేలపాలు చేసింది. ఇవి చాలా కాస్ట్‌లీగా మారాయి. భారత ఫీల్డర్లు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్న ఇంగ్లాండ్ బ్యాటర్లు అదనంగా దాదాపు 250 పరుగులు రాబట్టారు. భారత ఆటగాళ్లలో యశస్వి జైస్వాల్ ఒక్కడే ఏకంగా నాలుగు క్యాచ్‌లు వదిలేశాడు.

ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో అయిదో ఓవర్లో జైస్వాల్.. బెన్ డకెట్ ) 11 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇచ్చిన క్యాచ్‌ను వదిలేశాడు. 15 రన్స్ వద్ద బ్యాటింగ్ చేస్తున్నప్పుడు డకెట్ ఇచ్చిన క్యాచ్‌ను మరోసారి రవీంద్ర జడేజా ఒడిసి పట్టుకోలేదు. చివరికి డకెట్ 62 రన్స్ వద్ద ఔటయ్యాడు. తర్వాత జైస్వాల్.. ఓలీపోప్ 60 పరుగుల వద్ద ఉన్నప్పుడు అతడిచ్చిన క్యాచ్‌నూ వదిలేశాడు. దీంతో ఓలీపోప్ 106 రన్స్ చేసి వెనుదిరిగాడు.


అలాగే హ్యారీ బ్రూక్ 46 రన్స్‌తో ఉన్నప్పుడు అతడిచ్చిన క్యాచ్‌ను వికెట్ కీపర్ రిషభ్ పంత్ ) ఒడిసి పట్టుకోలేకపోయాడు. అలాగే బ్రూక్ 82 పరుగుల మీద ఉన్నప్పుడు జైస్వాల్ కూడా మరో క్యాచ్‌ను వదిలేశాడు. దీంతో చివరికి హ్యారీబ్రూక్ 99 పరుగుల వద్ద ఔటై.. వెనుదిరిగాడు. ఈ టెస్ట్ మ్యాచ్‌తో అరంగేట్రం చేసిన సాయిసుదర్శన్ 19 పరుగుల వద్ద జెమీ స్మిత్ ఇచ్చిన క్యాచ్‌ను జారవిడిచాడు. తర్వాత స్మిత్ మరో 7.5 ఓవర్లపాటు బ్యాటింగ్ చేసి 40 పరుగుల వద్ద తిరిగి సాయిసుదర్శన్‌కే క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు.

ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ వచ్చినప్పుడు కూడా టీమ్‌ఇండియా ఫీల్డింగ్ వైఫల్యం కొనసాగింది. ఓపెనర్ బ్యాటర్ జాక్ క్రాలే 38 పరుగుల వద్ద ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను బుమ్రా ఒడిసి పట్టుకోలేకపోయాడు. దీంతో అతడు మరో 13.4 ఓవర్లపాటు బ్యాటింగ్ చేసి చివరికి 65 పరుగుల వద్ద ఔటయ్యాడు. జైస్వాల్ అయిదోరోజు ఆటలోనూ మరోసారి బెన్ డకెట్ ఇచ్చిన క్యాచ్‌ను నేలపాలు చేశాడు. అప్పుడు డకెట్ 97 పరుగుల మీద ఉన్నాడు. జైస్వాల్ ఇచ్చిన లైఫ్‌ను సద్వినియోగం చేసుకున్న డకెట్ మరో 15.5 ఓవర్లపాటు క్రీజులో నిలిచి 149 పరుగుల వద్ద తన వికెట్ కోల్పోయాడు.

ఇలా టీమ్‌ఇండియా ఫీల్డర్లు ఒకే మ్యాచ్‌లో రికార్డ్ స్థాయిలో క్యాచ్‌లు వదిలేశారు. ఈ ఫీల్డింగ్ వైఫల్యాలూ భారత జట్టు పరాజయానికి ప్రధాన కారణమయ్యాయని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరగనున్న రెండో టెస్టు మ్యాచ్ నుంచైనా భారత జట్టు ఆటగాళ్లు ఫీల్డింగ్‌లో పొరపాట్లు చేయొద్దని అభిమానులు కోరుకుంటున్నారు.

# కాస్త సమయమివ్వండి

లీడ్స్ ఇంగ్లాండ్‌తో తొలి టెస్టులో పేసర్ల వైఫల్యం భారత్‌ను దెబ్బతీసింది. బుమ్రా మినహా మిగతా బౌలర్ల బౌలింగ్‌లో పదును లోపించింది. దీంతో బౌలింగ్ విభాగంపై విమర్శలు తప్పలేదు. అయితే అనుభవం లేని పేస్ దళానికి కాస్త సమయమివ్వాలని అంటున్నాడు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్. వచ్చే మ్యాచ్‌ల్లో లోయర్ ఆర్డర్ మెరుగైన ప్రదర్శన చేస్తుందన్న ఆశాభావాన్ని అతడు వ్యక్తం చేశాడు. బుమ్రా విషయంలో తమ ప్రణాళికల్లో మార్పు లేదని, అతడు మరో రెండు టెస్టులే ఆడతాడని చెప్పాడు.



ఇంగ్లాండ్‌తో తొలి టెస్టులో టీమ్‌ఇండియాకు బౌలింగ్ వనరుల కొరత స్పష్టం. జట్టు ఓటమికి ప్రధాన కారణాల్లో పేసర్ల వైఫల్యం ఒకటి. 371 పరుగుల ఛేదనలో ఇంగ్లాండ్ బ్యాటర్లను వాళ్లు ఏమాత్రం ఇబ్బంది పెట్టలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా ప్రదర్శన (5/83) మినహా మ్యాచ్‌లో బౌలర్ల నుంచి సరైన ప్రదర్శనే లేదు. ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్, శార్దూల్ నిలకడగా లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేయలేకపోయారు. అయితే అనుభవం లేని భారత పేస్ దళానికి కుదురుకోవడానికి కాస్త సమయం ఇవ్వాలని కోరాడు కోచ్ గౌతమ్ గంభీర్. "వాళ్లకు కొంచెం సమయమివ్వాలి. ఇంతకుముందు 40 టెస్టుల కన్నా ఎక్కువ అనుభవం ఉన్న ఫాస్ట్ బౌలర్లు జట్టులో నలుగురు ఉండేవారు. వన్డే లేదా టీ20 మ్యాచ్‌ల్లో అలాంటి అనుభవజ్ఞులు లేకపోయినా పెద్దగా ఇబ్బంది ఉండదు. కానీ అదే టెస్టుల కోసం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాలకు వెళ్లినప్పుడు అనుభవం అవసరం" అని తొలి టెస్టులో ఓటమి అనంతరం అతడు వ్యాఖ్యానించాడు. "ఇవి ఇంకా ఆరంభ రోజులే. ప్రతి టెస్టు తర్వాత మన ఫాస్ట్‌బౌలర్ల సామర్థ్యంపై తీర్పు ఇస్తూ ఉంటే బౌలింగ్ దళాన్ని ఎలా అభివృద్ధి చేసుకోగలం? బుమ్రా, సిరాజ్ కాకుండా జట్టులో పెద్దగా అనుభవజ్ఞులు లేరు. కానీ వాళ్లలో నాణ్యత ఉంది. అందుకే అందుకే వాళ్లు డ్రెస్సింగ్‌రూమ్‌లో ఉన్నారు. వాళ్లకు మద్దతును కొనసాగిస్తూ ఉండడం అవసరం. ఇదంతా ఒక్క పర్యటన గురించి కాదు. దీర్ఘ కాలం సేవలందించే పేస్ బృందాన్ని తయారు చేసుకోవడం ముఖ్యం" అని గంభీర్ అన్నాడు. అయిదు వికెట్లు పడగొట్టినా దారాళంగా పరుగులిచ్చిన ప్రసిద్ధ్ కృష్ణను గంభీర్ వెనకేసుకొచ్చాడు. మంచి టెస్టు బౌలరయ్యే లక్షణాలన్నీ అతడిలో ఉన్నాయని అన్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం అరు ఓవర్లు, మ్యాచ్ మొత్తంలో మొత్తంగా 16 ఓవర్లే బౌలింగ్ చేసిన శార్దూల్ ఠాకూర్‌ను కూడా గంభీర్ సమర్థించాడు. "కెప్టెన్ కొన్నిసార్లు అంతఃప్రేరణ ప్రకారం నడుచుకుంటాడు. తొలి ఇన్నింగ్స్ జడేజా నియంత్రణతో బౌలింగ్ చేశాడు. అది చాలా ముఖ్యం. మరోవైపు నుంచి ముగ్గురు పేసర్లను రొటేట్ చేయొచ్చు. శార్దూల్ నాణ్యత గురించి మాకు తెలుసు. అందుకే అతడు భారత జట్టు తరఫున ఆడుతున్నాడు. నాలుగో సీమర్ అయినంత మాత్రాన శార్దూల్‌ను స్పిన్నర్ కంటే ముందు బౌలింగ్‌కు దించడం తప్పనిసరి కాదు. పిచ్ స్వభావాన్ని బట్టి కెప్టెన్ అంతఃప్రేరణ ప్రకారం నిర్ణయాలు తీసుకుంటాడు" అని చెప్పాడు. భారత జట్టులో మిగిలిన ఏకైక పేసర్ అర్షదీప్ ఇంకా టెస్టు అరంగేట్రం చేయలేదు.

## టాప్-6 మెరవాలి

లీడ్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన పంత్.. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు చేసిన సంగతి తెలిసిందే. కానీ గంభీర్ అతణ్ని ఆకాశానికేమీ ఎత్తలేదు. పంత్ ప్రదర్శన గురించి అడిగినప్పుడు.. "మ్యాచ్‌లో మరో ముగ్గురు కూడా శతకాలు సాధించారు. అది కూడా భారత్‌కు సానుకూలాంశమే" అని అన్నాడు. మొత్తంగా మ్యాచ్‌లో భారత్‌కు సానుకూలతల గురించి ప్రశ్నించినప్పుడు.. "యశస్వి సెంచరీ గురించి, కెప్టెన్‌గా అరంగేట్రంలో గిల్ చేసిన సెంచరీ గురించి అడిగితే బాగుండేది. రాహుల్ కూడా సెంచరీ సాధించాడు. ఒక టెస్టులో అయిదు సెంచరీలు. సిరీస్‌కు ఇది గొప్ప ఆరంభం. మీ ప్రశ్న మెరుగ్గా ఉంటే బాగుండేది. బుమ్రా తొలి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు పడగొట్టడం మరో గొప్ప సానుకూలాంశం. వ్యక్తిగత ప్రదర్శనలు బాగానే ఉన్నాయి. కానీ టాప్-6 బ్యాటర్లు భారీగా పరుగులు సాధించాల్సిన అవసరముంది. చివరికి గెలుపే లక్ష్యం. కానీ దురదృష్టవశాత్తు కోరుకున్న ఫలితాన్ని సాధించలేకపోయాం. ఓటమిని అంగీకరించి.. ముందడుగు వేస్తాం" అని గంభీర్ వివరించాడు.

## గిల్ మంచి కెప్టెనవుతాడు

తొలి టెస్టుతో గిల్ కెప్టెన్‌గా అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. అతడి నాయకత్వంపై గంభీర్ సంతృప్తి వ్యక్తం చేశాడు. "చూడండి.. కెప్టెన్‌గా అతడికిదే తొలి టెస్టు మ్యాచ్. తప్పక ఒత్తిడి ఉంటుంది. చాలా తక్కువ మందికి జట్టును నడిపించే అవకాశం వస్తుంది. గిల్ జట్టును బాగానే నడిపించాడు. తొలి ఇన్నింగ్స్‌లో అతడు బ్యాటింగ్ చేసిన తీరు ఇంకా ముఖ్యం. విజయవంతమైన కెప్టెన్ కావడానికి అవసరమైన లక్షణాలన్నీ గిల్‌లో ఉన్నాయి. కానీ అతడికి సమయం ఇవ్వాలి. కెప్టెన్‌గా అతడి కెరీర్ ఇప్పుడే మొదలైంది" అని అన్నాడు.

## లోయర్ ఆర్డర్ రాణిస్తుంది..

భారత లోయర్ ఆర్డర్ ప్రదర్శన నిరాశాజనకం. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కింది వరుస కుప్పకూలడంతో లీడ్స్‌లో భారత్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సివచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో ఓ దశలో 600 దాటేలా కనిపించిన జట్టు.. 41 పరుగులకే ఆఖరి ఏడు వికెట్లు కోల్పోయి 471 పరుగులకు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో 31 పరుగులకే చివరి ఆరు వికెట్లు చేజార్చుకుంది. దీనిపై గంభీర్ స్పందిస్తూ.. "లోయర్ ఆర్డర్ బ్యాటర్లు పరిస్థితులకు తగ్గట్లు అన్వయించుకోవట్లేదని అనలేం. కొన్నిసార్లు అలా విఫలమవుతుంటారు. ఫర్వాలేదు. వైఫల్యం నిరాశకలిగిస్తుందని తెలుసు.




# 2014లో రైట్స్.. పోలాండ్‌లో ఫస్ట్ పోస్టు: 'కన్నప్ప' మూవీ పదేళ్ల ప్రయాణమిదీ

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు 'కన్నప్ప' ఓ వైపు వేరే సినిమాల్లో నటిస్తూనే.. ఈ ప్రాజెక్టుపై దాదాపు 10 ఏళ్లు వర్క్ చేశారాయన. శుక్రవారం సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా.. ఈ సినిమాకి బీజం ఎప్పుడు పడింది? ఎవరెవరు నటించారు? తదితర విశేషాలివీ..

'కన్నప్ప' సినిమాని వేరే నటుడితో తెరకెక్కించాలనుకున్నారు నటుడు, రచయిత తనికెళ్ల భరణి. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. ఆయన వద్ద కథా హక్కులను 2014లో తీసుకున్నట్టు విష్ణు ఓ ఈవెంట్‌లో తెలిపారు. ఇతర రైటర్స్‌తో కలిసి ఆయన స్క్రిప్టుని డెవలప్ చేశారు.

లొకేషన్స్ అన్వేషణలో భాగంగా విష్ణు 2018 జూన్‌లో పోలాండ్ వెళ్లారు. 'శివుడి కోసం పని మొదలైంది' అంటూ కన్నప్ప గురించి తొలి పోస్టు పెట్టారు.

మరికొన్ని లొకేషన్స్ వేటలో ఉన్నట్టు 2021 ఏప్రిల్‌లో తెలిపారు.

రెగ్యులర్ షూటింగ్ ఫస్ట్ షెడ్యూల్ 2023 సెప్టెంబరులో ప్రారంభమైంది. ఈ మూవీ చిత్రీకరణ సింహభాగం న్యూజిలాండ్‌లో జరిగింది. కథ మూడో శతాబ్దం నాటిది కావడంతో ఆ నాటి ప్రకృతి రమణీయతకు అద్దంపట్టే లొకేషన్స్ న్యూజిల్యాండ్‌లో ఉండటంతో అక్కడ షూటింగ్ చేసినట్టు విష్ణు చెప్పారు.

టైటిల్‌ని 2023 నవంబరులో ప్రకటించారు. 'కన్నప్ప' మైథలాజికల్ మూవీ కాదని, హిస్టారికల్ మూవీ అని 2024 జనవరిలో క్లారిటీ ఇచ్చారు.

'కన్నప్ప': ఏపీలో టికెట్ ధరల పెంపు.. ఎంతంటే?

సెకండ్ షెడ్యూల్ షూటింగ్ 2024 ఫిబ్రవరిలో ప్రారంభమైంది. మహాశివరాత్రి సందర్భంగా ఫస్ట్‌లుక్ (విష్ణు) మార్చిలో రిలీజ్ అయింది.

మోహన్‌బాబు పుట్టినరోజుని పురస్కరించుకుని (2024 మార్చి 19) కన్నప్ప కామిక్ బుక్ విడుదల చేశారు.

ప్రతిష్ఠాత్మక 'కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్' (2024 మే)లో ఈ సినిమా టీజర్‌ని విడుదల చేయడం విశేషం. ట్రైలర్ ఈ ఏడాది జూన్ 14న రిలీజ్ అయింది.

ఈ ఏడాది మేలో.. కొన్ని కీలక సన్నివేశాలకు సంబంధించిన హార్డ్ డ్రైవ్ చోరీకి గురైంది.

ఈ వేసవిలోనే విడుదల కావాల్సింది. కానీ, వీఎఫ్ఎక్స్ పనులు పూర్తి కాకపోవడంతో ఈ నెల 27కి వాయిదా పడింది.

సొంత నిర్మాణ సంస్థ 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీపై మోహన్ బాబు నిర్మించారు. నిడివి: 3:02 గంటలు

%మహాభారతం సీరియల్ ఫేమ్ ముకేశ్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. హీరోయిన్‌గా ముందు ఎంపికైన నుపుర్ సనన్ వైదొలగడంతో.. ప్రీతీ ముకుందన్‌ను తీసుకున్నారు.

తిన్నడు/కన్నప్పగా విష్ణు, రుద్రగా ప్రభాస్ ( , కిరాతగా మోహన్‌లాల్ (%వీశీప్త్రుఅశ్రీఖశ్రీ%), శివుడిగా అక్షయ్‌కుమార్, పార్వతిగా కాజల్ అగర్వాల్, మహాదేవ శాస్త్రిగా మోహన్‌బాబు, నాథనాధుడిగా శరత్‌కుమార్ నటించారు.

విష్ణు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఈ సినిమాతోనే తెరంగేట్రం చేస్తున్నారు. దీంతో, మూడు తరాల వారు ఒకే చిత్రంలో కనిపించనున్నారు. విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా 'శ్రీకాళహస్తి గాథ' పాట కూడా పాడారు.

# 'బిచ్చగాడు 3' రిలీజ్ ఎప్పుడో చెప్పిన విజయ్ ఆంటోనీ



విజయ్ ఆంటోనీ ) ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'మార్గన్' ది బ్లాక్ డెవిల్ అనేది ఉపశీర్షిక. క్రైమ్ థ్రిల్లర్‌గా లియో జాన్‌పాల్ రూపొందించారు. జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో నటీనటులతో పాటు నిర్మాత సురేశ్ బాబు పాల్గొన్నారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాను తెలుగులో రిలీజ్ చేయడం ఆనందంగా ఉందన్నారు. తమిళంలో కంటే తెలుగులో ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు విజయ్ ఆంటోనీ. ఈ సినిమాకు తాను సంగీత దర్శకుడిగానే వర్క్ చేసినట్లు చెప్పారు. ఇందులో అండర్ వాటర్ సీక్వెన్స్‌లు అందరినీ ఆశ్చర్యపరుస్తాయని టీమ్ పేర్కొంది.

ది బ్లాక్ డెవిల్ అంటే ఏంటి?

విజయ్ ఆంటోనీ: అది సినిమాలో సస్పెన్స్. థియేటర్‌లో చూసి తెలుసుకోవాల్సిందే.

స్క్రిప్ట్ ఎంపికలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు?

విజయ్ ఆంటోనీ: సినిమాకు సంబంధించిన ప్రతి పనిలోనూ భాగమవుతాను. నా పాత్ర గురించి క్షుణంగా తెలుసుకుంటాను. ప్రేక్షకుల దృష్టి కోణంలో ఆలోచిస్తాను.

మీ దర్శకత్వంలో మళ్లీ సినిమా ఎప్పుడు వస్తుంది?

విజయ్ ఆంటోనీ: 'బిచ్చగాడు 3' డైరెక్ట్ చేస్తున్నా. 2027లో ఇది ప్రేక్షకుల ముందుకు వస్తుంది.

'మార్గన్'కు 'కన్నప్ప'తో పోటీ ఉంటుందనుకుంటున్నారా?

విజయ్ ఆంటోనీ: పోటీ ఎప్పుడూ ఉండదు. అందులో లెజెండరీ యాక్టర్స్ ఎంతోమంది నటించారు. రెండు సినిమాలు హిట్ కావాలని కోరుకుంటున్నా.

ప్రమోషన్స్‌లోనూ అందరినీ ఆకట్టుకుంటున్నారు? గతంలో కంటే కొత్తగా చేస్తున్నారెందుకు?

విజయ్ ఆంటోనీ: నాకు తెలుగు మాట్లాడడం రాదు. అందుకే డ్యాన్స్‌తో అందరికీ వినోదాన్ని పంచుతున్నాను.

ఈ సినిమాలో మీకేమైనా సూపర్ పవర్స్ ఉన్నాయా?

విజయ్ ఆంటోనీ: నేనే సూపర్ పవర్‌ని.

మార్గన్‌కు సీక్వెల్ ఉంటుందా?

విజయ్ ఆంటోనీ: నేను క్లైమాక్స్ చెప్పేస్తే మీకు అర్థం అవుతుంది. క్లైమాక్స్‌లో విలన్‌ను హీరో చంపేస్తాడోలేదో మా టీమ్ చెప్పాలి.

తమిళ హీరోలు రాజకీయాల్లోకి వస్తున్నారు? మీరూ వచ్చే అవకాశం ఉందా?

విజయ్ ఆంటోనీ: నాకు రాజకీయ రంగం సరిపోతుందని కచ్చితంగా తెలుసు. కానీ, ఆసక్తి లేదు.

యూత్‌కు మీరిచ్చే సలహా ఏంటి?

విజయ్ ఆంటోనీ: నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో ఏది నేర్చుకోవాలన్నా పుస్తకాల్లో చదవి నేర్చుకోవాల్సి వచ్చేది. ఇప్పుడు ఏఐ వచ్చేసింది. మీరు మీ ఇంట్లో కూర్చొని కూడా అన్నిటిలో పట్టు సొంతం చేసుకోవచ్చు. భవిష్యత్తులో ఏఐ మేజిక్ చేస్తుందనే నమ్మకముంది. ఏఐ ఉపయోగించి మీ కెరీర్‌లో ముందుకు సాగండి.

# విజయ్ వర్మతో డేటింగ్.. క్లారిటీ ఇచ్చిన 'దంగల్' బ్యూటీ



ముంబయి: నటుడు విజయ్ వర్మ ( 'దంగల్' బ్యూటీ ఫాతిమా సనాషేక్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా ఫాతిమా పరోక్షంగా స్పందించారు. తాను ఇంకా సరైన భాగస్వామిని పొందలేదని, సింగిల్‌గానే ఉన్నట్లు చెప్పారు.

ఆర్.మాధవన్, ఫాతిమా సనాషేక్ నటించిన చిత్రం 'ఆప్ జైసా కోయి' వివేక్ సోని దర్శకత్వంలో ప్రేమకథగా రూపొందింది. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం ఇటీవల ముంబయిలో జరిగింది. ఇందులో పాల్గొన్న ఆమె ప్రేమ, రొమాన్స్ గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ఒకరినొకరు గౌరవించుకోవడం.. ఇష్టాయిష్టాలను పంచుకోవడంలోనే నిజమైన ప్రేమ దాగి ఉంటుంది. అదే విధంగా కొన్ని విషయాల్లో సర్దుకుపోవాల్సి ఉంటుంది. అలా చేసినప్పుడే బంధాలనేవి సజావుగా సాగుతాయి" అని ఆమె చెప్పారు. దీనిపై ఓ విలేకరి స్పందిస్తూ.. "వ్యక్తిగత జీవితంలో మీ భాగస్వామిని కనుగొన్నారా?" అని ప్రశ్నించగా.. "ఇంకా అలాంటి వ్యక్తి నా జీవితంలోకి రాలేదు. నిజం చెప్పాలంటే, మన ఇష్టాలను అర్థం చేసుకొని మనకు గౌరవం ఇచ్చేవారు కేవలం సినిమాల్లోనే ఉంటారు" అని ఆమె బదులిచ్చారు.

'ఆప్ జైసా కోయి' (సినిమా కోసం వర్క్ చేయడంపై మాట్లాడుతూ.. "ఇదొక విభిన్నమైన ప్రేమకథా చిత్రం. దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేశా. ఇలాంటి పాత్రను నేను ఎప్పుడూ పోషించలేదు. నా పాత్రలో ఎన్నో కోణాలు ఉంటాయి. మాధవన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం వస్తే ఎవరు మాత్రం అంగీకరించరు" అని బదులిచ్చారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా జులై 11న ఇది విడుదల కానుంది.

హైదరాబాద్‌కు చెందిన విజయ్ వర్మ ( ప్రస్తుతం బాలీవుడ్‌లో నటుడిగా రాణిస్తున్నారు. సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తున్నారు. 'లస్ట్ స్టోరీస్ 2' సమయంలో తమన్నాతో ఆయన ప్రేమలో పడిన విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాలరీత్యా వీరిద్దరూ విడిపోయినట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే తన తదుపరి ప్రాజెక్ట్ 'ఉల్ జలూల్ ఇష్క్' నటి ఫాతిమా సనాషేక్‌తో ఆయన డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ కలిసి ఓ రెస్టరంట్ వద్ద కనిపించడంతో ఈ వార్తలు తెర పైకి వచ్చాయి.

# నా దగ్గర అంత బడ్జెట్ లేదు: ఆర్.మాధవన్



ఆప్ జైసా కోయి' అంటూ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు మాధవన్. తాజాగా దీని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అందులో మాధవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాలో తాను యంగ్‌గా కనిపించడం కోసం ఎలాంటి టూల్స్ ఉపయోగించలేదని తెలిపారు.

"అందరూ నేను యంగ్‌గా కనిపించడానికి ఏమైనా వాడతానేమో అనుకుంటున్నారు. కానీ, నా దగ్గర అంత బడ్జెట్ లేదు. సినిమాలో కూడా ఎలాంటి టూల్స్ వాడలేదు. గతంలో ఓ సినిమా షూటింగ్ కోసం డైటీషియన్లను సంప్రదించాను. వారందరూ బరువు తగ్గడం, ఫిట్‌గా కనిపించడం కోసం నాకు కొన్ని సలహాలిచ్చారు. ఏ ఆహారం తినాలి, ఏ సమయంలో తినాలో చెప్పారు. అప్పటినుంచి అవే పాటిస్తున్నాను. ఆకలిగా ఉన్నప్పుడు మాత్రమే తింటున్నాను" అని చెప్పారు.

ఆర్.మాధవన్, ఫాతిమా సనాషేక్ నటించిన చిత్రం 'ఆప్ జైసా కోయి' ( వివేక్ సోని దర్శకత్వంలో ప్రేమకథగా రూపొందింది. కరణ్ జోహార్ నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ వేదికగా జులై 11 నుంచి అందుబాటులో ఉండనుంది. సామాజిక మాధ్యమాల ద్వారా 40 ఏళ్ల వ్యక్తితో ప్రేమలో పడిన 30 ఏళ్ల మహిళ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. మన చుట్టూ మనం నిర్మించుకున్న కొన్ని కట్టుబాట్లను ఈ సినిమాలో చూపించినట్లు దర్శకుడు చెప్పారు. వాటినుంచి ఎలా విముక్తి పొందాలనే దాన్ని వివరించినట్లు తెలిపారు. నేటి ప్రపంచానికి కచ్చితంగా కనెక్ట్ అయ్యే కథ అని అన్నారు.



# అఖిల్ సినిమా.. శ్రీలీల స్థానంలో కింగ్డమ్ బ్యూటీ..?

అక్కినేని అఖిల్) ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'లెనిన్'. 'వినరో భాగ్యము విష్ణుకథ' ఫేమ్ మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్నారు. అక్కినేని నాగార్జున (), సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఇందులో శ్రీలీలను కథానాయికగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు అఖిల్ – శ్రీలీలపై చిత్రీకరించిన 'లెనిన్' గ్లింప్స్‌ను కూడా చిత్రబృందం ఇప్పటికే విడుదల చేసింది. తాజా సమాచారం ప్రకారం.. ఈ సినిమా నుంచి శ్రీలీల పక్కకు జరిగినట్లు తెలుస్తోంది. వరుస సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌కు ఆమె డేట్స్ సర్దుబాటు చేయలేకపోయారట. దీంతో ఆమె ఈ సినిమా నుంచి వైదొలగారని టాక్. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం మరో కథానాయిక కోసం గాలింపు మొదలుపెట్టిందని సమాచారం. నటి భాగ్యశ్రీ బోర్సేను హీరోయిన్‌గా తీసుకోవాలని భావిస్తుందని వార్తలు వస్తున్నాయి. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

అఖిల్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ నెలలో 'లెనిన్' తొలి ప్రచార చిత్రాన్ని టీమ్ విడుదల చేసింది. గ్లింప్స్‌ని బట్టి చూస్తే.. ఇది రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో సాగే రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి తమన్ స్వరాలు అందిస్తున్నారు. శ్రీలీల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆమె టాలీవుడ్‌లోనే కాకుండా బాలీవుడ్‌లోనూ ప్రాజెక్ట్‌లు ఓకే చేస్తున్నారు.

# పొట్ట కుడివైపు నొప్పికి కారణం?

ఇక్కడ కొంత స్పష్టత అవసరం. ఆకలి ఎలా ఉంది? సాధారణంగానే ఉందా, పూర్తిగా మందగించిందా? రెండో విషయం, బరువు ఏమైనా తగ్గిపోయారా? ఈ రెండు లక్షణాలు కనుక ఉంటే, వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. ముట్లు ఆగిపోయి అయిదేండ్లు దాటింది కాబట్టి, ఒవేరియన్ మాస్ (అండాశయ కణుతుల్లాంటివి) ఏమైనా ఉందా అనేది పరీక్షించాలి. అందుకు, అల్ట్రాసౌండ్ స్కాన్ చేయించుకోవాలి. ఫలితాల్లో తేడా కనిపిస్తే కొన్ని రక్తపరీక్షలు రాస్తారు. అవీ చేయించుకోండి. ఈ సమయంలో కణుతులు ఏర్పడే అవకాశం ఉంది. ఒక వేళ కణితి ఉంటే, అది ఏ రకమన్నది రక్త పరీక్షలో తేలుతుంది.



దాదాపు 75 శాతం కణుతులు క్యాన్సర్‌కు సంబంధించినవి కాకపోవచ్చు. మిగతా 25 శాతమే ప్రమాదకరం. వెంటనే మంచి గైనకాలజిస్టును సంప్రదించండి. ఏం భయం లేదు.

# గుండె నుంచి చర్మం వరకు..

# గుడ్డుతో బోలెడు ప్రయోజనాలు..

గుడ్డు.. వెరీగుడ్ ఫుడ్. తక్కువ ఖరీదైనది.. ఎన్నో పోషకాలు కలిగి ఉన్నది. దీనిలో అతి తక్కువగా 78 క్యాలరీలు ఉంటాయి. గుడ్డులో విటమిన్ ఏ, బీ2, బీ5, బీ12, ఫోలేట్, ఫాస్ఫరస్, సెలీనియం ఉండి మనకు కావాల్సిన పోషకాలన్నీ అందుతాయి. అన్ని వయసుల వారు తినే ఏకైక ఆహారం ఇది. పచ్చసొనలో ఉండే కొలెస్ట్రాల్ అన్ని రకాల జీవక్రియలకు ఉపయోగపడుతుంది. వీటిని తినడం ద్వారా స్ట్రోక్, కార్డియాక్ మరణాలు, కార్డియోవాస్కులార్ వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ నివారణకు తెల్ల సొన ఎంతో తోడ్పడుతుంది. ఉదయం వేళ గుడ్డును అల్పాహారంగా తీసుకుంటే ఊబకాయం నుంచి బయటపడొచ్చు.



గుడ్లలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎక్కువసేపు ఆకలికాకుండా మనల్ని ఉంచడంలో సాయపడుతుంది. శరీరం బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బరువు పెరగాలనుకునే వారు కూడా గుడ్లను తినొచ్చు.

విటమిన్ డీ దొరుకుతుంది..

గుడ్డు సొనలో విటమిన్ డీ ఉంటుంది. విటమిన్ డీ.. ఎముకలు, దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా అవసరం. కండరాల పనితీరును ప్రోత్సహించడంలో కూడా సాయపడుతుంది.

మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది..

ఇది మెదడును అభివృద్ధి చేయడంలో సాయపడుతుంది. నాడీ వ్యవస్థ ప్రభావవంతంగా పనిచేయడంలో తోడ్పడుతుంది. ఇందులో లభించే కోలిన్, లూటిన్ మంటలను తగ్గిస్తాయి. జ్ఞాపకశక్తి సమస్యలను దూరం చేస్తాయి.

రోగనిరోధక వ్యవస్థ మెరుగవుతుంది..

గుడ్లలో లభించే సెలీనియం, విటమిన్‌ఏ, బీ12, జింక్ కారణంగా రోగనిరోధక శక్తి మెరుగవుతుంది. మనకు సత్వరమే శక్తి అందాలంటే గుడ్లు తినాలి.

గుండెకు ఎంతో ఆరోగ్యం..

గుడ్లు తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుంది. గుడ్డులోని కోలిన్ గుండె జబ్బులకు కారణమయ్యే అమినో యాసిడ్ హోమోసిస్టీన్‌ను విచ్ఛిన్నం చేస్తుంది. అంతేకాకుండా శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది.

గర్భిణులకు మంచిది..

గర్భిణులు నిత్యం గుడ్లు తప్పనిసరిగా తీసుకోవడం అలవర్చుకోవడం ద్వారా ఫోలిక్ యాసిడ్ అందుతుంది. ఫోలిక్ యాసిడ్ పుట్టుకతో వచ్చే లోపాలను నివారిస్తుంది. అయితే, పూర్తిగా ఉడికినవి మాత్రమే తినాలి.

కళ్ల ఆరోగ్యం మెరుగు..

కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఆహారంలో గుడ్లను చేర్చుకోవడం అత్యుత్తమం. గుడ్లలో ఉండే లూటిన్, జియాక్సంతిన్ కండరాల క్షీణతను, కంటి శుక్లం సమస్యలను నివారించడంతోపాటు కంటి చూపును మెరుగుపరుస్తుంది.

చర్మానికి మంచిది..

గుడ్లు తినడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా ఆరోగ్యకరమైన చర్మాన్ని కూడా వృద్ధి చేస్తుంది. ఇది కణజాలం విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. చర్మానికి అవసరమైన తేమను అందిస్తుంది.

చివరగా..

ఫ్రై చేసిన గుడ్లు తినాలా లేక ఉడకబెట్టిన గుడ్లు తినాలా..? పచ్చి కోడిగుడ్డు తినొచ్చా..? అని చాలా మందిలో ఎన్నో ప్రశ్నలు ఉత్పన్నమవుతుంటాయి. అయితే, బాగా ఉడకబెట్టిన గుడ్లను తినడమే చాలా మంచిది. పచ్చిగా తింటే బయోటిన్‌తో కలిసిపోయి దాన్ని శరీరం వినియోగించుకోకుండా అడ్డుకుంటుంటుంది. పచ్చ సొన, తెల్ల సొన రెండూ తిన్నా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవు. అయితే, మందులతో పెరిగే ఫారం కోడి గుడ్లను తినడం తగ్గించాలి. ఇకపోతే గుడ్డు పెంకుకు అందులోని పోషకాలకు ఎలాంటి సంబంధం ఉండదని గుర్తుంచుకోవాలి.

# కిడ్నీ కిల్లర్స్

నొప్పిని తగ్గిస్తాయనో, హానికర సూక్ష్మజీవులను నాశనం చేస్తాయనో.. రోగులు దీర్ఘకాలం పాటు ఉపయోగించే పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్ ప్రాణాంతకంగా మారుతున్నాయి. మూత్రపిండ వ్యాధులకు దారితీస్తున్నాయి. కాబట్టి, ఆ తరహా ఔషధాలు అనివార్యం అయినప్పుడు.. తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా.. మూత్రపిండ వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చని చెబుతున్నారు వైద్య నిపుణులు.

శరీరంలో ప్రధాన వ్యవస్థ.. మూత్ర పిండాలు. రక్తాన్ని శుద్ధి చేయడంలో, రక్త పోటును నియంత్రించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో లేకపోతే కిడ్నీలు ప్రమాదంలో పడినట్టే. కాబట్టి బీపీ, షుగర్ ఉన్నవారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, జీవితకాలం మందులు వాడేవారు, పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్‌కు అలవాటుపడిన వారు.. తరచూ మూత్ర పిండాల పనితీరును పరీక్షించుకోవడం ఉత్తమం. అందులోనూ, ఈ మధ్యకాలంలో కిడ్నీ వ్యాధులు పెరిగిపోతున్నాయి. డయాలసిస్ రోగుల సంఖ్య కూడా అధికం అవుతున్నది. మనదేశంలో 17 శాతం మందికి కిడ్నీ జబ్బులు ఉన్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఎందుకు వైఫల్యం?

మూత్రపిండాల వైఫల్యానికి తొలికారణం మధుమేహం. రెండో కారణం హైపర్‌టెన్షన్. మూడో కారణం కిడ్నీలో రాళ్లు.. ఇవన్నీ కాకుండా.. విచ్చలవిడిగా మందుల వాడకమూ రోగుల పాలిట గండంగా మారుతున్నది. అందులోనూ పెయిన్ కిల్లర్స్ తొలి ముద్దాయిగా నిలుస్తున్నాయి. బీపీ, షుగర్, క్యాన్సర్, హెచ్ఐవీ, టీబీ, కాలేయ వ్యాధులు, గుండె రుగ్మతలు, థైరాయిడ్, ఆర్థరైటిస్ హైరిస్క్ రుగ్మతల కేటగిరీలోకి వస్తాయి. ఈ వ్యాధి గ్రస్తులు చాలాకాలం పాటు శక్తిమంతమైన మందులు, పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్ వాడాల్సి ఉంటుంది. అవన్నీ శరీరంపై దుష్ప్రభావం చూపుతాయి. మూత్రపిండాలనూ దెబ్బతీస్తాయి. కాబట్టి, ఆ పరిధిలోకి వచ్చేవారు కనీసం సంవత్సరానికి ఒకసారి కిడ్నీ ఫంక్షనింగ్ టెస్ట్‌లు చేయించుకోవాల్సిందే.

రెండురకాల ప్రభావాలు

మూత్రపిండాలపై మందుల ప్రభావం రెండు రకాలుగా ఉంటుంది. అందులో ఒకటి.. అక్యూట్ కిడ్నీ డిసీజ్, సంక్షిప్తంగా ఏకేడీ. రెండోది.. క్రానిక్ కిడ్నీ డిసీజ్. దీన్నే సీకేడీగా వ్యవహరిస్తారు. తరచూ ఏకేడీకి గురయ్యేవారు సీకేడీ దశలోకి వెళ్లిపోయి అంతిమంగా డయాలసిస్ స్థితికి చేరుకుంటారు. సాధారణంగా, తొంభై రోజుల్లోపు కిడ్నీ సమస్యలతో బాధపడే వారిని ఏకేడీ రోగులుగా పరిగణిస్తారు. తొంభై రోజులు దాటితే సీకేడీ రోగుల కింద లెక్క కడతారు.



అక్యూట్ కిడ్నీ డిసీజ్ (ఏకేడీ)

కొన్నిరకాల మందులు వాడుతున్న సమయంలో మూత్రపిండాల పనితీరు మందగిస్తుంది. అలా రోగి మూత్రపిండాల సామర్థ్యం తగ్గిపోయిన మొదటి ఏడు రోజుల కాలాన్నీ 'అక్యూట్ కిడ్నీ ఇంజురీ'గా పరిగణిస్తారు. ఆ తరువాత నుంచి.. 90 రోజుల లోపు వరకు 'అక్యూట్ కిడ్నీ డిసీజ్' అంటారు. మందులు మానేసిన తర్వాత, అక్యూట్ కిడ్నీ డిసీజ్ రోగుల్లో మూత్రపిండాల పనితీరు మళ్లీ మెరుగుపడవచ్చు.

ఈ మందులు విషాలే..

తాత్కాలికంగా రోగికి ఉపశమనాన్ని కలిగించే కొన్ని ఔషధాలు మూత్రపిండాల విషయంలో మాత్రం.. దీర్ఘకాలంలో విషతుల్యంగా మారుతాయి. ప్రాణాంతకం అవుతాయి.

పెయిన్ కిల్లర్స్.

యాంటిబయాటిక్స్.

ఎసిడిటీ కోసం వాడే పీపీఐఎస్ (ప్రొటాన్ పంప్ ఇన్‌హిబిటార్స్)

నాటు వైద్యం (కషాయాలు, మూలికలు, పసర్లు వంటివి)

హెచ్ఐవీ, క్యాన్సర్ ఔషధాలు.

క్రానిక్ కిడ్నీ డిసీజ్(సీకేడీ)

దీర్ఘకాలం నుంచీ కిడ్నీ సమస్యలు ఉన్న రోగి క్రమంగా డయాలసిస్ వైపు వెళ్తాడు. అంటే, మూత్రపిండాల వైఫల్యానికి చేరువ అవుతాడు. మనదేశంలో ఏటా కొత్తగా 2 లక్షల నుంచి 5 లక్షల మంది డయాలసిస్ దశకు చేరుతున్నారు. వీరిలో సంవత్సరానికి 10 వేల మందికి మాత్రమే మూత్రపిండాల మార్పిడి జరుగుతున్నది. మిగిలిన 4.9 లక్షల మంది డయాలసిస్‌పైనే ఆధారపడాల్సి వస్తున్నది. దీనికి ప్రధాన కారణం డయాబెటిస్, హైపర్‌టెన్షన్ తదితర కారణాలతో పాటు విచ్చలవిడిగా పెయిన్

కిల్లర్స్, యాంటిబయాటిక్స్ వాడటం. దీంతో కిడ్నీలు పూర్తిగా దెబ్బతింటాయి. ఆ ఫలితంగా, అక్యూట్ ఆన్ క్రానిక్ కిడ్నీ డిసీజ్‌కు గురవుతున్నారు. అంటే, పదేండ్ల తర్వాత రావాల్సిన డయాలసిస్ దశ రెండేండ్లకే వచ్చేస్తున్నది.

డయాలసిస్ సంకేతాలివే..

శరీరంలో వ్యర్థ జలాలు పేరుకుపోయి (యూరినిక్ టాక్సిన్స్).. పొటాషియం, ఆమ్లాలు పెరిగిపోయి.. రక్తంలో పోగైన సీరం క్రియాటిన్ శరీరంలోని ఇతర భాగాల పనితీరుమీద దుష్ప్రభావం చూపినప్పుడు.. రక్తంలో విషపూరిత పదార్థాలు అధికమైపోయి, ఆకలి పూర్తిగా మందగించినప్పుడు.. వాటినిడయాలసిస్ సంకేతాలుగా చెప్పవచ్చు.

కిడ్నీల పనితీరు ఆధారంగా..

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మూత్రపిండాల పనితీరు పరీక్షలు చేయించుకోవాలి. ఆ నివేదికల ఆధారంగా నిపుణులు మందుల డోసేజీ నిర్ణయిస్తారు. కిడ్నీలపై చెడు ప్రభావం చూపే మందులను మార్చడమో, డోసేజీ తగ్గించడమో చేస్తారు. అదే సమయంలో..

సీరం క్రియాటిన్

ఈజీఎఫ్ఆర్

యూరినరీ ప్రొటీన్ ఎస్టిమేషన్ .. పరీక్షలు రుగ్మతను బేరీజు వేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి.

రక్తంలో క్రియాటిన్ పెరిగినా, యూరిన్‌లో ప్రొటీన్ పెరిగినా మందులు మార్చాల్సి ఉంటుంది.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు 'నెఫ్రో టాక్సిక్' మందులు వాడకూడదు. ఇవి నేరుగా మూత్రపిండాలను దెబ్బతీసే ఔషధాలు.

వైద్యుడి సిఫారసుతో సంబంధం లేకుండా.. ప్రతి చిన్నదానికి మందులు వాడటం మంచిదికాదు. అందులోనూ పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్ అస్సలు వాడకూడదు

తరచూ ఎసిడిటీ మందులు (పాంటాప్రొజాల్, ప్యాన్ తదితర మందులు) వేసుకోవడం ప్రమాదకరం.

ఏ వ్యాధి విషయంలో అయినా.. చికిత్సలు, శస్త్ర చికిత్సలకంటే.. ముందస్తు జాగ్రత్తలే ఉత్తమం. ప్రతి రుగ్మతకు ముందూ శరీరం కొన్ని సంకేతాలను పంపుతుంది. వాటిని అర్థం చేసుకోవాలి. జాగ్రత్తపడాలి. జీవనశైలిని మార్చుకోవాలి. దురలవాట్లను వదిలించుకోవాలి. మూత్రపిండాలకు సంబంధించి.. మూత్ర విసర్జనలో వచ్చే మార్పులను గమనంలోకి తీసుకోవాలి. తరచుగా మూత్ర విసర్జన జరిగినా, మూత్రంలో రక్తం కనిపించినా, మూత్రంలో బుడగలు, నురగలు ఎక్కువైనా, కళ్ల చుట్టూ ఉబ్బు ఏర్పడినా.. ప్రమాద సంకేతాలుగానే అర్థం చేసుకోవాలి. తక్షణం వైద్యులను సంప్రదించాలి. చిట్కాలు, పసరు మందులను ఆశ్రయించడమంటే.. నిండు ప్రాణాలను బలిపెట్టడమే.

# బాల్యానికి.. కీళ్ల నొప్పులు!

బడి వయసు బాలబాలికల్లో ముప్పై శాతానికిపైగా కీళ్ల నొప్పులతో బాధపడుతున్నట్టు తాజా అధ్యయనంలో తేలింది. ఈ నేపథ్యంలో పిల్లల్లో కీళ్ల నొప్పుల లక్షణాలు, చికిత్సపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. చిన్నారులలో కనిపించే ప్రధాన సమస్యలివి.. గ్రోయింగ్ పెయిన్స్ మూడు నుంచి ఏడేండ్ల చిన్నారుల్లో మోకాళ్లు, కాళ్లు, తల, ఛాతీలో నొప్పిగా, పొడుస్తున్నట్లుగా ఉండే సమస్యను 'గ్రోయింగ్ పెయిన్'గా పిలుస్తారు. ఇది సాయంత్రం లేదా రాత్రివేళల్లో తలెత్తి.. తెల్లారేసరికి మాయమైపోతుంది.

ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కీళ్లలో నొప్పి లేదా వాపు ఉంటే.. 'జువెనైల్ ఇడియోపతిక్ ఆర్థరైటిస్' అంటారు. ఇది పిల్లల కదలికలు, శారీరక పటుత్వంపై ప్రభావం చూపిస్తుంది. సమస్యను సకాలంలో గుర్తించి, చికిత్స అందించకపోతే.. ఎముకల పెరుగుదల మీద దుష్ప్రభావం పడుతుంది. తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది.

ల్యుకేమియా

రక్తం, అస్థిమజ్జకు వచ్చే క్యాన్సర్ ఇది. ఈ వ్యాధి ప్రధానంగా ఎముకలు, కీళ్ల



నొప్పులకు కారణమవుతుంది.

లూపస్

రోగ నిరోధక శక్తి క్షీణతకు సంబంధించిన ఆటోఇమ్యూన్ రుగ్మత ఇది. చాలావరకు, అమ్మాయిల్లో టీనేజ్‌లో వస్తుంది. జ్వరం, వెంట్రుకలు రాలిపోవడం, కీళ్లనొప్పులు, వాపులు, అలసట, చర్మం, ముక్కు మీద దద్దుర్లు ప్రధాన లక్షణాలు.

పశువులను పీడించే పిడుదుల నుంచి వ్యాపించే బొరేలియా బర్గ్‌డార్ఫెరి అనే బ్యాక్టీరియా ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్ ఇది. పిడుదులు కుట్టడం ద్వారా పిల్లలకు వ్యాపిస్తుంది. కీళ్లనొప్పులు, అలసట, జ్వరం, వణుకు, ముఖ పక్షవాతం (ఫేషియల్ పెరాలసిస్) ప్రధాన లక్షణాలు. పరిస్థితి తీవ్రతను బట్టి డాక్టర్లు రక్త పరీక్షలు చేయిస్తారు. ఎక్స్‌రే తీయిస్తారు. ఈ నొప్పులకు ఎసిటామినాఫెన్ లేదా ఐబుప్రొఫెన్ లాంటి పెయిన్ కిల్లర్లు కొంత ఉపశమనాన్ని ఇస్తాయి.

# మరో మార్గమూ ఉంది!

కొందరిలో చనుమొన రొమ్ముల్లోకి పూర్తిగా చొచ్చుకుపోయి.. ఆ ప్రదేశంలో చిన్నపాటి గుంతలా కనిపిస్తుంది. అలాంటప్పుడు స్తన వ్యాయామంతో కొంతమేర సమస్య పరిష్కారం అవుతుంది. అయినా ఇబ్బంది తీరకపోతే 'నిపిల్‌షీల్డ్' అనే పరికరాన్ని ఉపయోగించవచ్చు. ఇది సాసర్ ఆకారంలో ఉంటుంది. మధ్యలో రంధ్రం ఏర్పాటుచేసి ఉంటారు. ఈ రంధ్రాన్ని చనుమొనపై వచ్చేలా రొమ్ముపై ఉంచి బిగుతైన బ్రా ధరించాలి. దీనివల్ల ఎరియోలా చుట్టూ ఒత్తిడి కలిగి చనుమొన బయటికి వచ్చేసి.. నిపిల్‌షీల్డ్‌లోని రంధ్రంలోకి వెళ్తుంది. దీన్ని గర్భధారణ మధ్యదశ నుంచి వాడాలి. మొదట్లో ఒకటి రెండు గంటలు ధరిస్తూ.. క్రమంగా రోజంతా వాడాలి.

గర్భధారణ సమయంలో చనుమొన కొంత మొద్దుబారి ఉంటుంది. దీంతో నొప్పిగా అనిపించదు. ఒకవేళ నొప్పిపుడితే కాసేపు తీసివేయవచ్చు. డిస్పోజబుల్ సిరంజ్‌తో చేసే ఇన్వెర్టెట్ నిపిల్ వైద్యం కూడా మంచి ఫలితాన్ని ఇస్తుంది. 10 మి.లీ. ప్లాస్టిక్ డిస్పోజబుల్ సిరంజ్ ముందు భాగాన్ని బ్లేడుతో కోసిన తర్వాత పిస్టన్‌ను తీసేసి.. కోసిన వైపు రంధ్రంగుండా బయటి గొట్టంలోకి దూర్చాలి. సిరంజ్‌లోకి ప్రవేశించేలా.. గాలి దూరకుండా రొమ్ముపై ఉంచి, పిస్టన్‌ను కొంత బయటికి లాగి, ఒక నిమిషం పాటు ఉంచాలి. దీనివల్ల చనుమొన పొడవు పెరుగుతుంది. ఆ తరువాత సిరంజ్ తీసి శిశువుకు పాలు తాగించవచ్చు.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy